www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
ఆదివారం 18 మే 2025
సంపుటి :06 సంచిక : 347 , పేజీలు : 12 వెల:రూ.5/-
తెలుగు దినపత్రిక
TELANGANA, ANDHRA PRADESH

## డ్రగ్స్ కట్టడిలో తెలంగాణ అగ్రస్థానం

- ఎక్స్ వేదికగా పోలీసులకు సిఎం రేవత్ అభినందనలు

హైదరాబాద్,మే17( వెలుతురు):



డ్రగ్స్ కట్టడిలో ప్రపంచంలోనే తెలంగాణ అగ్రస్థానం సాధించడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. 138 దేశాలతో పోటీపడి ప్రథమ స్థానం సాధించడం గర్వంగా ఉందని చెప్పారు. ఈ ఘనత సాధించిన హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్, ఆయన బృందానికి అభినందనలు తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకు కృషి చేస్తున్న ప్రతి పోలీసుకు మద్దతుగా ఉంటామన్నారు. ప్రపంచానికే తెలంగాణ రోల్ మోడల్‌గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు.

వర్షాకాలం ముందు డ్రైనేజీ సమస్యలపై

# ముందస్తు ప్రణాళికలు

- మంత్రి పొన్నం ప్రభాకర్

- ట్రాఫిక్ ఇబ్బందుల నివారణకు ఫ్లైఓవర్, అండర్ పాస్ నిర్మాణాలు
- జనాభా గణనతో హైదరాబాద్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం
- ఇంజనీరింగ్, శానిటేషన్, లైటింగ్, వ్యర్థ నిర్వహణపై సమీక్ష
- హెచ్ఎంసీ అధికారుల పనితీరు మెరుగుపరచాలని ఆదేశాలు
- జీహెచ్ఎంసీ యాప్ ద్వారా ప్రజలు సమస్యలు తెలియజేయాలని సూచన




హైదరాబాద్ వెలుతురు మే 17:
నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులకు కావాల్సిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని హైదరాబాద్ జిల్లా ఇంచార్జీ మంత్రి, రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జిహెచ్ఎంసి లో జరుగుతున్న అభివృద్ధి పనుల పై అధికారులతో కలిసి మంత్రి సమీక్షించారు.
నగరంలో వివిధ పథకాల ద్వారా మౌలిక వసతులు చేపట్టిన రోడ్లు, ఫ్లై ఓవర్, ముంపు నివారణకు చేస్తున ఎస్ ఎన్ డి పి, ఎస్ ఆర్ డి పి, హెచ్ సిటీ, వీధి లైట్లు, శానిటేషన్, సాలిడ్ వెస్ట్ నిర్వహణ పై మంత్రి సమీక్షించారు. ఈ సమావేశంలో మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కమిషనర్ ఆర్.వి 2 లో..

## సపి ఆనంద్‌కు సిఎం రేవంత్ అభినందనలు



హైదరాబాద్,మే17( వెలుతురు):
ఎక్సలెన్స్ ఇన్ యాంటీ నార్కొటిక్స్ అవార్డును అందుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిసారు. దుబాయ్‌లో జరిగిన అంతర్జాతీయ పోలీస్ సమ్మిట్‌లో 2 లో..

# మహిళలే దేశానికి ఆదర్శం

- అందుకు ఇందిరాగాంధీ నిదర్శనం
- కోటీశ్వరులను చేయాలన్నదే నా లక్ష్యం
- వీ హబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమంలో సిఎం రేవంత్

హైదరాబాద్, మే17( వెలుతురు):
మహిళలే దేశానికి ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ జేఆర్‌సీ కన్వెన్షన్‌లో వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ..కోటిమంది మహిళలు కోటీశ్వరులు అయితే, ఆర్థికంగా రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా శక్తిని ప్రపంచానికి ఇందిరాగాంధీ చూపించారు. రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేరుకోవాలంటే కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి. మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం తీసుకొచ్చాం. ఆడబిడ్డలకు రూ.500కే సిలిండర్ అందిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల 2 లో..





# శిశు మందిర్ లో సీబీఎస్ఈ అమలు భేష్

- నూతన భవన నిర్మాణ పనులు పురోగతి అభినందనీయం
- పూర్వ విద్యార్థులూ, దాతలారా శిశుమందిర్ కు సహకరించండి
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- కరీంనగర్ శ్రీ సరస్వతి శిశు మందిర్ ను సందర్శించిన కేంద్ర మంత్రి
- నూతన భవన నిర్మాణ పనుల పురోగతిపట్ల సంతృప్తి వ్యక్తం చేసిన బండి సంజయ్

కరీంనగర్ వెలుతురు మే 17:



కరీంనగర్ లోని సరస్వతి శిశు మందిర్ లో ఈ విద్యా సంవత్సరం నుండి సీబీఎస్ఈ విధానాన్ని అమలు చేయడంపట్ల కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. మానవీయ విలువలను పెంపొందిస్తూ దేశ భవిష్యత్ కోసం నవ తరాన్ని తయారు 2 లో..



# 18 రాష్ట్రాల్లో భూభారతి పై అధ్యయనం

- ప్రజలు మేధావులతో చర్చించాకే చట్టంగా రూపకల్పన
- భూభారతి చట్టం దేశానికి రోల్ మోడల్
- రైతులను అధికారులు ఇబ్బంది పెట్టవద్దు.
- రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ / జగిత్యాల వెలుతురు మే 17:
భూభారతి చట్టం దేశంలోని రోల్ మోడల్ గా నిలుస్తుందని, 18 రాష్ట్రాలలో భూ చట్టాలపై అధ్యయనం చేశామని, అక్కడ భూ సమస్యలకు సంబంధించి ఏమేం చర్యలు చేపట్టారో తెలుసుకున్నాకే అన్నింటినీ క్రోడీకరించి ఈ చట్టాన్ని రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రైతులు, ప్రజల భూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని, పేదలకు న్యాయం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో లక్షలాదిమంది ప్రజలు, మేధావుల అభిప్రాయాలు సేకరించి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు.
శనివారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో భూభారతి పైలెట్ 3 లో..

# సీఎం రేవంత్ రెడ్డి తో చేతులు కలుపుతున్న హరీష్ రావు, కవిత..!?

## బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



హైదరాబాద్ వెలుతురు మే 17:
హరీష్ సహకారంతో BRSLP లో చీలిక తెచ్చి ప్రతిపక్ష నేతగా కేసిఆర్ స్థానంలో హరీష్ ను నియమించడం.. ఇటు శాసనమండలిలోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీల్లో చీలిక తెచ్చి మధుసూదనా చారి స్థానంలో కవితను ప్రతిపక్ష నేతను చేయడం అనే వ్యూహాలకు సీఎం రేవంత్ రెడ్డి సపోర్ట్ అవసరం. బీఆర్ఎస్ లో తాము కేటిఆర్ చేతిలో పడుతున్న అవమానాలకు కౌంటర్ ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డితో హరీష్, కవిత చేతులు కలిపేలా ఉన్నారని బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. శనివారం రోజున ఈ మేరకు ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. అందులో ఏలేటి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్న వివరాలు ఏంటంటే....

### కేసిఆర్ అంతఃపురంలో అలజడి! బీఆర్ఎస్ లో నాలుగు స్తంభాలాట!

కేసిఆర్ కుటుంబ పార్టీ అయిన బీఆర్ఎస్ లో తండ్రి, కొడుకు, కూతురు, మేనల్లుడు మధ్య రాజకీయ విభేదాలు కొద్ది రోజులుగా కొనసాగుతున్నాయే తప్ప కొలిక్కి రావడం లేదు. వీరి మధ్య రాజకీయ విబేధాలు ఉన్నాయనడానికి బీఆర్ఎస్ రజతోత్సవ సభలో హరీశ్ రావుకు, కవితకు తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా విస్మరించడమే నిదర్శనం. రజతోత్సవ సభ నిర్వహణలో పెత్తనమంతా తండ్రీ, కొడుకులదే కావడం, కూతురు, మేనల్లుడు ప్రేక్షక పాత్రకే పరిమితమవడం పై బీఆర్ఎస్ లో అంతర్గత 2 లో..

## ప్రధాని మోడీతో లోకేశ్ కుటుంబం ఆత్మీయ భేటీ



న్యూఢిల్లీ, మే17( వెలుతురు):
ప్రధాని నరేంద్ర మోదీతో ఏపీ మంత్రి నారా లోకేష్ ఫ్యామిలీ భేటీ- అయింది. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో ఈ భేటీ జరిగింది. శనివారం సాయంత్రం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసానికి చేరుకున్న 2 లో..

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,మే17( వెలుతురు):




పార్టీలకు అతీతంగా హైదరాబాద్ అభివృద్ధికి ప్రజాప్రతినిధులంతా కలిసికట్టుగా పనిచేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికలప్పుడు రాజకీయాలని, తరవాత అంతా అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. దేశాభివృద్ధికి ఇదే కీలకమని అన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే పదవులు, రాజకీయ పార్టీలు శాశ్వతం కాదన్నారు. 2 లో..

# పంద్రాగస్ట్ నుంచి మహిళలకు ఉచిత బస్సులు

- పచ్చదనం, పరిశుభ్రత మన బాధ్యత కావాలి
- 175 నియోజకవర్గాల్లో రైతుబజార్ల ఏర్పాటు
- సేంద్రియ కూరగాయలు అమ్మకం కోసం యత్నం
- కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ పక్రియ
- కర్నూలులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

కర్నూలు,మే17( వెలుతురు):
ఉచిత బస్సుప్రయాణంపై సిఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని మహిళలందరికీ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సదుయం కల్పిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. కర్నూలులో ఏర్పాటు- చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. ఇల్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచుతామని ప్రజలతో ప్రమాణం చేయించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి నెలా మూడో శనివారం ఇళ్లు,



2 లో..

## పాక్ దుర్నీతిని ఎండగట్టేందుకు దౌత్యనీతి

- విదేశాలకు వివరించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం
- ఏడుగురు ఎంపిలతో ఏడు బృందాల ఏర్పాటు
- శశిథరూర్, కనిమోళి, సుప్రీయా సూలెలకు చోటు
- థరూర్ పేరును కావాలనే ఎంపిక చేసిన ప్రభుత్వం



3 లో..

ఆపరేషన్ సిందూర్..

## సైనికులకు సెల్యూట్

- తిరంగా ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య



హైదరాబాద్,మే17( వెలుతురు):
పాక్, పీవోకేలోని టెర్రరిస్టు స్థావరాలను ధ్వంసం చేసిన సైనికులకు సెల్యూట్ చేస్తున్నానని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు 3 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## సపి ఆనంద్‌కు సిఎం రేవంత్ అభినందనలు

అవార్డు అందుకున్న సీపీ దానిని సిఎంకు వివరించారు.. 138 దేశాలతో పోటీ-పడి ప్రపంచంలోనే తెలంగాణ నంబర్ వన్ గా నిలవడంపై సీపీ ఆనంద్ ను సిఎం రేవంత్ అభినందించారు. ఈ సందర్భంగా నగర పోలీసులను సిఎం అభినందించారు. ఇలాగే ముందుకు సాగాలన్నారు.

## మహిళలే దేశానికి ఆదర్శం

నిర్వహణను మహిళలకే అప్పగించాం. ఈ నెల 21న ఇందిరా మహిళ స్టాళ్లను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శిస్తారు. సెర్ప్ సభ్యుల సంఖ్యను కోటి మందికి చేర్చాలి. కార్పొరేట్ కంపెనీలకు డబ్బులు ఇస్తే తీసుకొని పలువురు దేశం విడిచి పారిపోతున్నారు. మహిళలకు ఇచ్చే ప్రతి రూపాయి వడ్డీతో సహా చెల్లిస్తున్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. మహిళలే దేశానికి ఆదర్శం అని అన్నారు. మహిళలు కోటీశ్వరులు కావాలని, మహిళలకు అండగా నిలబడతానని, ఆర్థికంగా ఎదగండని రేవంత్ రెడ్డి సూచించారు. మహిళలు ఆర్థిక శిక్షణ పాటిస్తున్నారని, ఆడబిడ్డలను ప్రోత్సహించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఆడబిడ్డలు వ్యాపారంలో నిలదొక్కుకుంటే.. కుటుంబాలు ఆర్థికంగా బాగుంటాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఒక యూనిక్ ఐడి కార్డు ఇస్తామని, మహిళల ఆరోగ్యం నుంచి సంపాదన వివరాలన్నీ తెలిపేలా యూనిక్ ఐడి కార్డు లభిస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## శిశు మందిర్ లో సీబీఎస్ఈ అమలు భేష్

చేయడంలో సరస్వతి శిశు మందిర్ ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. శిశు మందిర్ లో చదువుకోవడంవల్లే తాను ఈ స్థాయికి చేరుకుని ప్రజలకు సేవ చేయగలుగుతున్నానని చెప్పారు. శనివారం రోజున ఉదయం కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా శిశు మందిర్ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. తరగతి గదులను సందర్శించారు. భవన నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకోవడంతోపాటు పనుల పురోగతిపట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఈ స్కూల్ భవిష్యత్ తరాలకు, విద్యా ప్రగతికి నూతన దిశగా మార్గనిర్దేశం చేస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి %జదీూజు% ప్రారంభించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. "శిశుమందిరాలు సమాజ పరిరక్షణలో, మానవీయ విలువల పెంపొందింపులో, దేశ భవిష్యత్ కోసం విలువైన కొత్త తరాన్ని తయారు చేయడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయి. నేను ఈ స్థాయిలో ఈ దేశానికి సేవ చేసే స్థాయికి చేరుకోవడానికి శిశుమందిర్ విద్యే పునాదిగా నిలిచింది. శిశుమందిర్ లో చదువుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను," అని తెలిపారు. శ్రీ సరస్వతి శిశు మందిర్ నూతన భవన నిర్మాణానికి తన వంతుగా ఆర్థిక సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తు కోసం తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు. అట్లాగే శిశు మందిర్ పూర్వ విద్యార్థులంతా శిశు మందిర్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, తగిన ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని కోరారు. వీరితోపాటు తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందనే విశ్వసించే జాతీయవాదులు, దాతలందరూ సరస్వతి శిశు మందిర్ కు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాధవరం కాంతారావు, అజితేష్ (బిల్డర్), ఇంజినీర్ రాఘవ కృష్ణ, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, పాక సత్యనారాయణ, గోనె భూమయ్య, దావులూరి మురళీధర్, గట్టు శ్రీనివాస్, గుగ్గిలపు రమేష్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, సీఏ నిరంజనాచారి, పులాల శ్యామ్, మూల ప్రభాకర్ రెడ్డి ఆచార్యుల బృందం ఈ కార్యక్రమానికి హాజరై విలువైన సూచనలు చేశారని పాఠశాల ప్రిన్సిపాల్ సముద్రాల రాజమౌళి తెలిపారు.

## ప్రధాని మోడీతో లోకేశ్ కుటుంబం ఆత్మీయ భేటీ

మంత్రి నారా లోకేష్ కుటుంబ సభ్యులు ప్రధానిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మంత్రి నారా లోకేష్, ఆయన సతీమణి బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్ ప్రధానిని కలిశారు. అమరావతి పునర్నిర్మాణం కార్యక్రమం సందర్భంలో కుటుంబ సమేతంగా వచ్చి తనను కలవాలని నారా లోకేష్‌ను ప్రధాని మోదీ కోరిన నేపథ్యంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా నారా లోకేష్, బ్రాహ్మణిని కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ప్రధాని మోదీ, దేవాన్ష్‌ను ఆప్యాయంగా దగ్గరికి తీసుకుని మాట్లాడారు. ఈ భేటీలో రాష్ట్రంలోని పలు అంశాలు వీరిరువురి మధ్య చర్చకు వచ్చినట్టు- సమాచారం.

## పంద్రాగస్ట్ నుంచి మహిళలకు ఉచిత బస్సులు

పరిసరాల్లోని శుభ్రతపై దృష్టి పెట్టాలని సూచించారు. పరిశుభ్రత మన జీవితంలో భాగస్వామ్యం కావాలన్నారు. ఇంటితో పాటు,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే నీటిని సంరక్షించే కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. ఉద్యోగులు కూడా ప్రతినెలా మూడో శనివారం శుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. రైతుబజార్లను 1999లో తానే ఏర్పాటు చేశాను. రైతులకు గిట్టుబాటుధర రావాలి.. వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన ఉత్పత్తులు అందజేయాలనే ఒక మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేశామని అన్నారు. మేం తెచ్చిన రైతు బజార్ల వల్ల రైతులు లబ్ధి పొందారు, వినియోగదారులకు కూడా ఎంతో మేలు జరిగిందన్నారు. మరిన్ని రైతు బజార్లను ఏర్పాటుచేస్తామని అన్నారు. కర్నూలు సి క్యాంప్ రైతు బజారును రూ.6 కోట్లతో ఆదర్శ రైతుబజారుగా అభివృద్ధి చేస్తామని అన్నారు.. పక్కనే ఉన్న స్థలంలో అండర్ గ్రౌండ్ పార్కింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా సి క్యాంప్ రైతుబజార్‌లో ఏర్పాటు- చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ పక్రియను పరిశీలించారు. అనంతరం ధనలక్ష్మి నగర్‌లో ఉద్యానవనం అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 125 రైతు బజారులు ఉన్నాయి. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. రైతు బజార్లకు సేంద్రియసాగులో పండించిన కూరగాయలు వచ్చేలా చూస్తామని చెప్పారు. ప్రపంచం గర్వించేలా విశాఖలో యోగా డే నిర్వహిస్తాం.. ప్రధాని మోదీ కూడా వస్తున్నారు. యోగా డేను నెలరోజులపాటు నిర్వహిస్తాం. ప్రజలకు శిక్షణ ఇస్తాం అని బాబు అన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు అరగంట యోగా చేయాలని కోరుతున్నా. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో యోగా శిక్షణ ఇస్తాం. నెట్ జీరో వేస్ట్ కోసం ప్రజలంతా ఆలోచించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య రక్షణకు ఇదొక్కటే మార్గమని అన్నారు. ప్రపంచంలో ఏ వస్తువూ వృథా కాదు.. అన్నీ ఏదో ఒక రూపంలో ఉపయోగపడతాయి. తడిచెత్త, పొడి చెత్తను వేరు చేయాలని అన్నారు. అక్టోబరు 2 నాటికి రాష్ట్రంలో ఎక్కడా చెత్త లేకుండా చూడాలని ఆదేశించానని అందుకు ప్రజలంతా సహకరించాలని అన్నారు.. చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేస్తున్నాం.. రెండు ప్రాజెక్టులు పనిచేస్తున్నాయి. రాజమహేంద్రవరం, విజయవాడ, నెల్లూరు, కడపలోనూ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం వెల్లడించారు. డ్వాక్రా, మెప్మా మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారుతున్నారు. గ్రామాల్లో చెత్తను ఎరువుగా మార్చే కేంద్రాలు ఏర్పాటు- చేస్తున్నాం. చెత్తను వేరు చేసి రీసైక్లింగ్‌కు పంపిస్తే.. వాటిని మళ్లీ వాడతారు. జపాన్‌లో ఎక్కడా రోడ్ల మీద కాగితం కనిపించదు.. అదీ సామాజిక బాధ్యత. ఆ దేశంలో రోడ్డుపై పేపర్ కనిపిస్తే ఇంటికి తీసుకెళ్లి చెత్తబుట్టలో వేస్తారు. మన రాష్ట్రంలో కూడా ప్రజల్లో చైతన్యం రావాలని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర మంత్రులు నారాయణ, ఎన్ఎండీ ఫరూఖ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, జిల్లా కలెక్టర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు కర్నూలు చేరుకున్న సీఎం చంద్రబాబుకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, మంత్రులు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు.

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎస్పీఆర్ హిల్స్‌లో రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించిన రిజర్వాయర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ , మేయర్ విజయలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, జలమండలి ఎండీ అశోక్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. హైదరాబాద్ అభివృద్ధికి సహకరిస్తామని కేంద్రం చెబుతోందన్నారు. మెట్రో డీపీఆర్‌ను పూర్తిస్థాయిలో కేంద్రానికి పంపలేదని.. సమగ్రంగా పంపిస్తే ఆలోచిస్తుందని చెప్పారు. ప్రజలకు ఎలా మేలు చేస్తున్నామనేది నేతలు ఆలోచించాలని తెలిపారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు.. తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.

# సీఎం రేవంత్ రెడ్డితో చేతులు కలుపుతున్న హరీష్ రావు, కవిత..!?

కుమ్ములాటలు అంటూ మీడియాలో పలు కథనాలు వచ్చాయి.

**బీఆర్ఎస్ ను నడిపిస్తున్న కేటిఆర్ డమ్మీలుగా మిగిలిన హరీష్, కవిత**

ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ అధినేత అయిన కేసిఆర్ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత అనారోగ్యంతో పాటు ఇతరత్రా కారణాల వల్ల రాజకీయంగా క్రియాశీలకంగా లేరు. పార్లమెంటు ఎన్నికల వేళ ప్రచారం చేశారు. అంతకు ముందు నల్లగొండలో ఒక సభ, తాజాగా రజతోత్సవ సభలో మాట్లాడారే తప్ప అంత చురుగ్గా లేరు. పార్టీ నిర్వహణ బాధ్యతలను వర్కింగ్ ప్రసిడెంటు అయిన కేటిఆర్ చూస్తున్నారు. స్వయంగా కేసిఆరే పార్టీ నేతలకు కేటిఆర్ ను కలవండని చెప్తున్నారు. అసెంబ్లీ లోపల బయటా బీఆర్ఎస్ ను కేటిఆరే నడిపిస్తున్నారు. దాంతో పార్టీ నేతలంతా కేటిఆర్ నే కలుస్తున్నారు తప్ప కవిత, హరీష్ రావులను పట్టించుకోవడం లేదు.

**తన తర్వాత బీఆర్ఎస్ చీఫ్ కేటిఆరే అని రజతోత్సవ సభ ద్వారా సంకేతాలిచ్చిన కేసిఆర్**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ అయిన కేటిఆర్ ... డీఫాక్టో ప్రసిడెంటుగా వ్యవహరిస్తున్నారు. ఆ మేరకు కేసిఆర్ కూడా కేటిఆర్ కు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. పార్టీ రజతోత్సవ సభలో వేదికపైన, సభా ప్రాంగణంలో తండ్రి కొడుకుల ఫోటోలు మాత్రమే ఉండడంతో ఇక నుంచి బీఆర్ఎస్ లో పెత్తనమంతా కేటిఆర్ దే అనే సంకేతాలను కేసిఆర్ తమ పార్టీ క్యాడరుకు ఇచ్చినట్లయింది. ఇలా అయితే పార్టీలో తమ పరిస్థితి ఏంటి అని హరీష్ రావు, కవితలు ఇద్దరూ కేసిఆర్ ను అడిగారట. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ లో అంతర్గత కుమ్ములాటలు సాగుతున్నాయని ... కవిత, హరీశ్ రావు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మీడియాలోకథనాలు వచ్చాయి.

**బీఆర్ఎస్ లో కవిత ఒంటరి ఆమె కార్యక్రమాల్లో పాల్గొనని గులాబీ శ్రేణులు**

కేసీఆర్ కుటుంబంలోని అంతర్గత రాజకీయ ఆధిపత్య పోరును తారస్థాయికి చేరింది. బీఆర్ఎస్ లో తనకు సరైన గుర్తింపు, గౌరవం దక్కడం లేదనేది ఎమ్మెల్సీ కవిత ఆరోపణ. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకించడం, మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ప్రాంగణంలో పెట్టాలనే డిమాండుతో బీసీలను చేరదీసేలా ఎమ్మెల్సీ కవిత చేపట్టిన కార్యక్రమాలకు బీఆర్ఎస్ నుండి ఆమె ఆశించిన విధంగా మద్దతు రాలేదు. సామాజిక తెలంగాణ సాధన, మహిళా సమానత వంటి అంశాల్లో బీఆర్ఎస్ సర్కార్ విఫలమైందంటూ కవిత మాట్లడడం వ్యూహాత్మకమే.

**పదవులు, ఆస్తులు అన్నీ కేటిఆర్ కేనా తండ్రి కేసిఆర్ పై లేఖాస్త్రంతో కవిత తిరుగుబాటు**

గత కొన్నిరోజులుగా కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేళ్ల పాలనపై తన అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలోని లోపాలు, వైఫల్యాలతో పాటు పార్టీలో తనకు జరుగుతున్న అన్యాయాలపై కవిత ఇటీవల తన తండ్రి కేసీఆర్ కు రాసిన లేఖను త్వరలోనే బయటపెట్టే అవకాశముంది. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో తన సొంత సంస్థ తెలంగాణ జాగృతి కృషి కూడా ఉందని, ఉద్యమం కాలం నాటి వాస్తవాలను కూడా బయటపెట్టాలని కవిత అనుకుంటున్నట్టు సమాచారం. కేసిఆర్ పదేళ్ల పాలనలో అవినీతి ద్వారా జమ చేసిన వేలకోట్ల సొమ్మును తన కుమారుడు కేటిఆర్ కే ఇస్తున్నారని, పదవులు, డబ్బులు అన్నీ ఆయనకే ఇవ్వడంతో కవిత తిరుగుబాటు జెండా ఎగరవేస్తున్నారు.

**తనను రాజకీయంగా అణచివేసేందుకు అన్న కేటిఆర్ కుట్రలు చేస్తున్నారని కవిత ఆవేదన**

ఇటీవల మేడే సందర్భంగా హైదరాబాదులో జరిగిన ఓ కార్యక్రమంలో కవిత మాట్లాడుతూ భౌగోళిక తెలంగాణ తెచ్చుకున్నప్పటికీ సామాజిక తెలంగాణ సాధించలేకపోయామంటూ పరోక్షంగా తన తండ్రి పాలనావైఫల్యాన్ని ఎత్తి చూపారు. ఆ తర్వాత మే 12న కవిత తెలంగాణ భవనులోనే ఏకంగా మీడియాతోనే.. తనపై కొందరు పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారని, తన మీద కుట్రలు ఎవరు చేస్తున్నారో తెలుసని, ఆర్నెళ్లు జైల్లో ఉన్న తనను ఇంకా కష్టపెడతారా? అని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని బీఆర్ఎస్ పెద్దలు ఖండించాలని, నన్ను రెచ్చగొడితే ఇంకా గట్టిగా స్పందిస్తానని కవిత ఒక రేంజ్ లో మాట్లాడారు. కవిత మాటలను బట్టి ఆమెకు బీఆర్ఎస్ తగిన గుర్తింపు, గౌరవం దక్కడం లేదని, పార్టీలో ఇబ్బందిపడుతున్నట్టు స్పష్టమవుతోంది.

**బీఆర్ఎస్ లో ఒకటే పవర్ సెంటరు ఉండాలి అది తానే కావాలి అనేది కేటిఆర్ అభిమతం**

వైఎస్ జగన్, షర్మిల మాదిరే కేటిఆర్, కవితలు తయారయ్యారని బీఆర్ఎస్ నేతలే అంటున్నారు. జైలు నుంచి విడుదలైనప్పటి నుంచి కవిత జిల్లాల పర్యటనలు చేపట్టడం ద్వారా రాజకీయంగా మళ్లీ బలపడాలని చూస్తోంది. అయితే, కవిత క్రియాశీలకం కావడం కేటీఆర్‌కు ఇష్టం లేదట. బీఆర్ఎస్ లో ఒకటే పవర్ సెంటరు ఉండాలని అది తానే కావాలనేది కేటిఆర్ పట్టుదల. కవిత, హరీష్ రావులు పార్టీ ఆదేశించిన కార్యక్రమాలు చేపట్టాలే కానీ సొంతంగా ప్రోగ్రాములు రూపొందించుకుని ప్రజల్లోకి పాపులారిటీ పెంచుకునే ప్రయత్నం చేయకూడదని తన తండ్రి బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ కు కేటిఆర్ తేల్చి చెప్పారట. ఈ మేరకు కవిత చేపట్టే కార్యక్రమాలకు బీఆర్ఎస్ నేతలెవరూ వెళ్లకూడదని కేసిఆర్ తోనే కేటిఆర్ చెప్పించారట. అందుకే కవిత తనను పార్టీలోనే అణచివేసే కుట్రలు జరుగుతున్నాయని ఆవేదనగా మాట్లాడిందని బీఆర్ఎస్ నేతలే అంటున్నారు.

**కేటిఆర్ నాయకత్వానికి ఓకే అన్న హరీష్ తెరవెనక కేసిఆర్ ఒత్తిడే కారణమా**

తన సొంత పార్టీ బీఆర్ఎస్ పై కవిత అసంతృప్తి వ్యక్తం చేసిన మరుసటి రోజే అంటే మే 13న హరీష్ రావు తెలంగాణ భవనులోనే మీడియా సమావేశంలో బీఆర్ఎస్ అధ్యక్ష బాధ్యతలు కేటీఆర్ కు అప్పగించినా తనకు అభ్యంతరం లేదని ప్రకటించారు. కవిత చేసిన కామెంట్సుతో బీఆర్ఎస్ క్యాడరులో గందరగోళం నెలకొంటోందని గ్రహించిన కేసిఆర్, దానిని తగ్గించాలనే ఆలోచనతో, కవిత మాదిరిగా హరీష్ అసంతృప్తిగా లేదని బయటి ప్రపంచానికి చెప్పేందుకే హరీష్ రావుతో ఆ స్టేట్ మెంట్ ఇప్పించారట. కేసిఆర్ మాట కాదనలేక హరీష్ రావు ఆ స్టేట్ మెంట్ ఇచ్చారని, అందులో కేసిఆర్ తన లీడరు అని, ఆయన తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటానని, కేటిఆర్ పార్టీ అధ్యక్షుడైతే ఆయనతో కలిసి పని చేస్తానని హరీష్ చెప్పాల్సి వచ్చిందని గులాబీ శ్రేణులే అంటున్నాయి.

**హరీష్ అండ లేనిదే కేటిఆర్ బీఆర్ఎస్ ను నడపలేరా హరీష్ ఇంటికి కేటిఆర్ వెళ్లింది సహకరించమనేనా**

తన నాయకత్వానికి మద్దతు ఇస్తానంటూ హరీష్ మాట్లాడిన తర్వాత మూడో రోజే అంటే 16 మే నిన్న ఆయన ఇంటికి కేటిఆర్ వెళ్లి రెండు గంటల పాటు రాజకీయాలు చర్చించారు. కేటిఆర్ కు పార్టీ అధ్యక్ష పదవి ఇస్తే తనకు ప్రతిపక్ష నేత పదవి ఇవ్వాలని హరీష్ రావు డిమాండ్ చేసారట. ఇదే అంశంపై మాట్లాడేందుకే కేటిఆర్ ఉన్నపళంగా హరీష్ రావు ఇంటికి వెళ్లినట్టు సమాచారం. పార్టీ అధ్యక్ష పదవిలో కేసిఆరే కొనసాగుతారని ప్రతిపక్ష నేత పదవిని తనకు ఇచ్చేందుకు కేసిఆర్ నిర్ణయం తీసుకున్నారని, సహకరించాల్సిందిగా అడిగేందుకే హరీష్ ఇంటికి కేటిఆర్ వెళ్లారట. హరీష్ సహకారం లేనిదే తాను ప్రతిపక్ష నేత కాలేనని కేటిఆర్ గ్రహించారట. అయితే రెండు పదవుల్లోనూ (బీఆర్ఎస్ చీఫ్, ప్రతిపక్ష నేత) కేసిఆరే కొనసాగాలని, లేదంటే ఆ రెండు పదవులను తామిద్దరికి ఇవ్వాలనేది హరీష్ చెప్పిన ఫార్ములా అని తెలిసింది.

**BRSLPలో చీలిక అనివార్యమా ప్రతిపక్ష నేతగా కేసిఆర్ స్థానంలో హరీష్ ఎన్నిక అవుతారా ఇది సీఎం రేవంత్ సపోర్ట్ అవసరమైతుంది.**

బీఆర్ఎస్ శాసనసభాపక్షం చీలుతుందనే భయం కేటిఆర్ ను వెంటాడుతోంది. హరీష్ ను కాదని తాను ప్రతిపక్ష నేత పదవి తీసుకుంటే BRSLPలో చీలిక వస్తుందేమో అనే ఆందోళన కేటిఆర్ ను వెంటాడుతోంది. ఇప్పటికే బీఆర్ఎస్ ను వీడి పది మంది ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పంచన చేరారు. ఇపుడు హరీష్ వెంట 13 మంది కవిత వెంట నలుగురు మొత్తం 17 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, కాంగ్రెసులో చేరిన వారిని కూడా కలుపుకుంటే వీరంతా కలిసి 27 మంది ఎమ్మెల్యేలు ఉంటారు. ఓ పార్టీ శాసనసభా పక్షం నుంచి మూడింట రెండు వంతుల (2/3 Members) మంది ఎమ్మెల్యేలు విడిపోయి ప్రత్యేక గ్రూపుగా ఏర్పడితే, అపుడా ఎమ్మెల్యేలపై ఫిరాయింపుల నిరోధక చట్టం వర్తించదు. బీఆర్ఎస్ కారు గుర్తుపై 38 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. ఇందులో మూడింట రెండు వంతుల మంది అంటే 26 మంది BRSLP నుంచి విడిపోయి ప్రత్యేక వర్గంగా ఏర్పడితే అపుడు వీరిపై ఫిరాయింపుల నిరోధక చట్టం, అనర్హతా వేటు అనేవి వర్తించవు.

**అటు శాసనమండలిలోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీల్లో చీలక తప్పదా కౌన్సిలులో ప్రతిపక్ష నేతగా కవిత ఎన్నికవుతారా**

ఇపుడు కాంగ్రెస్ సర్కారు సహకారంతో హరీష్ రావు BRSLPని చీల్చి ప్రతిపక్ష నేత అవుతారనేది పొలిటికల్ టాక్. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి కూడా పూర్తిగా సహకరిస్తారు. అసలు తెరవెనక వాస్తవం ఏమిటంటే ఈ స్కెచ్ లో స్పీకర్ పాత్ర కీలకం అందుకే సీఎం రేవంత్ రెడ్డి, పాత్ర అవసరం. బీఆర్ఎస్ లో హరీష్ రావును కేవలం సిద్దిపేట అసెంబ్లీ సెగ్మెంటుకే పరిమితం చేసేలా కేటిఆర్ వ్యవహరించడంతో, ఆ పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డి తనకు అనుకూలంగా మలచుకోనున్నారు. ఇటు శాసనమండలిలో కూడా కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు కాంగ్రెసులో చేరారు. అసలు టెక్నికలుగా కౌన్సిల్ లో బీఆర్ఎస్ కు 25 మంది సభ్యులున్నారు. వీరిలో మూడింట రెండు వంతుల ఫార్ములా ప్రకారం ఎమ్మెల్సీ కవిత శిబిరానికి 17 మంది సభ్యులు అవసరం. ఆ మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీల్లో 17 మంది మద్దతు కవితకు దక్కే ఛాన్స్ ఉంది. అదే జరిగితే అపుడు కౌన్సిల్ లో ప్రతిపక్ష నేతగా ఉన్న మధుసూదనాచారి పదవి పోతుంది. ఆయన స్థానంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా ఎమ్మెల్సీ కవిత ఎన్నికయ్యే అవకాశముంది.

**కేటిఆర్ ఫారిన్ టూరులో ఉండగా ఇక్కడ BRSLPని చీల్చి కేసిఆర్ కు ప్రతిపక్ష నేత పదవి లేకుండా చేయాలనే తన పంతాన్ని సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చుకోనున్నారా**

కేటిఆర్ ఈ నెల 26వ తేదీ నుంచి వచ్చే నెల ఐదో తేదీ వరకు బ్రిటన్, అమెరికా పర్యటనలో ఉంటారు. కేటిఆర్ ఇండియాలో లేనపుడే, అంటే ఈ నెలాఖరున కానీ, లేదంటే జూన్ ఒకటి రెండు తేదీల్లో కానీ BRSLP లో చీలిక వచ్చే అవకాశముంది. ఆ మేరకు తెర వెనక జరగాల్సిన కసరత్తును సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో హరీష్, కవితలు చేస్తున్నట్టు సమాచారం. ఈ వ్యూహం ద్వారా బీఆర్ఎస్ ను దెబ్బ కొట్టాలన్న సీఎం రేవంత్ రెడ్డి పంతం నెరవేరే అవకాశముంది. 2019లో కాంగ్రెస్ శాసన సభాపక్షాన్ని బీఆర్ఎస్ లో చేర్చుకుని అసెంబ్లీలో హస్తం పార్టీకి ప్రతిపక్ష హోదా లేకుండా చేశారు అప్పటి సీఎం కేసిఆర్. అందుకు ప్రతీకారం తీర్చుకోవాలని, BRSLPలో చీలిక తెచ్చి కేసిఆర్ కున్న ప్రతిపక్ష నేత పదవిని లేకుండా చేయాలని సీఎం కుర్చీలో కూర్చున్నప్పటి నుంచి రేవంత్ రెడ్డి ఎత్తుగడలు వేస్తున్నారు. కానీ అవేవీ ఫలించలేదు. BRSLP నుంచి కేవలం పది మంది ఎమ్మెల్యేలను మాత్రమే చీల్చగలిగారు. ఇంకా 16 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సమీకరించలేకపోయారు సీఎం రేవంత్ రెడ్డి. ఇపుడు హరీష్ రావు, కవితల సహకారంతో ఇటు అసెంబ్లీలోనూ, అటు కౌన్సిల్లోనూ BRSLPని చీల్చి ఇటు హరీష్ రావు అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా, అటు కవితను కౌన్సిల్ లో ప్రతిపక్ష నేతగా చేయాలనే వ్యూహానికి సిఎం రేవంత్ రెడ్డి పదను పెట్టారు. కేటిఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ లో ఉంటే తమకు పదవులు రావనే హరీష్, కవితలను BRSLPని చీల్చే వ్యూహాన్ని అమలు చేస్తున్నారా

బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పటికీ తాను ఎంపీ, ఎమ్మెల్సీ మాత్రమే కాగలిగానని. తన అన్న చేతిలోకి బీఆర్ఎస్ వెళ్తే ఇక తనకు రాజకీయ భవిష్యత్తు ఉండదని గ్రహించిన కవిత... BRSLPని చీల్చడానికే తెగించారట. హరీష్ కూడా కేసిఆర్ పుణ్యమా అని మంత్రిని కాగలగినాని, కేటిఆర్ చేతిలోకి బీఆర్ఎస్ వెళ్తే ఇక పార్టీ భవిష్యత్తు ఉండదని అని కలవరపడుతున్నారట. భవిష్యత్తుపై గ్యారంటీ లేనపుడు బీఆర్ఎస్ లో కొనసాగడం దేనికని, తెగించి BRSLPని చీల్చితే ఇపుడైతే ప్రతిపక్ష పదవి అయినా దక్కుతాదని, హరీష్ BRSLP చీలిక వ్యూహాన్ని అమలు చేస్తున్నారట.

## వర్షాకాలం ముందు డ్రైనేజీ సమస్యలపై ముందస్తు ప్రణాళికలు

కర్ణన్, జోనల్ కమిషనర్లు, సి ఈ లు ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్.ఆర్.డి.పి లో చేపట్టిన అసంపూర్తి పనులను యుద్ధ ప్రాతిపదిక పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఫలక్ నూమా ఆర్ ఒ బి పనులను జులై వరకు, శాస్త్రి పురం ఆర్ ఓ బి ఆగస్టు వరకు పూర్తి చేయాలని ప్రాజెక్టు అధికారిని ఆదేశించారు. శిల్ప లే ఔట్ రెండో దశ పనులు పూర్తయ్యి ప్రారంభానికి సిద్ధంగా ఉందని ప్రాజెక్టు సి ఈ భాస్కర్ రెడ్డి మంత్రికి వివరించారు. హెచ్ సిటీ ద్వారా మంజూరైన పనులు యుద్ధ ప్రతిపాదన పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ప్రాజెక్టు అధికారులను ఆదేశించారు. టెండర్ పక్రియ అగ్రిమెంట్ పూర్తయిన వెంటనే పనులు చేపట్టాలని ప్రాజెక్టు అధికారులను ఆదేశించారు. పూడిక తీత పనులు వెనువెంటనే చేపట్టి వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. వర్షాకాలంలో వాటర్ లాగింగ్ పాయింట్ ల వద్ద నీటి నిలువ కుండా మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలు ప్రధాన రోడ్డు మీద కాకుండా అంతర్గత రోడ్ల పైన కూడా నిలిచే అవకాశం ఉన్నందున అక్కడ కూడా మొబైల్ స్టాటిక్ బృందాలను ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

నగరం విస్తరిస్తున్న నేపథ్యంలో నూతనంగా ఏర్పడిన కాలనీలో శానిటేషన్ పై దృష్టి సారించాలని, అవసరమైతే శానిటేషన్ వర్కర్ లను ఏర్పాటు చేయాలన్నారు. జవహర్ నగర్ డంప్ యార్డ్ పై భారం పడుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ డంప్ యార్డు ఏర్పాటుకు స్థలాలు అవసరమని శానిటేషన్ అడిషనల్ కమీషనర్ మంత్రిని కోరగా రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ లకు ట్రిబుల్ ఆర్ కు స్థల సేకరణ చేస్తున్న నేపథ్యంలో డంప్ యార్డు కోసం స్థల సేకరణ కు చర్యలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని లేఖ ప్రత్యేకంగా పంపించిన తనకు తెలియజేస్తే ప్రభుత్వం ద్వారా కృషిచేస్తానన్నారు. చెత్త కనపడినా, వీధి లైట్లు వెలగ పోయిన బాధ్యుల పై చర్యలు తప్పవని ఈ విషయంలో బాధ్యత వ్యవహరించని వారి పై చర్యలు తప్పవని హెచ్చరించారు. స్ట్రీట్ లైట్ వచ్చిన పిర్యాదులను పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు పరిష్కారంలో కొంత జాప్యం జరుగుతున్న దాని ఇక నుండి వీధి లైట్స్ పై వచ్చిన పిర్యాదులు రోజు వారిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నటున్నట్లు అడిషనల్ కమిషనర్ మంత్రి కి వివరించారు. మధ్యాహ్నం పూట వీధి లైట్స్ వెలగ కుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. కాంట్రాక్టర్ టెండర్ పూర్తయిన నందున వారి సబ్ కాంట్రాక్టర్ లకు రెండు నెలలు పొడిగించమని వీధి లైట్స్ , సామాగ్రి కొనుగోలుకు జోనల్ కమిషనర్ కు ఆదేశాలు ఇచ్చినట్లు కమిషనర్ ఆర్ వి కర్ణన్ మంత్రి కి వివరించారు. ఎస్ ఎన్ డి పి మొదటి దశలో చేపట్టిన బాల పనులు 90 శాతం పూర్తికాగా ఈ పనులతో 150 కాలనీ ముంపు ప్రమాద నివారణ అయినట్లు డిప్యూటీ సి ఈ వివరించారు.

వర్ష కాలంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా పనులను వేగవంతంగా పూర్తిచేసేందుకు చర్యకువతీసుకోవాలని మంత్రి ఆదేశించారు. నగరంలో సుందరీ కరణ పనుల పూర్తి చేయాలని స్లమ్ ఏరియాలో కూడా అవసరమైన ప్రదేశాలలో చేపట్టాలని సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ప్రస్తుతం ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్న ప్రాంతాల్లో ఫ్లైఓవర్లు, అండర్ పాస్ ల నిర్మాణాలు వేగవంతం చేయాలని, వీటి కోసం ప్రభుత్వం తరపున జీహెచ్ఎంసీకి అవసరమైన అన్ని సహాయాలు అందిస్తామని వెల్లడించారు. ఇంజనీరింగ్, శానిటేషన్, స్ట్రీట్ లైటింగ్, వేస్ట్ మేనేజ్‌మెంట్ అంశాలపై సమీక్ష జరిపి తగిన మార్గదర్శకాలు జారీ చేశారు. తెలంగాణ జనాభాలో సుమారు 30 శాతం మంది? హైదరాబాద్ నగరంలో నివసిస్తున్నందున, ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి అన్ని సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రతి ఒక్కరికి సౌకర్యవంతమైన జీవనం కల్పించే దిశగా అధికారులు ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన సిబ్బందిని పెంచి, శానిటేషన్ కార్యకలాపాల్లో వేగం తీసుకురావాలని ఆదేశించారు.

ప్రభుత్వం ప్రజల మౌలిక అవసరాల మీద దృష్టి పెట్టి, సన్న బియ్యం పంపిణీ, ప్రతి ఇంటికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. హైదరాబాద్ నగరంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు.

జీహెచ్ఎంసీ అధికారుల పనితీరు మెరుగుపరచాలని, ప్రతి సమస్యను సమయోచితంగా పరిష్కరించేలా వ్యవస్థలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే జీహెచ్ఎంసీ పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేసేలా అవగాహన కల్పించాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ లక్ష్యం హైదరాబాద్‌ను పారిశుధ్యం, మౌలిక సదుపాయాల పరంగా ముందంజలో ఉంచడమేనని మంత్రి స్పష్టం చేశారు.?

ఈ సమావేశంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కమిషనర్ ఆర్.వి కర్ణన్, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, హేమంత్ సహదేవ్ రావు, అపూర్వ చౌహాన్, రవి కిరణ్, వెంకన్న, అడిషనల్ కమిషనర్లు స్నేహ శబరీష్, రఘు ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, ప్రాజెక్టు సిఈ భాస్కర్ రెడ్డి, మెయింటేన్స్ సి ఈ సహదేవ్ రత్నాకర్, సి సి పి శ్రీనివాస్, భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ రామ్ నాయక్, ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, ప్రాజక్టు మెయింటేన్ ఎస్ ఈ లు, ఈ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

## 18 రాష్ట్రాల్లో భూభారతి పై అధ్యయనం

ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేదవారికి న్యాయం జరగాలని, భూమి ఉన్న ఆసాములకు ఇబ్బందులు కలగవద్దని ఉద్దేశంతోనే అద్భుతమైన చట్టాన్ని తెచ్చామని తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని, అందులో భాగంగానే జూన్ రెండు నుంచి రాష్ట్రంలోని పదివేల పైగా రెవెన్యూ గ్రామాలకు రెవెన్యూ అధికారులకు కేటాయిస్తామని చెప్పారు. గతంలో కేసీఆర్ నాలుగు గోడల మధ్య నలుగురు వ్యక్తులు కలిసి ధరణి అనే చట్టాన్ని తీసుకొచ్చి ప్రజలను తిప్పలు పెట్టారని పేర్కొన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన రెవెన్యూ గ్రామ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వివిధ భూ సమస్యలకు సంబంధించి 13వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సత్వరమే పరిష్కరించేందుకు దృష్టి పెట్టామని పేర్కొన్నారు. ప్రతి భూ సమస్యకు పరిష్కారం లభించే విధంగా భూభారతి చట్టాన్ని రూపొందించామని, తహశీల్దార్ స్థాయి నుంచి సిసిఎల్ఏ వరకు అధికారాలను వికేంద్రీకరించి రైతులకు మేలు జరిగేలా చూస్తున్నామన్నారు. భూ సమస్యలకు సంబంధించి ఆపిల్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ నెల ఆఖరి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ నిర్మాణం చేపట్టేందుకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి పూర్తి చేస్తామని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించి తీరుతామని ఈ కార్యక్రమం ఐదేళ్ల వరకు కొనసాగుతుందని, ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తామన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రంలో సర్వేయర్లను నియమిస్తున్నామని ప్రతి మండలంలో 10 నుంచి 15 మందిని నియమిస్తామని తెలిపారు. జూన్ 2 నుంచి తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని ఇందులో భాగంగా 10, 956 రెవెన్యూ గ్రామాలకు రెవెన్యూ అధికారులను కేటాయిస్తామని తెలిపారు. డిసెంబర్ 31 కి భూమి అమ్మకాలు కొనుగోలు సంబంధించి పక్కాగా లెక్కలు తీసేలా భూభారతి చట్టంలో రూపొందించామని తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు భూహక్కు పత్రాలను మంత్రి పొంగులేటి పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో మంత్రితోపాటు ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పాల్గొన్నారు.

## పాక్ దుర్నీతిని ఎండగట్టేందుకు దౌత్యనీతి

**న్యూఢిల్లీ,మే17( వెలుతురు):**

భారత్‌పై ఉగ్రవాదాన్ని ఉసిగొల్పుతోన్న పాకిస్థాన్‌ను అంతర్జాతీయంగా ఏకాకిని చేసేందుకు కేంద్రం రంగం సిద్ధం చేసింది. పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచదేశాలకు వివరించడం కోసం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నందుకు పాక్‌పై తీసుకుంటున్న దౌత్య చర్యల్లో భాగంగా విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం కొందరిని ఎంపిక చేసింది. వీరంతా వివిధ దేశాలకు వెళ్లి పాక్ ఉగ్ర కుట్రలను వివరిస్తారు. ప్రపంచదేశాలకు వివరించడం కోసం ఏడు అఖిలపక్ష బృందాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ ప్రతినిధుల బృందాలకు నాయకత్వం వహించే ఏడుగురు ఎంపీల పేర్లను శనివారం కేంద్రం ప్రకటించింది. వీరిలో కాంగ్రెస్ నుంచి సీనియర్ నాయకుడు శశిథరూర్ ఉన్నారు. ఈ ఏడుగురిలో ఎంపీలు శశిథరూర్ (కాంగ్రెస్), రవిశంకర్ ప్రసాద్(భాజపా), బైజయంత్ పాండా (భాజపా) సంజయ్ కుమార్ ఝా(జేడీయూ), కనిమొళి (డీఎంకే), సుప్రియా సూలే (ఎన్సీపీ –ఎస్పీ), శ్రీకాంత్ శిందే (శివసే)లు ఉన్నారు. వీరంతా విదేశాల్లో భారత బృందాలకు నాయకత్వం వహించనున్నట్లు కేంద్రం వెల్లడించింది. వీరి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన మొత్తం ఏడు గ్రూపులు 10 రోజుల వ్యవధిలో ఐదు దేశాలకు వెళ్తాయి. ఈవిషయంపై కేంద్ర ప్రభుత్వం విపక్షాలతో చర్చలు జరిపి బృంద సభ్యులను ఎంపిక చేసింది. వీరు మే 22న విదేశాలకు బయలుదేరి జూన్ మొదటివారంలో తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ ఏవిధంగా మద్దతు పలుకుతోందనే విషయాన్ని.. ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై భారత్ జరిపిన పోరాటాన్ని పలు ఆధారాల ద్వారా విదేశాలకు వివరించనున్నట్లు సమాచారం. ఈ బృందాలు ముఖ్యంగా ఐదు అంశాలను ప్రపంచ దేశాలకు వివరించ నున్నారు. ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి కారణమైన పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలు, పాక్ బెదిరింపులకు ధీటుగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ఎలా చేపట్టిందో వివరించడం, భవిష్యత్తులో భారత్‌పై ఉగ్రదాడులు జరిగితే ప్రభుత్వం తీసుకునే చర్యలపై స్పష్టత ఇవ్వనున్నారు. అలాగే ఆపరేషన్ సమయంలో ఉగ్రవాద స్థావరాలను మాత్రమే కచ్చితంగా లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని, పౌరులకు ఎలాంటి హానీ చేయలేదని స్పష్టతనివ్వడం చేస్తారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ..ఉగ్రవాదులకు సహకరించడంలో ఎన్నో ఏళ్లుగా పాకిస్థాన్ అనుసరిస్తున్న పాత్రను.. దానివల్ల ప్రపంచదేశాలకు పొంచిఉన్న ముప్పును కూడా ఈ సందర్భంగా వివరించడం జరుగుతుంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్.. పాక్‌పై అనేక దౌత్య చర్యలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం రద్దు, పాక్ పౌరులను తిరిగి స్వదేశానికి పంపడం, వాణిజ్య సంబంధాలు రద్దు చేసుకోవడం వంటి చర్యలు చేపట్టింది. అనంతరం ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడులు చేసి, ధ్వంసం చేసింది. ఈ క్రమంలోనే ఆపరేషన్ సిందూర్‌పై కేంద్రం విదేశాల రాయబారులు, మంత్రులకు ప్రత్యేక వివరణ ఇచ్చింది. ఆ ప్రతినిధుల బృందాలకు ఏడుగురు ఎంపీలు నాయకత్వం వహిస్తుండగా.. వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శశిథరూర్ కూడా ఉన్నారు. అయితే కాంగ్రెస్ పంపిన జాబితాలో అసలు థరూర్ పేరు లేకపోవడం గమనార్హం. పాక్‌ను ఎండగట్టేందుకు పంపే బృందం కోసం పేర్లు పంపాలని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మే 16న కాంగ్రెస్‌ను కోరగా, అదేరోజున కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ నాలుగు పేర్లు పంపారు. వారిలో కేంద్ర మాజీ మంత్రి ఆనంద్ శర్మ, రాజ్యసభ ఎంపీ డాక్టర్ సయ్యద్ నజీర్ హుస్సేన్, లోక్‌సభ ఎంపీ రాజా బ్రార్, మరో నేత గౌరవ్ గొగొయ్ ఉన్నారని ఆ పార్టీ నేత జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ జాబితాలో థరూర్ పేరు లేదు. అయితే శనివారం కేంద్రం విడుదల చేసిన తుది జాబితాలో వారి పేర్లేవీ లేవు. కానీ తిరువనంతపురం ఎంపీ శశిథరూర్‌కు మాత్రం అనూహ్యంగా చోటు– దక్కింది. ఇటీవలి పరిణామాలపై దేశం విధానాన్ని వివిధ దేశాలకు వివరించేందుకు వెళ్తున్న బృందానికి నాయకత్వం వహించడం గౌరవంగా భావిస్తున్నాను. దేశ ప్రయోజనాలతో ముడిపడిన సందర్భాల్లో అక్కడ నా అవసరం ఉంటే.. నేను అందుబాటులో ఉంటా. జైహింద్ అని థరూర్ ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు.

### ఆపరేషన్ సిందూర్..

## సైనికులకు సెల్యూట్

అన్నారు. పహల్గాం టెర్రరిస్ట్ ఎటాక్‌కు ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గ్రాండ్ సక్సెస్ అయిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా తిరంగా విజయ యాత్ర చేపట్టాని బీజేపీ పిలుపునిచ్చింది. హై కమాండ్ పిలుపు మేరకు తెలంగాణ బీజేపీ యూనిట్ శనివారం హైదరాబాద్‌లో తిరంగా యాత్ర చేపట్టింది. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి స్వామి వివేకానంద విగ్రహం వరకు భారీ ర్యాలీ తీశారు. ఈ ర్యాలీకి హాజరైన వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. మనది శాంతి కోరుకునే దేశమని.. భారత్ ఎప్పుడూ ఏ దేశం మీద ముందుగా దాడి చేయలేదని అన్నారు. పాక్‌తో ఉద్రిక్తతల వేళ ప్రధాని మోడీ ప్రదర్శించిన సమయస్ఫూర్తిని మెచ్చుకోవాలన్నారు. దేశ అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లితే ప్రజలు కుల, మత, భాష, ప్రాంతాలకు అతీతంగా ఉండాలని కోరారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'

## త్వరలో కొత్త రూ 20 నోట్లు

**ముంబై,మే17( వెలుతురు):**

దేశంలో కొత్త 20 రూపాయల నోట్లు రాబోతున్నాయి. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో రూ.20 డినామినేషన్ నోట్లను విడుదల చేస్తున్నట్లు– రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. రాబోయే నోట్ల డిజైన్, ఫీచర్లు ప్రస్తుతం మహాత్మాగాంధీ (కొ) సిరీస్ చెలామణిలో ఉన్న మాదిరిగానే ఉంటాయని ఆర్బీఐ వెల్లడించింది. రాబోయే కొత్త నోట్లతో పాటే పాత నోట్లు చలామణి అవుతాయి. ఇందులో ఎలాంటి ఇబ్బంది ఉండదు. కలర్ స్కీమ్, కొలతలు, సెక్యూరిటీ– ఫీచర్లు, వెనుకవైపు ఉండే ఎల్లోరా గుహల చిహ్నం.. అన్నీ యథావిధిగా ఉంటాయి. గతంలో జారీ చేసిన రూ .20 నోట్లు గవర్నర్ సంతకంతో సంబంధం లేకుండా పూర్తిగా చెల్లుబాటు– అవుతాయని ఆర్బీఐ స్పష్టం చేసింది. కొత్త గవర్నర్ సంతకంతో కొత్త నోట్లను జారీ చేయడం అనేది ఆర్బీఐ అధి నాయకత్వం మార్పు తర్వాత సాధారణంగా జరిగే ప్రక్రియే.

### దేశంలోనే తొలిసారిగా

# అనాధ పిల్లలకు ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు

- హైదరాబాద్ జిల్లాలోని 2200 మంది అనాధ, నిరాశ్రయులైన పిల్లలకు ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు పంపిణీ
- రాష్ట్రవ్యాప్తంగా అనాధ పిల్లలకు ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు త్వరలో అందిస్తాం
- ఎలాంటి ఆరోగ్య ఇబ్బందులు ఉన్న కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్యం పొందేలా ఆరోగ్యశ్రీ కార్డులు
- 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందుకోనున్న అనాధ, నిరాశ్రయులైన పిల్లలు
- అనాధ పిల్లలు ఆత్మవిశ్వాసంతో అడుగులు ముందుకు వేయాలి
- రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క
- అనాధ పిల్లలతో కలిసి భోజనం చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క

**హైదరాబాద్ వెలుతురు మే 17:**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అనాధ పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులను త్వరలో అందజేయనున్నట్లు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, పంచాయత్ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.

శనివారం టూరిజం ప్లాజా హెూటల్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన అనాధ, నిరాశ్రయులైన పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి తో కలసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, అనాథ పిల్లలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో విప్లవాత్మక మైన నిర్ణయాలు అనాథ పిల్లలకు ప్రభుత్వమే కుటుంబంగా ప్రభుత్వం,అధికారులు అనాథలకు ఆరోగ్యశ్రీ పథకం అమలు





చేస్తుందన్నారు.

తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ చేరదీయడం కనీస బాధ్యత, మానవత్వం జోడించి అనాథ పిల్లలు ఆత్మవిశ్వాసంతో అడుగులు ముందుకు వేసేలా ఆటలు పాటలు చదువులో అగ్రభాగాన ఉండేలా కృషి చేయాలన్నారు. దేశంలోనే మొదటిసారిగా హైదరాబాద్ లో 2200 అనాథ, నిరాశ్రయులైన పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులు అందజేయడం జరిగిందన్నారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అనాథ, నిరాశయులైన పిల్లలకు ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులను అందిస్తామని, వారి సంక్షేమం కోసం పని చేస్తామని తెలిపారు.

రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అనాథ పిల్లలకు కుల ధ్రువీకరణ, ఆధార్ ఇప్పటికే అందజేశామని జిల్లాలో అనాథ పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులు అందించటం రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందనిఅన్నారు. అనాథ పిల్లలకు అండగా ఉంటూ వారిలో మనోధైర్యాన్ని కలిగించి, వారి జీవిత లక్ష్యం వైపు వెళ్లే విధంగా మహిళా సంక్షేమ శాఖ ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. రాష్ట్రంలోనే తొలిసారిగా హైదరాబాద్ జిల్లాలోని అనాథ, నిరాశ్రయులైన పిల్లలకు ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు

అందించడంలో ప్రత్యేక చొరవ చూపిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని మంత్రి అభినందించారు.

ఇదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా త్వరలో అమలుచేయనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.

జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల ద్వారా కూలీల పిల్లలకు అల్పాహారం అందించే దిశగా ప్రభుత్వం పరిశీలన చేస్తుందని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో 2,200కి పైగా అనాథ , నిరాశ్రులైనా చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ లోని పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులు అందజేశారు. ఈ కార్డుల ద్వారా 95కి పైగా గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో 180కి పైగా వైద్య చికిత్సలు ఉచితంగా పొందే అవకాశం లభిస్తుందని అన్నారు.

హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని 50 చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ లలోని 4000 మంది పిల్లలకుకుల, జనన, ఆధార్ ధ్రువపత్రాలను 2 ఫేజ్ లలో అందించడం జరిగిందన్నారు. అనాథ పిల్లల ఆరోగ్య సమస్యల కోసం మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం తరఫున అనాథ పిల్లలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ వర్తించేలా చేయడం జరిగిందన్నారు. పిల్లలందరికీ రేషన్ కార్డులు అందించడం జరుగుతుందన్నారు. ఆర్ఫన్ కార్డు ఆధార్ నెంబర్ ఐడి గా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. అనాథ, నిరశ్రాయుల పిల్లలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు.

ఈ సందర్భంగా మంత్రులు పిల్లలతో ముచ్చటగా ఫోటోలు దిగి వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ , హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి , డిప్యూటీ మేయర్ మోతే శోభన్ శ్రీలత రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి అనిత రామచంద్రన్, డైరెక్టర్ శ్రీమతి నిర్మల కాంతి వెస్లీ, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ ముకుంద రెడ్డి,డి డబ్ల్యు ఓ అక్కేశ్వరరావు, డిస్టిక్ కో ఆర్డినేటర్ ఆరోగ్యశ్రీ సాయి నారాయణ గౌడ్, డిస్టిక్ మేనేజర్ మహబూబ్ పాషా, సిడిపిఓలు, ఐసిడిఎస్, ఐసిపిఎస్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిఎంతో నోబెల్ గ్రహీత అభిజిత్ భేటీ

- త్వరలో తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డు
- బోర్డులో భాగస్వామి కావాలసి రేవంత్ అభ్యర్థన

**హైదరాబాద్,మే17( వెలుతురు):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆర్థికశాస్త్ర నిపుణుడు, నోబెల్ అవార్డు గ్రహీత అభిజిత్ బెనర్జీ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. త్వరలో తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్టు–చెప్పారు. ఈ బోర్డులో భాగస్వామ్యం కావాలని అభిజిత్ బెనర్జీని కోరగా.. అందుకు ఆయన అంగీకరించారు. ఫ్యూచర్ సిటిలో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, సృజనాత్మకతను భాగం చేయాలని అభిజిత్ బెనర్జీ సూచించారు. సంప్రదాయ చేతివృత్తుల వారిని ఆధునిక వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక స్వల్పకాలిక కోర్సులు నిర్వహించాలని సలహా ఇచ్చారు. ఆర్థిక శాస్త్ర నిపుణుడు, నోబెల్ అవార్డు గ్రహీత అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా భేటీ–అయ్యారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన పథకాలు, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై కాసేపు ముచ్చటించారు. శనివారం బంజారాహిల్స్ లోని ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో జరిగిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ




ఆనంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధి, ఆదాయాన్ని పెంచేందుకు ఉన్న మార్గాలు, ఆర్థిక క్రమశిక్షణ, పట్టణాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టించడంతో పాటు తదితర అంశాలు ఈ సందర్భంగా చర్చకు వచ్చాయి. శతాబ్దాల చరిత్ర ఉన్న హైదరాబాద్ విజన్ ను, ఇక్కడ తయారయ్యే ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆదరణ గురించి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆయనకు వివరించారు. తెలంగాణకు సంబంధించిన విశిష్టతను, ఇక్కడున్న అనుకూలతలను ప్రపంచమంతటా చాటిచెప్పాల్సిన అవసరం ఉందన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతుల సాధికారత, యువతకు ఉద్యోగాలతో పాటు స్కిల్ డెవెలప్మెంట్ దిశగా ప్రభుత్వం చేపడుతున్న విప్లవాత్మక చర్యలను ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు–చేయనున్న తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డులో భాగస్వామ్యం పంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అభిజిత్ బెనర్జీని ఆహ్వానించారు. భవిష్యత్తు విజన్ రూపకల్పనలో ఇతర ప్రముఖులతో పాటు– తమ అనుభవాలను పంచుకోవాలని కోరారు. గొప్ప విజన్ తో ముందుకు సాగుతున్నారని అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశంసించారు. ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు బోర్డులో చేరడానికి సమ్మతించారు. పోలీస్, మున్సిపల్ శాఖల్లో ట్రాన్స్జెండర్ల నియామకం, ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాను సర్వీస్ సెక్టార్ గా అభివృద్ధి చేసే ప్రణాళికను ఎంచుకోవటం, స్కిల్ యూనివర్సిటీ–, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయటం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతకు అద్దం పట్టిందని అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రిని అభినందించారు. భారత్ ఫ్యూచర్ సిటిలో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, సృజనాత్మకతను భాగం చేయాలని అభిజిత్ బెనర్జీ సూచించారు. సంప్రదాయ చేతివృత్తుల వారిని ఆధునిక వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక స్వల్పకాలిక కోర్సులు నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. అత్యాధునిక సాంకేతికత, సోషల్ మీడియా, మార్కెటింగ్ నైపుణ్యాలతో వారిని వృద్ధి చేయాలన్నారు.

## పాక్‌ను ఉగ్రజాబితాలో చేర్చాలి

- ఐక్యరాజ్యసమితిలో తీర్మానానికి పట్టుబట్టాలి
- రాజ్యసభ ఎంపి కపిల్ సిబల్ సూచన

**న్యూఢిల్లీ,మే17( వెలుతురు):**

పాకిస్థాన్‌ను ఉగ్రవాదదేశంగా ప్రకటిస్తూ..చట్టవిరుద్ధ కార్యకలాపాల చట్టంలో సవరణ చేయాలని రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. ఉగ్రవాద నిర్మూలన భారత్– పాక్‌కే కాకుండా..ప్రపంచ దేశాల పురోగతికి ఉపయోగపడుతుందని సిబల్ అన్నారు. భారత్‌కు అతిపెద్ద సమస్య ఉగ్రవాదం కాబట్టి దానిని పూర్తిగా పెకలించివేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ మేరకు ఐక్యరాజ్యసమితిలో సవరణ తీసుకువచ్చి..పాక్‌ను ఉగ్రవాద దేశంగా జాబితా చేస్తూ షెడ్యూల్‌ను జోడించాలని సూచించారు. కశ్మీర్ ప్రజలు నిశ్చింతగా ఉండాలంటే భారత విదేశాంగ శాఖ ఈ చర్యలు



తీసుకోవాల్సి ఉంటు–ందని పేర్కొన్నారు. ప్రపంచ వేదికలపైకి వెళ్లినప్పుడు ఉగ్రవాద సమస్యపై వాటితో చర్చించాలని..ఉగ్రసంస్థలకు ప్రపంచ దేశాల నుంచి నిధులు అందకుండా అడ్డుకోవాలని సూచించారు. పాక్ ఉగ్రకుట్రలను అంతర్జాతీయ సమాజం ముందు ఎండగట్టడానికి భారత్ నుంచి అఖిలపక్ష ప్రతినిధుల బృందాలను ప్రపంచ దేశాలకు పంపాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సిబల్ స్వాగతించారు. ప్రతిపక్షాలతో సమావేశంలో వారు ఇచ్చిన సూచనలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అంగీకరించారని అన్నారు. ఈ విధంగా దేశంలోని అన్ని పార్టీలు ఉగ్రవాద నిర్మూలనకు ఏకమైనప్పుడే సమస్య పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన అనంతరం భారత్–పాక్ కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్నాయి. అయినప్పటికీ పాక్ ఉగ్రవాదులను ప్రోత్సహిస్తుండడాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. మరోవైపు ఉగ్రవాదం–వాణిజ్యం, ఉగ్రవాదం–చర్చలు ఒకేసారి సాధ్యం కావని ప్రధాని మోదీ ఇప్పటికే పాక్‌కు స్పష్టం చేశారు. అణుబాంబు బెదిరింపుల్ని భారత్ సహించదని.. ఈ ముసుగులో విజృంభిస్తున్న ఉగ్రవాద స్థావరాలపై కచ్చితమైన, నిర్ణయాత్మకమైన దాడి చేస్తుందని హెచ్చరించారు. భారత్ చేసిన దాడులను తట్టు–కోలేకే పాకిస్థాన్ చివరకు కాల్పుల విరమణ పేరుతో కాళ్లబేరానికి వచ్చిందన్నారు. పాక్‌కు నిధులు ఇస్తే..వాటితో ఉగ్రవాదులను పోషిస్తుందని..కాబట్టి ఆ దేశానికి ఎటువంటి సహాయం చేయొద్దని ఐఎంఎఫ్‌ను కోరారు.

# సంపాదకీయం..

## పాక్ ఆక్రమిత కాశ్మీర్ పోరు చేపట్టాలి !

కాశ్మీర్ లేకుంటే పాక్ బతుక జాలదు. రాజకీయాల్లో రాణించాలంటే కాశ్మీర్ అంశం కావాలి. కాశ్మీర్ అంశం లేకుంటే మిలిటరీని పట్టించుకోరు. కాశ్మీర్ లేకుంటే ఉగ్రవాదులు మనజాలరు. ఇన్నిరకాలుగా కాశ్మీర్‌తో పాక్ రాజకీయాలు ముడిపడి ఉన్నాయి. దీనంతటికీ విభజన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోక పోవడం, కాశ్మీర్ విషయంలో నెహ్రూ అనుసరించిన మెతకవైఖరి కూడా కారణం. ఆ తరవాత అధికారం చేపట్టిన కాంగ్రెస్ దీనిని కొనసాగించడం వల్ల కూడా కాశ్మీర్ రావణ కాష్టంలా మారింది. భారత్‌లో అలజడి సృష్టించేందుకు పాక్ చేస్తున్న ప్రయత్నాలు ఈ నాటివి కాదు. భారత్ నుంచి విడివడ్డ నాటి నుంచి అంటే 1947 నుంచి కుట్రలు పన్నుతూనే ఉంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు సృష్టించి తీవ్రవాదులను దేశం దాటించాలని అక్కడి సైన్యం చూస్తోంది. సరిహద్దుల్లో తీవ్రవాదలును చొప్పించేందుకు సిద్దంగా ఉన్న పాక్ సైన్యం కాల్పుల ద్వారా తరచూ దృష్టి మరల్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. సరిహద్దులో పాకిస్థాన్ పదేపదే కాల్పులకు తెగబడుతున్న తీరు దాని కుత్సిత బుద్ధికి నిదర్శనంగా చెప్పుకోవాలి. పాక్‌కు మాటల తో సమాధానం చెప్పలేమని గతానుభవాలను బట్టి తెలుసుకోవాలి. పాక్‌లో అంతర్గ సంక్షోభాలు వచ్చిన ప్పుడల్లా ఇలా భార్‌తపైకి దాడులకు దిగుతారు. పాకిస్తాన్ ప్రజలను రెచ్చ గొట్టేందుకే కాశ్మీర్ విషయంలో ఎప్పుడూ  వివాదం సృష్టిస్తూనే ఉంటారు. ఆక్రమిత కాశ్మీర్ ఇప్పటికీ ఈ సమస్య రాజుకుంటూనే ఉంది. దౌత్య పరంగా తప్పటడుగుల వేయడంతో  భారత్‌కు తిప్పలు తప్పలేదు. ఇప్పటికైనా మోడీ దీని పరిష్కారాన్ని చేతల్లోకి తీసుకోవడం ద్వారా శాశ్వత పరిష్కారానికి తెగువ చూపారు. కాశ్మీర్‌లో జరుగుతన్న హింసాకాండ వెనక పాక్ ప్రోద్బలం నిరంతరాయంగా సాగడానికి కాంగ్రెస్ పాలకులు దోహదపడ్డారు. అందుకే 370 ఆర్టికల్ తరవాత కాశ్మీరీల్లో ఇప్పుడిప్పుడే ఆత్మస్థయిర్యం వచ్చింది. బతకాడానికి అవకాశాలు వచ్చాయి. ఇంతకాలం ఉగ్రవాదులకు భయపడి బతికే వారు. ఇప్పుడే అక్కడా స్వేచ్ఛా పవనాలు వీచాయి. ఈ క్రమంలో దీనిని తట్టుకోలేని పాక్పహల్గామ్ దాడితో మళ్లీ చిచ్చు రగిల్చే ప్రయత్నం చేసింది. అయితే దీనికి ప్రభుత్వం దీటైన జవాబివ్వడం ద్వారా గతంలో లాగా మీ ఆటలు సాగవని మోడీ ప్రభుత్వం తేల్చిచెప్పింది. 370 ఆర్టికల్ రద్దు తరవాత ప్రశాంతంగా ఉంటున్న కాశ్మీర్‌లో ఈ మధ్యకాలంలో మళ్లీ ఉగ్రవాదుల బరితెగింపు మొదల య్యింది. పాక్‌లో ప్రభుత్వం మారినా పరిస్థితి మారలేదనడానికి ఇది నిదర్శనం. అడపాదడపా హిందువులు లక్ష్యంగా ఉగ్రమూకలు కాల్పులకు తెగబడుతూ ..పహల్గాం ద్వారా రక్తపుటేరులు పారించారు. కాశ్మీర్‌లో ప్రత్యేక హోదాను అడ్డం పెట్టుకుని అక్కడ రాచరికం అనుభవించిన  అబ్దుల్లాలో, ముఫ్తీలు కూడా కాశ్మీర్‌లో తమ పెత్తనం కొనసాగేలా చూస్తుంటారు. కాశ్మీర్‌లో ఇప్పటికే 75శాతం పండిట్లను ఊచకోత కోసారు. ఉన్నవారు ఊరు విడిచి వెళ్లిపోయారు. దేశంలో ఎక్కడో ఓ చోట తలదాచుకుంటున్నారు. అయినా వారికి న్యాయం చేయాలన్న జ్ఞానం ఈ నేతలకు లేదు. కాశ్మీర్‌లో శాంతియుత పరిస్థితులు నెలకొనడం అత్యావశ్యకం. అక్కడి అమాయక ప్రజలు ఉగ్రమూకల కారణంగా జీవితాలు కోల్పోరాదు. వారు ఏ మతం వారైనా సామాన్యులే అన్న విషయం గుర్తించాలి.  అందుకే ఇక కాశ్మీర్ విషయంలో తేలాల్సింది పాక్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య మాత్రమే. దీనిని అంతర్జాతయ సమస్యను చేయడం ద్వారా పాక్ పీచమణచాలి. కాశ్మీర్‌పై నానాయాగీ చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటూ భారత్‌ను చికాకు పెట్టే పాక్ కుతంత్రాలకు దీటుగా కఠినంగా జవాబివ్వాలి. పాక్ ఆక్రమిత కాశ్మీరీలు కూడా అక్కడ అణచివేతకు వ్యతిరేకంగా పోరాడుతు న్నారు. తమను భారత్ కాశ్మీర్‌లో కలపాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. ఈ సమయంలో 370 ఆర్టికల్ రద్దు తరవాత పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజలు స్వచ్ఛందగా అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పారు. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే కాశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులకు కృషి చేస్తూనే ఆక్రమిత కాశ్మీర్ స్వాధీనానికి అడుగులు వేయాలి. పాక్‌ను దెబ్బ కొడుతూనే పివోకెను స్వాధీనం చేసుకోవాలి. ఆపరేషన్ సిందూర్ ఆగిపోలేదు కనుక ఏ మాత్రం తేడా వచ్చినా పాక్‌ను దెబ్బకొడుతూనే ఉండాలి. అలాగే దేశం యావత్తూ కేంద్రం తీసుకుంటున్న చర్యలు స్వాగతించాలి. జమ్మూ-కశ్మీర్ అంశంపై భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ స్వరాన్ని పెంచి, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ లక్ష్యంగా నినదించాలి. నిజానికి తమ అజెండా ఇక పాక్ ఆక్రమిత కాశ్మీర్ అని చెప్పడం ద్వారా సమస్యపై పాక్‌కు సవాల్ విసిరారు. కేంద్రం ఈ విషయంలో స్పష్టత ఇచ్చింది. ఉగ్రవాదం, పివోకెలే తమ అజెండా అని తేల్చింది. ఇంతకాలం కాశ్మీర్ సమస్యను అడ్డుగా పెట్టి అరాచకం చేస్తున్న పాక్‌కు కనువిప్పు కలిగించాలి. ఉగ్రవాదాన్ని ఎగదోయడాన్ని ఆపనంత కాలం పాకిస్థాన్‌తో చర్చలు అసాధ్యమని ఆపరేషన్ సిందూర్ తరవాత భారత్  స్పష్టం చేయడంతో పాటు, పాక్ కుతంత్రాలను ప్రపంచానికి తెలియచేసారు. ఒకవేళ పాక్‌తో చర్చలు జరపాల్సి వస్తే అవి పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) పైనే ఉంటాయని తేల్చి చెప్పారు. ఇది కాక మరో అంశంపై సంప్రదింపులు ఉండబోవని కుండబద్దలు కొట్టారు. ఉగ్రవాదం ద్వారా భారత్‌ను అస్థిరపరిచి విచ్ఛిన్నం చేయాలని పాక్ కుట్ర పన్నుతోందని ప్రపంచం యావత్తూ గుర్తించిన నేపథ్యంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్ ఎజెండాగా పనిచేయాలి. 370 రద్దు తర్వాత ఇప్పుడు పీవోకే ప్రజలు  భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారు. పాక్ అక్రమ కబ్జా నుంచి పీవోకేకి విముక్తి కల్పించి, భారత్‌లో అంతర్భాగంగా మార్చాలన్న వారి కలను సాకారం చేయాలి. పీవోకే రాజధాని ముజఫరాబాద్‌ను మనం స్వేచ్ఛగా సందర్శించే రోజు రావాలని ప్రార్థిద్దాం. ఇదే క్రమంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజల అణచివేతపై పోరాడాలి. అలాగే మన కాశ్మీర్‌లో అశాంతి రాజేస్తున్న ఉగ్రమూకలను చీల్చి చెండాడాలి. పరిస్థితులు ఏమాత్రం చేయి దాటిపోకుండా భద్రతా బలగాలు కృషి చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా పాక్ తన ప్రేలాపనలు ఆపడం లేదు. మొత్తంగా కశ్మీర్‌లో పరిస్థితులను చక్కదిద్దేందుకు కొన్నేళ్లుగా కేంద్రం తీసుకున్న చర్యలు విఫలం అయ్యేలా స్థానిక నేతలు, పాక్ ప్రేరేపిత సంస్థలు పనిచేస్తూ వచ్చాయి.  మరోమారు కాశ్మీర్‌లో వేలుపెట్టకుండా పాక్‌కు గట్టి బుద్ది చెప్పాలి. అలాగే కాశ్మీర్‌లో ఉగ్రమూకల ఏరివేతను మరింత సవాల్‌గా తీసుకోవాలి. అక్కడ ఉగ్రవాదులు కాలుపెట్టకుండా కఠినంగా వ్యవహరించాలి. ఉగ్రమూక లకు అండగా నిలుస్తున్న వారు ఎంతటి వారైనా బుద్ధి చెప్పాలి. స్థానికమప్రజల అండ లేకుండా చేయాలి. నాయకులైతే కోర్టు బోనులో నిలబెట్టాలి. వారికి ఆశ్రయం కల్పిస్తున్న వారిని గుర్తించి వారిని కూడా ఏరిపడేయాలి.

# కాశ్మీర్ పండిట్లలో భరోసా నింపాలి

- వారిని తిరిగి స్వస్థలాలకురప్పించాలి
- పాక్ దుశ్చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి



**న్యూఢిల్లీ,మే17( వెలుతురు):** బిజెపిని అప్రతిష్టపాలు చేయడమే లక్ష్యంగా అక్కడి నేతలు ఇంతకాలం చేసిన రాజకీయ డ్రామాలకు తెరపడనుంది. పహల్గామ్ ఉగ్రదాడి, పాక్‌పై భారత్ చర్యలు, ఆపరేషన్ సిందూర్ తరవాత ఇక కాశ్మీర్ నేతల వైఖరి మారాలి. ముఖ్యంగా మెహబూబా ముఫ్తీ తనపాక్ అనుకూల వైఖరిని విడనాడాలి. ఫరూక్ అబ్దుల్లా కూడా మారాలి. కేంద్రం తీసుకుంటున్న శాంతి చర్యలకు ఇంతకాలం మెహబూబా ముఫ్తీ కూడా గండికొట్టారు. పూర్తి పాక్ అనుకూల విధానాలను నరనరాన జీర్ణించుకున్న హురియత్ నేతలు కాశ్మీర్‌లో శాంతి స్థాపనకు కేంద్రం చేసిన యత్నాలను ఆదినుంచీ గండికొట్టారు. అక్కడ 370 ఆర్టికల్‌ను అడ్డం పెట్టుకుని ఇంతకాలం హురియత్ నేతలకు తోడు మెహబూబా ముఫ్తీ,  అబ్దుల్లాలు పాక్‌తో కలిసి దేశ విద్రోహ చర్యలకు పాల్పడుతూ వచ్చారు. ప్రజలను రెచ్చగొడుతూ యువతను పక్కదారి పట్టించారు.అక్కడున్న పండిట్లను ఊచకోత కోశారు. మతమార్పిళ్లు చేశారు. భారత్‌తో సంబధం లేకుండా కాశ్మీర్‌ను పెంచి పోషించారు. దీనికి ముమ్మాటికీ కాంగ్రెస్‌దే బాధ్యత.  370 రద్దుతో హురియత్ నేతలకు స్థానం లేకుండా పోయింది. అలాగే అక్కడి నుంచి తరిమి వేయబడ్డ వేలాది కాశ్మీర్ పండిట్లతో కూడా సమస్యలు చర్చించడం ద్వారా వారిలో ధైర్యం కల్పించాలి. కాశ్మీర్‌లో అసలు జరుగుతున్నదేమిటో ప్రపంచానికి తెలిసింది. నిజానికి పండింట్లను ముందుగా వారిని తమ స్వస్థలాలకు పంపి రక్షణ కల్పించాలి. వారికి అక్కడే ఉద్యోగ, ఉపాధి కార్యాక్రమాలు కల్పించాలి. ఇప్పుడు అదొక పెద్ద టాస్క్‌గా తీసుకుని, దేశంలో ఎక్కడెక్డో ఉంటున్న పండిట్లను తిరిగి కాశ్మీర్‌కు చేర్చాలి. అక్కడి ముఫ్తీలు,అబ్దుల్లాలే ఒక్కరే కాశ్మీర్ ప్రజలు కాదని గుర్తుంచుకోవాలి. కనీస మర్యాద, గౌరవం లేకుండా తామేదో ఇతర దేశస్థుల మాదిరిగా ఇంతకాలం నేతలు వ్యవహరిస్తూ వచ్చారు. ఇంతకాలం వారి పెడధోరణికి నిదర్శనంగా గుర్తుంచుకోవాలి. విచ్ఛిన్నకర ధోరణితో కాశ్మీర్‌లో మరింత ఆజ్యం పోస్తూ వచ్చారు. వారంతా కావాలని పాక్ కొమ్ముకాస్తూ భారత్‌లో వేర్పాటు వాద కార్యకలాపాలకు మద్దతు పలికారు. వీరంతా తాము అనుకున్న రీతిలో కాశ్మీర్ నడవాలని అనుకున్నారు. పాక్ వీరికి భారత్ వ్యతిరేక ఉగ్రవాదాన్ని నూరిపోస్తోంది. 370 ఆర్టికల్ కాశ్మీర్ అభివృద్దికి అడ్డుగా నిలవడమే గాకుండా కాశ్మీరీ పండింట్లకు చోటులేకుండా చేసింది. దీనిరద్దుతో ఇప్పుడు పండిట్లు తమ స్వస్థలాలకు చేరుకునే అవకాశం వచ్చినా అది సాకారం కావడం లేదు.  కాశ్మీర్ సాధారణ స్థితికి రావాడం జీర్ణించుకోలేని ఉగగ్రమూకలు పండిట్లను మళ్లీ లక్ష్యంగా చేసుకుని కాల్పులకు తెగబడుతున్నారు. ముందు పండిట్లను కాశ్మీర్‌లో స్వేచ్ఛగా జీవించే చర్యలు తీసుకోవాలి. అలా చేస్తేనే కాశ్మీర్ అందరిదన్న భావన ఉంటుంది. కాశ్మీరీ పండిట్లను జాడ లేకుండా తరిమేసినా గత ప్రభుత్వాలు ఏనాడూ అక్కడ నివారణ చర్యలు తీసుకుని అక్కడి ప్రజలను భారత్‌తో మమేకం చేయలేకపోయింది. రాజకీయ పార్టీలు కూడా ఇలాంటి విషయాల్లో ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తూ వచ్చాయి. బిజెపి కఠినంగా వ్యవహరించి సమస్యను పరిష్కరించడంలో చొరవ తీసుకుంటున్నా దానిని విఫలం చేశారు.  పాక్ పాలకులతో స్నేహం పెంచుకోవడం ద్వారా తీవ్రవాద గ్రూపులు కాశ్మీర్‌ను నిత్యం కల్లోల క్షేత్రంగా రగిలిస్తూనే ఉండాలని కొందరు నేతలు కోరుకుంటున్నారు. అందువల్ల ముందుగా కాశ్మీర్ నుంచి తరిమివేయబడ్డ పండిట్లను ఇతర ప్రాంత ప్రజలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అలా చికిత్సకు శ్రీకారం చుట్టాలి. అప్పుడే మిగతా వర్గాల ప్రజలు కూడా విశ్వాసంలోకి తీసుకునే ప్రయత్నం చేయాలి. ఇందుకోసం కొంత కఠిన వైఖరినే కేంద్రం అవలంబించాలి. రాజకీయ లబ్ధికి స్థానిక అవకాశాలను ఉపయోగించుకుంటున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లుగా వ్యూహాలు ఉండాలి. నరేంద్రమోదీ ప్రభుత్వం కాశ్మీర్ సమస్య, కాశ్మీర్ పట్ల వివేకవంతమైన వైఖరితో ముందుకు వెళ్లడం స్వాగతించాలి. ప్రధాని మోడీ ప్రయత్నాలు ఫలించాలంటే ప్రతిపక్షం కూడా ఆయనకు బాసటగా ఉండాలి. అయితే పక్కలో బల్లెంలా ఉన్న పాక్ పాలకులు కాశ్మీర్‌లో ఆజ్యం పోస్తూ ఉగ్రవాదులను ఎగదోస్తున్నారు.

# కాశ్మీర్ అంశమే పాక్ జీవనాడి


- అది లేకుంటే అక్కడ ఆర్మీ లేదు
- భారత ఆర్మీ మాజీ చీఫ్ నిర్మల్ చందర్ విజ్



**న్యూఢిల్లీ,మే17( వెలుతురు):** ఆర్థిక పరంగానే కాదు.. పాకిస్థాన్ అన్ని విధాలుగా పతనమైన దేశమని ఆర్మీ మాజీ చీఫ్ నిర్మల్ చందర్ విజ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.పాక్ అబద్ధాల పుట్ట అని.. వాళ్లను అస్సలు నమ్మొద్దని చెప్పారు. ఆ దేశాన్ని ప్రభుత్వం కాదు.. ఆర్మీనే నడుపుతోందన్నారు. అన్ని విధాలుగా పతనమైన పాక్‌ను కశ్మీర్ అంశమే ఐక్యతగా ఉంచుతోందన్నారు. అన్ని సమస్యల్ని కప్పిపుచ్చుకోవడానికి కశ్మీర్‌ను ఒక ఆయుధంగా అక్కడి నేతలు, ఆర్మీ మలచుకుందన్నారు. భారత్ ఎంత శక్తిమంతమైన దేశం, మనం ఎంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తామో మొత్తం ప్రపంచం ఇప్పుడు అర్థం చేసుకుంటోందన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సైనికాధికారులు ఇచ్చిన ఫస్ట్ బ్రీఫింగే దీనికి సరైన ఉదాహరణ అని ఆయన మెచ్చుకున్నారు. విదేశీ వ్యవహారాల శాఖ సెక్రెటరీతో కలసి ఇద్దరు మహిళా అధికారులు మాట్లాడిన తీరు, ఆపరేషన్ సిందూర్ గురించి వివరించిన విధానం అదిరిపోయిందన్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు భారత్ చుక్కలు చూపించింది భారత్. పహల్గాం దాడి దరిమిలా టెర్రరిస్టులతో పాటు- వారికి అండగా ఉంటు-న్న శత్రుదేశంపై ఉరుములా విరుచుకుపడుతోంది. ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రస్థావరాల మీద అటాక్ చేయడం, ఆ తర్వాత ప్రతిదాడులకు తెగించిన పాక్‌పై డ్రోన్లు, మిసైళ్లతో ఇండియా ఓ రేంజ్‌లో విరుచుకుపడటం ప్రపంచదేశాలు కూడా చూశాయి. తమ జోలికొస్తే తాటతీస్తామంటూ భారత్ చేసిన సింహగర్జన పాక్‌తో పాటు- ఆ దేశానికి సాయం చేస్తున్న టర్కీ, అజర్‌బైజాన్, చైనాకూ వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి. యుద్ధంతోనే కాదు దౌత్యంతోనూ పాక్‌ను ఇబ్బందులపాలు చేస్తోంది ఇండియా. వాళ్ల అసలు రూపాన్ని ప్రపంచ దేశాల ముందు బయటపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ సమయంలో భారత ఆర్మీ మాజీ చీఫ్ నిర్మల్ చందర్ విజ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కశ్మీరే పాక్ ఆయుధమని అన్నారు.

# భారత్ దాడులతో తీవ్రంగానే నష్టపోయాం

- ఎట్టకేలకు అంగీకరించి పాక్ ప్రధాని



**ఇస్లామాబాద్, మే17( వెలుతురు):** భారత్ దాడులపై పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇన్ని రోజులు బుకాయించిన పాక్.. భారత్ దాడులు చేసిందని ఒప్పుకుంది. శుక్రవారం ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాక్ ప్రధాని షరీఫ్ ప్రసంగిస్తూ.. నూర్ ఖాన్‌తోపాటు- పలు వైమానిక స్థావరాలపై భారత్ దాడులు జరిపిందని అంగీకరించారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా తమ కీలకమైన వైమానిక స్థావరాలపై భారత్ ఖచ్చితమైన దాడులు జరిపినట్లు ధృవీకరించారు. భారత ఆపరేషన్ ప్రారంభమైన కొన్ని క్షణాల తర్వాత, ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ తనను తెల్లవారుజామున 2.30 గంటలకు నిద్రలేపారని షరీఫ్ అన్నారు. జనరల్ మునీర్.. నాకు వ్యక్తిగతంగా ఫోన్ చేసి దాడుల గురించి తెలియజేశారు. ఇది తీవ్ర ఆందోళన కలిగించే క్షణం. ఆ సమయంలో మా వైమానిక దళం స్థానిక సాంకేతిక పరిజ్ఞానం, చైనీస్ యుద్ధ విమానాలను వినియోగించిందని షరీఫ్ చెప్పారు. కాగా, బిజెపి జాతీయ ఐటీ- విభాగం చీఫ్ అమిత్ మాల్వియా.. పాక్ ప్రధాని మాట్లాడిన వీడియో ఎక్స్ లో పోస్ట్ చేస్తూ.. ఇది ఆపరేషన్ సిందూర్.. ధైర్యం, సామర్థ్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు. సిందూర్‌తో ఉగ్రవాదుల్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు భారత్ గట్టిగా బుద్ధి చెప్పిన విషయం తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడికి 'ఆపరేషన్ సిందూర్' తో పాక్ పై భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుంది. ఆ దేశంలోని ఉగ్ర స్థావరాలు, వైమానిక స్థావరాలను ధ్వంసం చేసింది. భారత్ దాడితో తోకముడిచిన దాయాది.. చివరికి కాళ్లబేరానికి వచ్చింది. అయితే, ఇన్నాళ్లూ తమకు జరిగిన నష్టాన్ని కప్పిపుచ్చుకుంటూ వస్తోన్న పాక్.. తాజాగా దాన్ని అంగీకరించింది. తమ కీలక ఎయిర్‌బేస్‌లపై భారత్ వైమానికి దాడులు జరిపిందని ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్  మీడియా సాక్షిగా ఒప్పుకున్నారు.  మే 10 తెల్లవారుజామున ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా తమ కీలకమైన వైమానిక స్థావరాలపై భారతదేశం జరిపిన ఖచ్చితమైన దాడులను ధ్రువీకరించారు.

## వరి కొనుగోలు కేంద్రంలో తూకాల మోసం

- రెండు వెయింగ్ మెషిన్లు సీజ్

**సంగారెడ్డి మే17( వెలుతురు):** జిన్నారం మండలంలోని వరి కొనుగోలు కేంద్రాన్నితూనికలు, కొలతల శాఖ అధికారి  అనిల్ కుమార్ తనిఖీలు చేసారు. వడ్లు తూకం చేయగా 1క్వింటాల్ కి సుమారు రెండు కిలోల వడ్లు  తక్కువగా వస్తున్నాయని నిర్ధారించారు. ఐకెపి కొనుగోలు కేంద్రలా నిర్వాహకులపై కేసు నమోదు చేసారు. తూకంలోని అవకతవకలు పరిశీలించి రెండు తూకాలను (వేయింగ్ మిషన్స్) ను సీజ్ చేసారు.

తరువాత  జిన్నారం ఐకెపి కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న మోసలపై విషయం తెలుసుకొని డీఆర్డీఓ పీడీ జ్యోతి కుడా అకస్మాత్తుగా తనిఖీలు జరిపారు క్వింటాలకు 8 కిలోల దాన్యం అదనంగా వసూళ్లు చేస్తూ సరైన సమయానికి తూకం పెట్టడం లేదంటూ అధికారుల ముందు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఐకెపి కేంద్రంలో జరుగుతున్నా మోసలపై ఐకేపీ సిబ్బందిపై షొకాజ్ నోటుసులు జారీచేస్తూ,కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఆర్డీఓ పీడీ జ్యోతి అన్నారు.

# రక్తనిధి నిల్వలో నిర్లక్ష్యం తగదు

- ప్రోత్సాహంతో పాటు కేంద్రాలను పెంచాలి

**విజయవాడ,మే17( వెలుతురు):** సురక్షితమైన రక్తం అందుబాటులో ఉండేలా చూడడానికి, జిల్లాకొక ప్రభుత్వ రక్త నిధి కేంద్రం స్థాయి పెంచడం ద్వారా నాణ్యమైన సేవలందించాలని సిఫార్సు చేసినా ఫలితం లేకుండా పోయింది. ఇప్పటి వరకు జిల్లాలో అలాంటి రక్త నిధుల ఏర్పాటు అంతంతమాత్రంగానే ఉన్నాయి. రక్తం సేకరించిన తేదీ, దాతపేరు, చిరునామా, వయస్సు, బరువు, హిమోగ్లోబిన్ శాతం, రక్తం గ్రూపు మొదలైన అంశాలను సూచిస్తూ రక్తదాతల రిజిస్టర్‌ను రక్త నిధి కేంద్రాలు నిర్వహించాలి. ఆరోగ్యంగా ఉండి రక్తదానానికి ఒప్పుకున్న దాత నుంచి మాత్రమే రక్తం సేకరించినట్టు సంచులపై సూచికలు అతికించాలి. అంతేకాక నిర్ణీత ప్రమాణాలు లేని రక్త నిల్వలను నాశనం చేసేందుకు, రక్తమార్పిడి ద్వారా అంటురోగాలు ప్రబలకుండా చూసేందుకు ఇది దోహద పడుతుంది. దీనివల్ల రోగులకు అనుకూలంకాని రక్తం ఇచ్చే ప్రమాదం ఉండదు. జిల్లాలోని రక్త నిధి కేంద్రాలను కలుపుకుని రక్త నిధులన్నింటిలోనూ సేకరించిన రక్తపు యూనిట్లు-, నిర్ణీత గడువులోగా ఉపయోగించకపోవడం వల్ల పడేయాల్సి వస్తోందని ఆడిట్ అధ్యయనంలో తేలింది. రక్తానికి బదులు కచ్చితం గా అవసరమైన భాగాలను మాత్రమే ఉపయోగించడం వల్ల రక్తాన్ని సంపూర్ణంగా వినియోగించుకోవడం అవసరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ స్పష్టం చేసింది.

## శ్రీ వరిసాగుపై చైతన్యం రావాలి

- రైతులు అవగాహన పెంచుకోవాలి

**గుంటూరు,మే17( వెలుతురు):** శ్రీ వరిసాగు యాజమాన్య పద్ధతులపై రైతులుఅవగాహన పెంచుకోవాలని పలువురు వ్యవసాయ వేత్తలు తెలిపారు. శ్రీవరి సాగు నారు నాటడం, విత్తనాలు ఎద జల్లడం రెండు విధాలుగా చేసుకోవచ్చన్నారు. నీటి యాజమన్య పద్ధతులే ప్రధానం అన్నారు. తక్కువ నీటితో ఎక్కువ ప్రయోజనం శ్రీ వరిసాగు విధానంగా వివరించారు. నత్రజని చాలా తక్కువ మోతాదులో వాడాలని, సేంద్రియ ఎరువులనే వినియోగించాలన్నారు. డెల్టా ప్రాంతంలో నీటి ఎద్దడి తక్కువగా ఉన్నందున, తక్కువ నీటిని వినియోగిస్తూ ఎక్కువ విస్తీర్ణంలో శ్రీ వరిసాగు ద్వారా అధిక దిగుబడులు సాధించ వచ్చన్నారు. ఈతరహాలో బళ్ళారిలో ఎకరాకు 66బస్తాల దిగుబడి సాధించగా, దుగ్గిరాల మండలం చిలువూరులో 48బస్తాలు, బుర్రిపాలెం రైతు 44బస్తాలు దిగుబడులు సాధించినట్లు వివరించారు. రైతు ప్రయోజనాలకు అనుగుణంగా నూతన వ్యవసాయ పద్ధతుల పట్ల అవగాహన కార్యక్రమాల ఏర్పాటు చేయడం పట్ల, రైతులు నిర్వాహకులను అభినందించారు. నీటి యాజమాన్య పద్ధతులు, సేంద్రియ ఎరువుల వాడకం, వరినాటే సమయంలో మొక్కకు, మొక్కకు మధ్య నిర్దేశించిన దూరం అమలు చేయడం వంటి మెళకువలు పాటించడం ద్వారా శ్రీ వరిసాగులో అధిక దిగుబడులు సాధించొచ్చని వివరించారు. రైతు వ్యవసాయ ప్రయోజనాలకు అద్దంపడుతూ, శ్రీ వరిసాగుకు, ఎన్‌ఆర్‌ఐ పి-003-రవి రకం విత్తనం వినియోగించాలని, నేల చదునుగా ఉండాలన్నారు. పొలంలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. వరి నాట్ల విషయంలో ఒకమొక్క నాటాలని, మొక్కల మధ్య నిర్దేశించిన దూరం పాటించాలన్నారు.

# తంగడిపల్లిలో త్రాగునీటి తిప్పలు

- త్రాగునీటి సమస్య తీర్చాలని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం



**వెలుతురు న్యూస్ చౌటుప్పల్ మే 17 :**
మున్సిపల్ పరిధి తంగడపల్లిలో మంచినీటి సమస్యపై యువకులందరూ కలిసి శనివారం రోజు మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు, వారు ఈ నీటి సమస్యపై మాట్లాడుతూ 4, 5, 6, 15 ల వార్డులలో మంచినీరు సరఫరా చేయక 20 రోజులు గడిచిన పట్టించుకునేవారు లేరు, మున్సిపల్ అధికారులు ఎవరూ స్పందించడం లేదు, నీటి సమస్య తీర్చనట్లైతే ఇలాగే కొనసాగిస్తే భవిష్యత్తులో ఇట్టి విషయంపై ప్రజలందరూ పురపాలక సంఘ కార్యాలయానికి వచ్చి ధర్నాకు దిగడానికి సిద్ధంగా ఉన్నారని తెలుపుతూ, నీటి సమస్యను పట్టించుకోకుండా మున్సిపల్ ఇంటి, నీటి, పన్నుల రూపంలో బిల్లులు వసూలు చేస్తున్నారు అని ప్రజలందరూ బాధపడుతున్నందున ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని కమిషనర్ నీ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకులు గ్యార సుధాకర్, వివిధ పార్టీల యువకులు చీకూరి వెంకటేశం గౌడ్, సిలువేరు వెంకటేశం, రావుల ముత్యాలు, లింగస్వామి, పెద్దిగారి విగ్నేష్, సిలువేరు శ్రీకాంత్ కుమార్, దాసరి సాయి, తదితరులు పాల్గొన్నారు .

# చౌటుప్పల్ లో ప్రజా సమస్యలపై కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తీవ్ర ఆవేదన



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మే 17 :**
పట్టణ పరిధిలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి శనివారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీలో మధ్యలో ఆగిపోయిన రోడ్లు, డ్రైనేజీ పనులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు వరి కొనుగోలులో నిర్లక్ష్యం, ఇందిరమ్మ గృహాల్లో అవకతవకలు, రేషన్ కార్డుల్లో అవకతవకలు గురించి మండిపడ్డారు, సర్వీస్ రోడ్డు పనులు ఆపివేయడంతో చిన్న వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డ్రైనేజీలు పూర్తిగా ధ్వంసమై ప్రజలు కష్టపడుతున్నారని తెలిపారు. కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని, పోలీస్ శాఖలు పార్టీ కార్యాలయాల్లా మారిపోయాయని ఆరోపించారు. కార్యకర్తలు భయపడొద్దు నేనున్నా అంటూ పార్టీ శ్రేణులకు ధైర్యం, భరోసా ఇచ్చారు బీఆర్ఎస్ పార్టీ కోసం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికార పార్టీ అ ప్రజాస్వామిక విధానాల మీద పోరాడుతున్న పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా కాలుకు ముల్లు గుచ్చుకున్న తన నోటితోని ఆ ముల్లుని తీసివేసే విధంగా తాను కార్యకర్తలకు సేవ చేస్తానని వాళ్లని కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కంటి నిరంజన్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పెద్దిరెడ్డి బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ ముటుకులోజు దయాకరాచారి, బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట

- భూ సేకరణ పోరాట కేసు కొట్టివేత

**హైదరాబాద్,మే17( వెలుతురు):**
మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట దక్కింది. ఆయనపై నమోదైన కేసును కోర్టు కొట్టివేసింది.కాళేశ్వరం ప్రాజెక్టు భూ సేకరణ అంశంలో మంత్రి శ్రీధర్‌బాబుపై సహా 13 మందిపై నమోదైన కేసును నాంపల్లి కోర్టు కొట్టివేసింది. 2017లో శ్రీధర్‌బాబుతోపాటు– పలువురు కాంగ్రెస్ నేతలపై అప్పటి ప్రభుత్వం కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. కేసును కోర్టు కొట్టివేసిన అనంతరం శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడారు. భూములు కోల్పోతున్న రైతుల తరఫున పోరాడితే కేసులు పెట్టారని, చివరికి న్యాయమే గెలిచిందని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రజా విచారణ చేస్తున్న సందర్భంగా రైతుల హక్కులను కాపాడేందుకు వినతిపత్రాన్ని ఇవ్వాలని వెళ్లాము. అధికారం అండతో మాపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఎనిమిదేళ్లపాటు ఈ కేసు నడిచింది. తాజాగా న్యాయస్థానం కొట్టివేసింది. ఇది ప్రజా విజయం. రైతుల విజయం. పేదరైతు ఘోషను న్యాయస్థానం విన్నది. అధికారం ఉందని నాడు కేసులు పెట్టారు. పోలీసులను అడ్డగోలుగా వినియోగించు కున్నారు. కానీ, ఇవాళ ప్రజాస్వామ్యం ఉంది. చట్టాలను నమ్ముతూ మేం ముందుకు వెళ్తున్నాం. మాకు అధికారం ఉందని ఎక్కడా దుర్వినియోగం చేయడం లేదు. భారాస ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూడా నిలవలేదు. దానిపైనా విచారణ జరుగుతోంది. తప్పు చేసిన వాళ్లు కచ్చితంగా శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు.


# మురికి వాడల మారిన ఫతేపూర్ ఎస్సీ వాడ

- కొత్త పని కోసం పాత మురికి నీరు పోయే దారి మూసివేత
- కనిపించని ఏ ఈ, ఇంజనీర్ల పర్యవేక్షణ
- సీసీ రోడ్లపై మురికి నీరు నిలువ



**శంకరపల్లి వెలుతురు మే17**
శంకర్పల్లి మున్సిపల్ లోని ఎనిమిదవ వార్డ్ పత్తేపురం నందు నూతనంగా చేపట్టిన ఓపెన్ డ్రైనేజ్ కాలువ వలన పాత అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ యొక్క మురికి నీరు పోయే దారిని మూసి దానిపై కొత్తగా నిర్మించిన ఓపెన్ డ్రైనేజ్ వ్యవస్థ వలన మురికి నీరు ఎక్కడ పోకుండా అండర్ డ్రైనేజ్ మాన్యువల్ లో నుండి మురికి నీరు బయటికి రావడం వలన అక్కడ కొత్తగా నిర్మించిన ఓపెన్ డ్రైనేజ్ కాలువ గోడలకు ఆనుకొని, సీసీ రోడ్లపై నీరు మొత్తం నిలువ ఉండడం వలన ఇండ్లకు పోవడానికి దారి లేక, ఇంట్లోకి వెళ్లడం నరకంగా మారింది. ఇక్కడ కొత్తగా నిర్మించిన ఓపెన్ డ్రైనేజీ వ్యవస్థకి ఇరువైపులా మట్టి కూడా పోయలేక విడిచి పెట్టడం ద్వారా కొన్ని మురికి పాములు వచ్చి చేరుతున్నాయి, దీని వలన ఇంట్లోకి వెళ్లే పరిస్థితి లేదు దారి లేక గత ఐదు రోజుల క్రితం రాత్రి సమయంలో సుదర్శన్ విద్యార్థి ఇంట్లోకి వెళ్ళేటప్పుడు చూసుకోకుండా మురికిపామును తొక్కి మూడు రోజులు సంగారెడ్డి గవర్నమెంట్ హాస్పిటల్ ఉండి వచ్చినాడు. ఇంట్లోని గోడలకు నీటి పదను రావడం వలన మురికి నీరు ఇంట్లోకి, రావడం గోడలకు నాచు పట్టడం, సీసీ రోడ్డుపై నాచుపట్టడం, మిషన్ భగీరత, నీరు కూడా లీకేజ్ అవడం ఆ నీరు ఎక్కడ పోవడానికి దారి లేక అక్కడనే నిల్వ ఉండడం వల్లన మురికి నీరుకి మిషన్ భగీరథ తోడవడంతో నీరు ఎటు వెళ్లడం లేదు ఆ పైపులైన్ యొక్క లీకేజ్ ని మూసిన ఈ పరిస్థితి తగ్గేది కానీ ఇక్కడ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పటికైనా అధికారులు కాంట్రాక్టర్ల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేస్తే బావుంటుందని ఇక్కడ ప్రజలు అంటున్నారు. శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని ఫతేపురం వార్డులో గల నూతనంగా చేపట్టిన ఓపెన్ డ్రైనేజ్ వ్యవస్థ వలన కలిగిన నష్టాల గురించి ముందుగానే హెచ్చరించిన కాంట్రాక్టర్, మున్సిపల్ అధికారులు నిర్లక్ష్య వలన ఇలా జరిగిందని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పిచరి యాదవ రెడ్డి అన్నారు.





# దాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, లారీల కొరతను నివారించి కొనుగోలును పూర్తి చేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి
- సిరిపురం దాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 17**
దాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, లారీల కొరతను నివారించి కొనుగోలును వేగవంతం చేసి పూర్తి చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. సిరిపురం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి అనంతరం రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకొని మాట్లాడుతూ సిరిపురం కొనుగోలు కేంద్రంలో గన్నీ బ్యాగుల కొరతతో రెండు రోజులు కాంటాలు ఆగాయని దీని మూలంగా హమాలీలు కూడా పని దొరకక ఖాళీగా ఉండాల్సివాస్తుందని అన్నారు. 10వేల గన్నీ బ్యాగులు కావాలంటే కేవలం 5వేల బ్యాగులు మాత్రమే పంపుతున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం పోసి రెండు నెలలు కావస్తున్నా ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో పట్టాల కిరాయి పెరిగి, వర్షాలకు దాన్యం నానీ రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. కొనుగోలు కేంద్రానికి ఒకే లారీ రావడంతో కొనుగోలు ఆలస్యమవుతుందని అదనంగా లారీ పంపి మార్కెట్ అయిపోయిన దగ్గర హమాలీలనుదాన్యం నిల్వ ఉన్న దగ్గర ఉపయోగించుకోవాలని నిర్వాహకులను కోరారు. లోడ్ చేసిన లారీని 12గంటల్లో అన్లోడ్ చేసి కాంటా పడిన రైతులకు 48 గంటల్లో ఖాతాల్లో డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు.వాతావరణం మార్పులను దృష్టిలో పెట్టుకొని వెంటనే పై అధికారులు దృష్టిలో పెట్టుకొని కొనుగోలును వేగవంతం చేసి,పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి.మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్,రైతు సంఘం నాయకులు అంబటి సురేందర్ రెడ్డి, దోమలపల్లి నర్సింహా, దాడి మల్లారెడ్డి, కునూరు గణేష్, బైరెడ్డి మల్లారెడ్డి, అంబటి యాదిరెడ్డి, మార్త భూపాల్, రైతు ఎగ్గే మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే హమాలీల సమస్యలు పరిష్కరించాలని దక్షిణమధ్య రైల్వే జిఎం కు కొలగని శ్రీనివాస్ వినతి...



**కరీంనగర్ వెలుతురు మే 17:**
కేంద్ర ప్రభుత్వం అమృత భారత స్టేషన్లో భాగంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ లో 26 కోట్ల 60 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి , రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తయిన సందర్భంగా, ఈనెల 22వ తేదీన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా న్యూఢిల్లీ నుండి రైల్వే స్టేషన్ ప్రారంభిస్తున్న నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ శనివారం రోజున కరీంనగర్ రైల్వే స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపిమాజీ కార్పొరేటర్ కో లగని శ్రీనివాస్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ నుమర్యాదపూర్వకంగా కలిసి, పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ప్రధానంగా రైల్వే హమాలి కార్మిక సంఘం సభ్యుల సమస్యలను జిఎం దృష్టికి కోలగని శ్రీనివాస్ తీసుకువెళ్లారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తిస్థాయిలో పూర్తయ్యాయని, ఈనెల 22న ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రారంభించే అమృత్ భారత రైల్వే స్టేషన్ లలో కరీంనగర్ రైల్వే స్టేషన్ ను కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ప్రారంభిస్తారని తెలిపారు. రైల్వే జీఎం దృష్టికి తీసుకు వెళ్లిన సమస్యలపై సానుకూలంగా స్పందించారని, పరిష్కరించడానికి తగిన కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కోలగని శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్ వద్ద డ్రైనేజీ సమస్య పరిష్కారం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కోసం చొరవ తీసుకొని , రెండు కోట్ల నిధులు మంజూరు చేయించి నూతన డ్రైనేజీ నిర్మాణం చేపట్టినందుకు, 35 ఏళ్లుగా పరిష్కారం కానీ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టిన కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కి తీగలగుట్టపల్లి డివిజన్ పక్షాన, చంద్రపూర్ కాలనీ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

## పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 17**
మండలం లక్ష్మాపురం గ్రామం చెందిన మంగళ పల్లి వెంకట నర్సిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను,పరామర్శించారు. నార్కెట్‌పల్లి మండలం ఏపి లింగోటం గ్రామానికి చెందిన గడ్డం పశుపతి అనారోగ్యంతో, బాధపడుతు ఆసుపత్రిలో చికిత్స పొందుతుఉండగా వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# తెలంగాణ ఉద్యమ కళాకారులను ఆదుకోవాలి

- జాజుల లింగంగౌడ్



**యాదగిరిగుట్ట వెలుతురు మే 17:**
యాదగిరిగుట్ట లోని లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్లో జరిగిన తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొని ప్రజా యుద్ధనౌక గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తమ ఆటపాటలతో ప్రజలను చైతన్యపరిచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో క్రియాశీలకమైన పాత్ర పోషించిన కళాకారులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి కళామండలి రాష్ట్ర అధ్యక్షులు రామలింగం నకిరేకంటి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు


- కరీంనగర్ వేదికగా కెసిఆర్ ఉద్యమ పిలుపు
- అదో చారిత్రక సన్నివేశమన్న కెటిఆర్

**హైదరాబాద్,మే17( వెలుతురు):**
దశాబ్దాలపాటు– దగాపడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా ప్రత్యేక రాష్ట్ర సాధనకు పునాది వేసిన తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు. కరీంనగర్ వేదికగా ఉద్యమ రథసారథి కేసీఆర్ ఆనాడు పూరించిన సమరశంఖం ఢిల్లీ వరకూ ప్రతిధ్వనించిన అపూర్వ సందర్భమది అని పేర్కొన్నారు. తెలంగాణ నలువైపుల నుంచి లక్షలాదిగా తరలివచ్చిన ఆ జనప్రవాహం.. ఓ సముద్రాన్నే తలపించిన చారిత్రక సన్నివేశమది. తెలంగాణ వచ్చేదా సచ్చేదా అని ఎంతో మంది అడుగడుగునా అవమానించినా, రకరకాలుగా అవహేళన చేసినా వెన్నుచూపని ఆ ధీరోదాత్తుడి సంకల్పం ప్రపంచ ఉద్యమాల చరిత్రలోనే ఓ చెరగని సంతకం. ఒక అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ, ఒక్కరితో మొదలైన ఆనాటి ప్రయాణం అనుకున్న గమ్యాన్ని ముద్దాడటమే ఒక చారిత్రక విజయమైతే.. ఇక ఉద్యమ నాయకుడే ఉత్తమ పాలకుడై, సాధించిన తెలంగాణను పదేళ్లలోనే దేశానికే దారిచూపి దీపస్తంభంలా తీర్చిదిద్దిన ఆ దార్శనికత.. ప్రతి తెలంగాణ బిడ్డకు ఎప్పటికీ గర్వకారణం అని కేటీ–ఆర్ పేర్కొన్నారు. జై తెలంగాణ.. జై కేసీఆర్ అని కేటీఆర్ వివరించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్లమల్ల ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలి

## నాగర్ కర్నూల్ జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు

**వెలుతురు న్యూస్, అమ్రాబాద్ :**
అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో ఇందిరా సౌర గిరి జల వికాస పథకం ప్రారంభించడానికి విచ్చేయుచున్న గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి ఉమ్మడి అమ్రాబాద్ మండల భారతీయ జనతా పార్టీ ఈ ప్రాంత గిరిజనుల తరఫున స్వాగతం తెలుపుతున్నామని నాగర్ కర్నూల్ జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు అన్నారు.కానీ గత ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలు తుంగలో తొక్కారు.ప్రస్తుతం ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిటువంటి హామీలు ఒక్కటంటే ఒకటి నెరవేరడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమ్రాబాద్ మండలానికి సాగునీరు కోసం ఈ ప్రాంత ప్రజలు పూర్వం నుండి ఇప్పటివరకు రైతులకు ఎదురుచూపు తప్పడం లేదు.గత ప్రభుత్వ%శీ% చెన్నకేశవ ప్రాజెక్టు తెస్తామని నామకరణం చేసి సర్వేలు చేసి అతి త్వరలో నీళ్లు తీసుకొని వస్తామని పూల వర్షం కురిపించుకున్నారు తప్ప ఈ ప్రాంత రైతుల కు నీళ్లు తేకుండా వారి కళ్ళల్లో కన్నీళ్లే మిగిల్చారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరమున్నర అవుతున్న చెన్నకేశవ ప్రాజెక్టుపై ఎలాంటి స్పందన లేదు. దినిపై తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాచారం వేదికగా స్పందించాలి. ఉమ్మడి అమ్రాబాద్ మండలంలొ ఏకైక కోర్టు ఆర్డిఓ కోర్టు మాత్రమే ఉన్నది.ఈ ఏజెన్సీ కోర్టు వల్ల ఈ ప్రాంత ప్రజలకు రైతులకు తీరని



అన్యాయం జరుగుతున్నది. ఈ ప్రాంతంలో భూ తగాదాలు వస్తే ఇరు వర్గాలు తగాదాలతో చనిపోయేంతవరకు కూడా సమస్య పరిష్కారం కానీ దుస్థితి ఏర్పడింది. కాబట్టి ఆర్డిఓ కోర్టును వెంటనే సివిల్ కోర్టుకు బదిలీ చేసి ప్రత్యేకమైన జడ్జిని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వము నల్లమల్ల ప్రాంతంలో ఏకలవ్య విద్యాలయాని ఏర్పాటు చేయుటకు సుముఖతతొ ఉన్నది.స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మాచార%శీ% గ్రామంలో 32 ఎకరాల స్థల సేకరణ చేసి కేంద్రానికి పంపించి ఏకలవ్య విద్యాలయ స్కూలు ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వము మన నల్లమల ప్రాంతంలో ఏకలవ్య స్కూలు, ఏర్పాటు చేయడానికి సిద్దంగా ఉన్నది. దీనివలన ఈ ప్రాంతంలో గిరిజన బిడ్డలు బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ కూడా ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంది. అదేవిధంగా పాలిటెక్నిక్ కాలేజీ కూడా ఏర్పాటు చేయడానికి శ్రద్ధ తీసుకోవాలని కోరారు. అమ్రాబాద్ మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టాలని అన్నారు.శంకుస్థాపన చేసి నెలలు కావస్తున్న ఒక తట్టెడు మట్టి తీయలేదు పోయలేదు దీనివలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేకమైన చొరవ తీసుకొని పనులు ప్రారంభించాలని వారు తెలిపారు. ఈ నల్లమల్ల అటవీప్రాంతం పరిశ్రమలకు నిలయం. ఈ ప్రాంతానికి అవసరమయ్యే పరిశ్రమల ను ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు కోరారు. మద్దిమడుగు కృష్ణానది తీరాన తీగల వంతెన కోసం రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే దాన్ని కూడా మన ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. మద్దిమడుగు నుండి మున్ననూరు వరకు నాలుగో వరుసల రోడ్డును వేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ను కోరుచున్నామన్నారు. రైతుబంధు నాలుగు ఎకరాల వారికి మాత్రమే వేశారు మిగతా వారికి కూడా రైతుబంధు వేయాలని డిమాండ్ చేశారు. నల్లమల్ల తూర్పు పొడ జాతి ఆవులను తెలంగాణ అంబాసిడర్ గా మాచారం వేదికగా ప్రకటించాలని మనవి చేశారు. తూర్పు పొడ జాతి ఆవులు వృద్ధి చెందేలా ఈ ప్రాంతంలోనే బ్రీడింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చి సంవత్సరము నర అవుతున్న నూతన పింఛన్లను మంజూరు చేయడం లేదని కొత్త పింఛన్లను ఇస్తారా ఇవ్వరా స్పష్టం చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షులు గోలి రాజు, పదర మండల అధ్యక్షులు నీలం రవి, నోముల శంకర్ గౌడ్ బట్టి పరమేష్ రాము యాదవ్ బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మే 19న ఇందిర సౌరగిరి జల వికాస పథకాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- సీఎం పర్యటన కు ముందస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన,
- ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

**వెలుతురు న్యూస్ అమ్రాబాద్ :**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిపుత్రుల సంక్షేమం కోసం ప్రారంభించనున్న ఇందిర సౌరగిరి జల వికాస పథకం యొక్క ఏర్పాట్లను అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, జిల్లా అటవీ అధికారి రోహిత్ గోపిడి లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పర్యవేక్షించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని అమ్రాబాద్ మండలం, మాచారం గ్రామంలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించనున్న ఇందిరా సీఎం రేవంత్ రెడ్డి, మే 19 న ఇందిర సౌరగిరి జల వికాస పథకాన్ని ప్రారంభిస్తున్నారని,



సీఎం ఎలిపాడు స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా అధికారు



సీఎం సభా కార్యక్రమాలను జిల్లా అధికారులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, జిల్లా అటవీ అధికారి రోహిత్ గోపిడి లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, బహిరంగ సభ, ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాట్లు, ఇందిర సౌరగిరి జల వికాస పథకం లబ్ధిదారులైన రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం ఏర్పాట్లను, హెలిపాడు నిర్మాణ పనులను, మీడియా పాయింట్ ఏర్పాట్లు, బారీ కెడింగ్, బందోబస్తు వంటి అంశాలను పరిశీలించారు. మాచారం గ్రామం నుండి ఇందిరా సౌర గిరి జల వికాస పథకాన్ని ప్రారంభించే స్థలం వరకు గల రహదారి, బారీ కెడింగ్ పనులను, పైలెట్ ప్రాజెక్టు యొక్క పైలాన్ నిర్మాణ పనులను సంబంధిత శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అత్యంత పకడ్బందీగా బందోబస్తును నిర్వహించాలని, ఏర్పాట్లలో ఎక్కడ లోటు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గిరిజనుల జీవితాల్లో ఆనందం నింపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసి గిరిజనుల కుటుంబాలలో ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు అనేక పథకాలను అత్యంత పారదర్శకంగా అమలు చేస్తోందని గిరిజనుల సామాజిక, ఆర్థిక స్థితిని మెరుగుపరచేందుకు రైతులకోసం భూసంవృద్ధి, ఉద్యానవన అభివృద్ధి, సాగునీటి సదుపాయాలు, సాగులో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టడం వంటి కార్యక్రమాలు వేగంగా అమలు చేస్తున్నామన్నారు. ఇందిర సౌరగిరి జల వికాస పథకం లో భాగంగా ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూములను లబ్ధిదారులకు మంజూరు చేయడం, ఆ భూముల్లో వాణిజ్య పంటలుగా పండే పండ్ల మొక్కలు నాటడం, డ్రిప్, స్ప్రింక్లర్ వ్యవస్థల ఏర్పాటు వంటివి అమలు అవుతున్నాయని ఆయన తెలిపారు. ఈ చర్యల ద్వారా గిరిజన రైతులకు స్థిరమైన ఆదాయం లభించే అవకాశం ఉండటంతో పాటు, వ్యవసాయ రంగంలో వారి జీవన ప్రమాణాలు ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతోనే ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని తీసుకురావడం జరుగుతుందని తెలిపారు . మాచారం గ్రామంలోని 50 ఎకరాల విస్తీర్ణంలోగల ఆర్ఓఎఫ్ఆర్ భూములు 27 మంది లబ్ధిదారులకు వాణిజ్య పంటలైన పండ్ల మొక్కలు అవగాడో, మామిడి, నిమ్మ, దానిమ్మ, బత్తాయి, వెదురు మొక్కలను ఉద్యానవన శాఖ నిబంధనల మేరకు నాటడం పూర్తి అయ్యిందని, దానికి అనుబంధ పనులైన డ్రిప్పు పైపులు అమర్చుడం, స్పింకర్ల్ ఏర్పాటు తదితర పనులన్నీ పూర్తి చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సభా కార్యక్రమాలను వెల్లడిస్తున్న జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్



# ముంబైలో ఇద్దరు ఐసిస్ ఉగ్రవాదుల పట్టివేత

- ఛత్రపతి విమానాశ్రయంలో పట్టుకున్న ఎన్ఐ
- కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవేట

**ముంబై,మే17( వెలుతురు):**

పహల్గాం ఘటన నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట కొనసాగుతోంది.తాజాగా ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇద్దరు ఐసిస్ అనుమానిత ఉగ్రవాదులను జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు అరెస్ట్ చేశారు. ఇండోనేషియాలోని జకార్తా నుంచి భారత్‌కు వచ్చిన ఐసిస్ సభ్యులు అబ్దుల్లా ఫయాజ్ షేక్ అలియాస్ డైపర్‌వాలా, తల్హా ఖాన్‌లను అరెస్టు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి విమానాశ్రయంలోని టెర్మినల్ 2 వద్ద వీరు అనుమానాస్పదంగా తచ్చాడుతుండడంతో ఇమిగ్రేషన్ బ్యూరో అధికారులు అడ్డుకున్నారు. ఐసిస్ స్లీపర్ సెల్ విభాగంతో వీరికి సంబంధాలు ఉన్నట్లు– గుర్తించామన్నారు. తదుపరి చట్టపరమైన చర్యల కోసం ఇద్దరు నిందితులను ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరచనున్నారు. 2023లో మహారాష్ట్రలోని పుణేలో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైసెస్ (ఐఈడీలు) తయారీ, పరీక్షలకు సంబంధించిన కేసులో స్థానిక పోలీసులు ఇప్పటికే వీరిని గాలిస్తున్నట్లు సమాచారం. అప్పట్లో వీరు భారత్‌లో ఉన్న స్లీపర్ సెల్స్‌తో దేశంలో ఉగ్ర కుట్రలకు ప్రణాళికలు రచించినట్లు వెల్లడించారు. అదే ప్రదేశంలో స్లీపర్ సెల్స్‌కు బాంబు తయారీ శిక్షణ వర్క్‌షాప్‌ను నిర్వహించారని అధికారులు తెలిపారు. వారిని పట్టుకోవడానికి సమాచారం ఇచ్చిన వారికి ఒక్కొక్కరికి రూ.3 లక్షల నగదు బహుమతిని కూడా ప్రకటించినట్లు– తెలుస్తోంది. గత రెండేళ్లుగా పరారీలో ఉన్న వీరు భారత్–పాక్ ఉద్రిక్తతల సమయంలో ముంబయికి రావడానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్ఐఏ అధికారులు పేర్కొన్నారు. వీరితో కలిపి ఇప్పటివరకు 10మంది ఐసిస్ సభ్యులను అదుపులోకి తీసుకున్నట్లు– తెలిపారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించాలనే భారత ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చడం కోసం ఎన్ఐఏ తీవ్రంగా ప్రయత్నిస్తోందని అధికారులు పేర్కొన్నారు. భారత్‌లో ఐసిస్ కార్యకలాపాలను నిర్వీర్యం చేయడానికి ఏజెన్సీ చేస్తున్న ప్రయత్నాలలో ఈ అరెస్టులు ఒక ప్రధాన ముందడుగని తెలిపారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడి ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఎన్ఐఏ బృందాలు ఉగ్రవాదుల జాడ కోసం జమ్మూకశ్మీర్ అంతటా జల్లెడ పడుతున్నాయి. శనివారం స్థానిక అధికారులతో కలిసి ఉత్తరకశ్మీర్‌లోని కుప్వారా, శ్రీనగర్, గండర్‌బాల్, బారాముల్లా సహా 10 ప్రదేశాల్లో సోదాలు చేపట్టినట్లు– అధికారులు పేర్కొన్నారు. మరోవైపు పంజాబ్‌లోని బబ్బర్ ఖల్సా ఉగ్రవాద సంస్థకు చెందిన 15 ప్రదేశాలపై ఎన్ఐఏ బృందాలు దాడులు చేశాయి.



# త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

- మెట్రో ఛార్జీల పెంపును పరిశీలిస్తాం
- హైదరాబాద్ అభివృద్ధిపై సమీక్షించిన మంత్రి పొన్నం

**హైదరాబాద్,మే17( వెలుతురు):**

తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు త్వరలో పంపిణీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అలాగే, మెట్రో టికెట్ ధరల పెంపుపై కూడా తన దృష్టికి వచ్చిందని అన్నారు. వయబుల్ కాని కారణంగా మెట్రో ఛార్జీలు పెంచినట్లుగా వారు చెబుతున్నారు.. దానిపై ప్రభుత్వం సమీక్ష చేస్తుంది.. హైదరాబాద్ ఇంఛార్జ్ మంత్రిగా తాను కూడా ఛార్జీలు తగ్గించమని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేస్తాను అని వెల్లడించారు. నగర అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన జీహెచ్ఎంసీ సమీక్ష సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధి పనులపై చర్చించాం అని తెలిపారు. ప్రాజెక్టులను వేగంగా ముందుకు తీసుకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించాను.. వర్షాకాలంలో వచ్చే సమస్యలను తగ్గించేలా క్షేత్ర స్థాయిలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించాం.. ఇక, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేస్తాం.. స్ట్రీట్ లైట్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించాం.. అలాగే, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు ఇప్పటి వరకు ఇంటిని ఆక్యూపై చేసుకొని వారి విషయంలో ఏం చేయాలనే అంశంలో ఆలోచిస్తున్నామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలో కొత్త టెక్నాలజీ అనుసంధానం చేస్తూ కోటి రేషన్ కార్డులన్నింటిని ఎటిఎం తరహా స్మార్ట్(చిప్) కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలన్న ప్రభుత్వ సంకల్పం మరింత జాప్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేసే చర్యల్లో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై గత కొన్ని నెలలుగా ఎంతో కసరత్తు చేసింది. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పలు రాష్ట్రాల్లో అమలు అవుతున్న తీరుతెన్నులను పరిశీలించింది. దాంతో వాటి కన్నా తెలంగాణ రాష్ట్రంలోనే మెరుగైన పరిస్థితులు ఉన్నాయన్న అభిప్రాయానికి వచ్చారు. దాంతో పటిష్టమైన నిబంధనలతో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల తయారీ ఏజెన్సీల ఖరారుకు ప్రభుత్వం –టెండర్లను పిలిచింది. పౌరసరఫరాల శాఖ ఇచ్చిన టెండర్ లో స్మార్ట్ కార్డు క్వాలిటీ నిబంధనలు నిర్దేశిరచారు. అంతే కాకుండా ప్రభుత్వ పర్యవేక్షణకు వీలుగా –టె–ండర్‌లో పాల్గొనే సంస్థలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన కార్యాలయం లేదా బ్రాంచ్ ఉండాలన్న నిబంధనను ప్రభుత్వం విధించింది. గతంలో అనుభవాలను దృష్టిలో పెట్టు–కుని ఏదైన న్యాయపరమైన వివాదాలకు తలెత్తినప్పుడు సదరు ఏజెన్సీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం స్పష్టంగా ఆ నిబంధనను పెట్టింది. రాష్ట్రంలో ప్రస్తుతం రేషన్ కార్డులు 90.42 లక్షలు ఉన్నాయి. వీటి ద్వారా 285.98 లక్షల మంది లబ్ధిపొందుతున్నారు. ఇంకా అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగా ఉండడంతో పేదలు కొత్త రేషన్ కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ విధంగా ప్రజా పాలన కార్యక్రమంలో, మీ సేవ కేంద్రాల వద్ద కొత్త రేషన్ కార్డుల కోసం ఎక్కువ సంఖ్యలో ధరఖాస్తులు అందుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15లక్షల మేరకు కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన పేదలు ధరఖాస్తులు చేసుకున్నారు. వారంతా ప్రజాపాలన గ్రామసభలలో, మీ సేవ కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకున్నారు. ప్రజాపాలన గ్రామసభల్లో 19,34,464 ధరఖాస్తులు అందాయి. వాటిలో 1,97.450 ధరఖాస్తులను అధికారులు పరిశీలించారు. ఇంకా 17,37,014 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి. రాష్ట్రంలోని మీ సేవ కేంద్రాల్లో 12,56,719 ధరఖాస్తులు రేషన్ కార్డుల కోసం వచ్చాయి. వాటిల్లో 7,71,053 ధరఖాస్తులను పరిశీలించారు. ఇంకా 4,85,666 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి.



## ఇందిరా సౌర గిరి జల వికాస పథకంతో ఆదివాసి గిరిజనుల పోడు,బీడు భూములకు మహర్దశ



**వెలుతురు న్యూస్, అమ్రాబాద్ :**

గత ప్రభుత్వం ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి వ్యతిరేకంగా పనిచేసిందని జిల్లా చెంచు సేవా సంఘం అధ్యక్షులు దాసరి నాగయ్య అన్నారు.నేడు ప్రజా పాలనా ప్రభుత్వం అదే ఆదివాసి చెంచు గిరిజనుల ఆర్ ఓ ఎఫ్ ఆర్ ,పోడు భూములకు పట్టాలు ఇచ్చి, అందులోనే బోర్లు వేసి, వాళ్ళను ఆదుకొనే ప్రయత్నం చేస్తున్నది. ఇవే కాకుండా... చెంచులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది.గత ప్రభుత్వంలో ఐటీడీఏ లను ఏమి పట్టించుకోని ఆనాటి ప్రభుత్వం... నేడు ఐటీడీఏ ల ద్వారా గిరిజనులను అన్ని రకాలుగా ఆదుకోవాలని ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించి గిరిజనులకు ఎప్పటికైనా అన్ని రకాలుగా ఆదుకునేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమే తప్పా... ఎవ్వరు కాదు అని ఆయన అన్నారు.గత ప్రభుత్వం వాళ్లు చెయ్యలేదు... చేసే వారిని చేయనివ్వరు ఇదేమి అక్కసో.. ఇదేం ఇడుపో. మాకు తెలవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చెంచు సేవా సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి రాజేంద్రప్రసాద్ మాజీ తాజా ఎంపీటీసీ దాసరి శ్రీనివాసులు జిల్లా చెంచు సేవా సంఘం, నాయకులు ప్రవీణ్ కుమార్ చిగుర్ల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాక్‌కు గూఢచర్య సేవలు

- యూట్యూబర్ సహా ఆరుగురి అరెస్ట్




**న్యూఢిల్లీ,మే17( వెలుతురు):**

ఇంటిదొంగలు పట్టుబడ్డారు. గూఢచర్యం కేసులో యూట్యూబర్ అరెస్ట్ అయ్యారు. పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తూ.. భారత్ కు చెందిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలపై హరియాణాలో ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారిలో ఒక మహిళా యూట్యూబర్ కూడా ఉన్నారని శనివారం వెల్లడించారు. వీరంతా పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐకు చెందినవారితో తరచూ సంప్రదింపులు జరుపుతున్నారని, శత్రుదేశానికి సున్నితమైన సమాచారం చేరవేస్తున్నారని తెలిపారు. ఆ ఆరుగురిని హరియాణాలోని వివిధ ప్రాంతాల నుంచి అదుపులోకి తీసుకున్నారు. హిస్సార్ ప్రాంతం నుంచి అరెస్టయిన మహిళా యూట్యూబర్ పేరు జ్యోతి మల్హోత్రా అని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం న్యాయస్థానం ఆమెకు ఐదురోజుల పోలీసు రిమాండ్ విధించింది. ఆమె ఒక ట్రావెల్ బ్లాగర్, యూట్యూబర్. ఆమె పాక్‌లో పలుమార్లు పర్యటించారు. వాట్సాప్, –టె–లిగ్రామ్, స్నాప్‌చాట్ వంటి మెసేజింగ్ ఎ÷–లాట్‌ఫామ్స్‌లో పాక్ వ్యక్తులతో దేశ భద్రతకు ముప్పు తెచ్చే సమాచారాన్ని చేరవేసిందని అధికారులు ఆరోపించారు. 2023లో పాక్‌కు వెళ్లిన బృందంలో తనను కూడా ఎంపిక చేశారని, అప్పుడు అహ్సాన్ ఉర్ రహీమ్ అలియాస్ డానిష్‌ను కలిశానని విచారణలో అంగీకరించినట్లు– చెప్పారు. భారత్‌కు వచ్చిన తర్వాత అతడితో సంప్రదింపులు కొనసాగించింది. అహ్సాన్ సూచన మేరకు ఆమె.. అలీ అహ్సాన్ అనే వ్యక్తిని కలుసుకుంది. పాక్ నిఘా, రక్షణ విభాగాలకు చెందిన వ్యక్తులను ఆమెకు అతడు పరిచయం చేశాడని సమాచారం. ఎవరి కంటాపడకుండా ఉండేందుకు తన పాకిస్థానీ కాంటాక్ట్‌ల వివరాలను ఇతర పేర్లతో సేవ్ చేశానని ఆమె అంగీకరించినట్లు– తెలుస్తోంది. ఆమె నిరంతర సంబంధాలు అఫీషియల్ సీక్రెట్స్ యాక్ట్ ఉల్లంఘన కిందికే వస్తుందని పోలీసులు వెల్లడించారు. ఆమె పంపిన సమాచారం, ఇతరుల ప్రమేయం గురించి అధికారులు ఆరా తీస్తున్నారు.కాగా.. అరెస్టయిన వారిలో పటియాలలోని ఖల్సా కళాశాలలో చదువుతోన్న దేవేంద్ర సింగ్ ధిల్లాన్ కూడా ఉన్నాడు. మే 12న తన ఫేస్‌బుక్ ఖాతాలో గన్, పిస్టోల్ చిత్రాలను పోస్టు చేశాడు. దీంతో పోలీసులు అతడిని అరెస్టు చేశారు. అతడిని విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. గతేడాది నవంబరులో కర్తార్‌పూర్ కారిడార్ ద్వారా పాక్ (శీషశ)కు వెళ్లి అక్కడి ఇంటర్ సర్వీసెస్ ఇం–టె–లిజెన్స్ ఏజెన్సీ అధికారులతో భారత్‌కు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నట్లు– అంగీకరించాడు. అందుకు పాక్ అధికారులు పెద్దమొత్తంలో డబ్బు ముట్టజెప్పినట్లు– తెలిపాడు. పటియాలా మిలిటరీ కంటోన్మెంట్‌కు సంబంధించిన చిత్రాలను సైతం అతడు పాక్ అధికారులకు అందించాడని తెలుస్తోంది.

# ఢిల్లీలో ఈదురుగాలులతో భారీ వర్షం

- అనేక ప్రాంతాల్లో కూలిన చెట్లు
- గోడకూలి ముగ్గురు కూలీలు మృతి

**న్యూఢిల్లీ,మే17( వెలుతురు):**

ఢిల్లీలో శనివారం బలమైన గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. నగర వాసులు వేడి నుంచి కొంత ఉపశమనం పొందారు. అయితే.. వర్షం, బలమైన గాలుల కారణంగా నష్టం జరిగింది. అనేక ప్రాంతాల్లో చెట్లు నేలకొరిగాయి. నబీ రీం ప్రాంతంలోని అర్కాన్షా రోడ్డు వద్ద నిర్మాణంలో ఉన్న ఇంటి గోడ కూలిపోయింది. ఈ ప్రమాదంలో ముగ్గురు కూలీలు మృతి చెందగా, ముగ్గురు గాయపడ్డారు. ఈ ప్రదేశం నుంచి అందరినీ ఖాళీ చేయించారు. గాయపడిన వారిని చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్చారు. ఢిల్లీ పోలీసులు, అగ్నిమాపక దళం బృందాలు సంఘటనా స్థలంలో సహాయ చర్యలలో నిమగ్నమయ్యాయి. ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే ఇమ్రాన్ హుస్సేన్ ప్రమాదం గురించి సమాచారాన్ని పంచుకున్నారు. మృతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మృతుల్లో ఇద్దరు బీహార్, ఒకరు ఉత్తరప్రదేశ్‌కు చెందినవారున్నారు. బీహార్‌లోని ముంగేర్‌కు చెందిన 65 ఏళ్ల ప్రభు, ముంగేర్‌కు చెందిన 40 ఏళ్ల నిరంజన మరణించారు. ఉత్తరప్రదేశ్‌లోని అజంగఢ్‌కు చెందిన రోషన్ (35) కూడా ఈ ప్రమాదంలో మృతి చెందారు.ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే ఇమ్రాన్ హుస్సేన్ మాట్లాడుతూ.. సాయంత్రం 5:30 గంటలకు సమాచారం అందింది. నిర్మాణంలో ఉన్న ఇంటి గోడ కూలిపోయి కొంతమంది చనిపోయారని నాకు చెప్పారు. గాయపడిన వారిని చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్చారు. ఇంటి గోడ కూలిపోవడానికి గల కారణాలను తెలుసుకోవడానికి దర్యాప్తు నిర్వహిస్తాం. పహార్‌గంజ్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న భవనం కూలిపోయిన తరువాత, కఉఎ, డాగ్ స్క్వాడ్ బృందాలు సంఘటన స్థలానికి చేరుకున్నాయని తెలిపారు.

# పీక్ కు చేరిన విద్యుత్ వినియోగం



**హైదరాబాద్, మే 17, ( వెలుతురు)**

గతంలో ఎన్నడూ లేనంతగా విద్యుత్తు డిమాండ్ పెరిగిందని, రాబోయే భవిష్యత్తు అంచనాలు, అవసరాలకు తగినట్లుగా విద్యుత్తు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని.. భవిష్యత్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు.పరిశ్రమలతో పాటు గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లు, డేటా సెంటర్లు, మాస్ ట్రాన్స్‌పోర్టేషన్ (మెట్రో, ఎలక్ట్రికల్ వెహికిల్స్) దృష్టిలో ఉంచుకొని పునరుత్పాదక విద్యుత్‌పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని రేవంత్ సూచించారు. భవిష్యత్తు విద్యుత్ అవసరాలను ముందస్తుగా అంచనా వేసి.. రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు..రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల వచ్చే మూడేండ్లలో విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మూడేండ్ల విద్యుత్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు.గత ఏడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ఈ సంవత్సరం విద్యుత్ డిమాండ్ పెరిగింది. ఇది ఒక గొప్ప విజయం. అయినప్పటికీ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా నిలిచింది.. అని సీఎం సంతోషం వ్యక్తం చేశారు.ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంది. 2025–26 లో 18,138 మెగావాట్లు, 2034.35 నాటికి 31,808 మెగావాట్ల కు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని.. భవిష్యత్తు అవసరాలు, అంచనాలను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నివేదించారు. పెరుగుతున్నవిద్యుత్తు అంచనాలకు సరిపడేలా ఉత్పత్తిని పెంచుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రధానంగా క్లీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజ్ పైన దృష్టి సారించాలని ఆదేశించారు. ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, కొత్తగా అమల్లోకి తెచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీపైన దృష్టి సారించాలని చెప్పారు. విద్యుత్ ఉత్పత్తిలో ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ దిగ్గజ సంస్థలకు అవకాశం ఇవ్వాలని సూచించారు.నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టి లో ఉంచుకోవాలని, మెట్రో విస్తరణ, రైల్వే లైన్లు, ఇతర మాస్ ట్రాన్స్ పోర్ట్‌ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సీఎం చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఇతర కార్పొరేషన్ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని, కొత్తగా ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని స్పష్టం చేశారుగ్లోబల్ కెపబులిటీ సెంటర్ల హబ్గా హైదరాబాద్ దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోందని సీఎం రేవంత్ వివరించారు. భవిష్యత్తులో డేటా సెంటర్ల హబ్‌గా మారబోతుందని, హైదరాబాద్‌లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి చెప్పారు..ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్‌లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఏతో సమన్వయం చేసుకోవాలని.. విద్యుత్తు శాఖ అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలని.. సీఎం రేవంత్ ఆదేశించారు. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైన దృష్టి సారించాలని.. ఫ్యూచర్ సిటీలో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు10.ఫ్యూచర్ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ బహిరంగంగా కనిపించడానికి వీల్లేదని, హై టెన్షన్ లైన్లను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సెక్రటేరియట్, నక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో ముందుగా ప్రయత్నించాలని సూచించారు.

# పోలీస్ వాహనాలకు పెట్రో బకాయిలు




**అదిలాబాద్, మే 17, ( వెలుతురు)**

తెలంగాణలో పోలీసు శాఖ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. పోలీస్ వాహనాలకు పెట్రోల్, డీజిల్ సరఫరా నిలిచిపోవడంతోపాటు, స్టేషన్ నిర్వహణ, వాహన మరమ్మతులకు సంబంధించిన బిల్లులు చెల్లింపులు పెండింగ్‌లో ఉండడం వల్ల పోలీసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితి రాష్ట్రంలోని పలు జిల్లాల్లో, ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని పోలీస్ కమిషనరేట్‌లు, ఎస్పీ కార్యాలయాల్లో స్పష్టంగా కనిపిస్తోంది.పోలీస్ వాహనాలకు ఇంధన సరఫరా కొరత రాష్ట్రవ్యాప్తంగా సమస్యగా మారింది. జనవరి 2025 నుంచి పెట్రోల్, డీజిల్ బిల్లులు చెల్లించకపోవడంతో ఇంధన సరఫరాదారులు సేవలు నిలిపివేస్తున్నారు. కరీంనగర్ కమిషనరేట్‌లో రూ. కోటికి పైగా బిల్లులు పెండింగ్‌లో ఉండగా, సిరిసిల్ల, రామగుండం ప్రాంతాల్లో రూ.40 లక్షలకు పైగా బకాయిలు పేరుకుపోయాయి. ఈ నేపథ్యంలో, అత్యవసర పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపడం కష్టతరంగా మారింది.పోలీస్ స్టేషన్‌ల నిర్వహణకు కేటాయించాల్సిన బడ్జెట్ కూడా గత మూడు నెలలుగా అందడం లేదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని రెండు కమిషనరేట్‌లు, రెండు ఎస్పీ కార్యాలయాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. స్టేషన్‌లలో కనీస సౌకర్యాలైన కార్యాలయ సామగ్రి, విద్యుత్ బిల్లులు, ఇతర నిత్యావసరాలకు కూడా నిధులు అందక, సిబ్బంది సొంత ఖర్చులతో ఈ బాధ్యతలను నిర్వహిస్తున్నారు..పోలీస్ వాహనాల మరమ్మతులకు సంబంధించిన బిల్లులు కూడా చెల్లించకపోవడంతో, వాహనాలు రిపేర్ కాకుండా గ్యారేజీల్లోనే ఉంటున్నాయి. దీనివల్ల అత్యవసర సమయాల్లో పెట్రోలింగ్, నేర నియంత్రణ వంటి కీలక విధులు దెబ్బతింటున్నాయి. కొన్ని సందర్భాల్లో, పోలీసులు సొంత డబ్బుతో రిపేర్‌లు చేయించి, బిల్లులు సమర్పించిన తర్వాత సర్దుబాటు చేసుకునే పరిస్థితి నెలకొంది.నిధుల కొరతతో పోలీసు సిబ్బంది తమ సొంత జేబుల నుంచి ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇంధనం, స్టేషన్ నిర్వహణ, వాహన రిపేర్‌ల కోసం ఖర్చు చేసిన డబ్బును తిరిగి పొందడానికి నెలల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉంది. ఈ ఆర్థిక ఒత్తిడి వల్ల పోలీసుల ఉత్సాహం, విధి నిర్వహణపై ప్రభావం పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ అధికారులు కోరుతున్నారు. బిల్లుల చెల్లింపులు, బడ్జెట్ కేటాయింపులను వేగవంతం చేయాలని, లేకపోతే రాష్ట్రంలో చట్టబద్ధత, శాంతిభద్రతల నిర్వహణపై మరింత ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. తెలంగాణ పోలీసు శాఖ ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం వల్ల రోజువారీ కార్యకలాపాలు, నేర నియంత్రణ ప్రభావితమవుతున్నాయి. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని, నిధుల కేటాయింపు, బిల్లుల చెల్లింపు ప్రక్రియను సరళతరం చేయాల్సిన అవసరం ఉంది.

# అధికారులపై మంత్రులు గుర్రు...



**హైదరాబాద్, మే 17, ( వెలుతురు)**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రులకు, ఉన్నతాధికారులకు మధ్య అంతగా పొసగడంలేదన్న వార్తలు విన్పిస్తున్నాయి. మంత్రులు, అధికారుల మధ్య ఎక్కడా సమన్వయం కుదరడంలేదన్న వార్తలు ఇప్పుడు సచివాలయ వర్గాల్లో హాట్ టాపిగ్గా మారాయి. మంత్రుల సూచనల మేరకు పని చేయాల్సిన ఉన్నతాధికారులు నిబంధనల సాకుతో వాటిని ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న టాక్ వినిపిస్తోంది.పదిమంది మంత్రుల్లో మెజారిటీ మంత్రులకు ఇలాంటి అనుభవాలే ఎదురయ్యాయన్న గుసగుసలు సచివాలయ వర్గాల్లో వినిపిస్తున్నాయ్..మంత్రులుగా ఉన్న తమ మాట కూడా తమ శాఖ అధికారులే వినకపోతే ఇంకెవరి మాట వింటారంటూ అమాత్యులు ఫైర్ అవుతున్నారట. మంత్రులు–అధికారులు పాలు, నీళ్లలా కలిసిపోయి పరిపాలనను పరుగులు పెట్టించాల్సింది పోయి.. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఇద్దరి మధ్య గ్యాప్ రోజు రోజుకి పెరిగిపోతుందట. దీంతో కొంతమంది మంత్రులు..తమ తమ పేషీల్లో పనిచేస్తున్న ఉన్నతాధికారులపై ఏకంగా ముఖ్యమంత్రికి ఫిర్యాదు కూడా చేసినట్లు తెలుస్తోంది. సంక్షేమ పథకాలు, వాటి అమలు కోసం ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. సంక్షేమ పథకాలపై, పాలనలో తమ మార్కు వేసుకునేలా మంత్రులు పావులు కదుపుతున్నా అధికారులు మాత్రం..అమాత్యుల ఆదేశాలను ఎక్కడికక్కడ బ్రేకులు వేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయా శాఖల్లో గుస గుసలు విన్పిస్తున్నాయి.ప్రభుత్వ ప్రాధాన్యతలు ఒకటైతే అధికారుల ప్రాధాన్యతలు మరోలా ఉంటుండడంతో ఆ ప్రభావం పాలనపై స్పష్టంగా కనిపిస్తుందన్న చర్చ సచివాలయవర్గాల్లో జరుగుతోంది. ఇటీవల మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితా రామచంద్రన్ కనీసం సంబంధిత మంత్రి సీతక్కకి సమాచారం ఇవ్వకుండా టెండర్లను రద్దు చేయడం ఇప్పుడు హాట్ హాట్ గా మారింది. ఈ విషయం తెలిసిన మంత్రి సీతక్క.. సదరు అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.అయితే ఆది తనకు సంబంధం లేదని .. పై అధికారులు నిర్ణయం తీసుకున్నారంటూ సదరు అధికారి చెప్పినట్లు తెలిసింది . ఇక టూరిజం పాలసీ విషయంలోను సంబంధిత శాఖ మంత్రికి తెలియకుండానే పాలసీలో మార్పులు చేయడంతో పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆశాఖ ఉన్నతాధికారిపై అసహనం వ్యక్తం చేశారనే టాక్ అప్పట్లో వినిపించింది .. అటు ఎక్సైజ్ శాఖలోనూ నిబంధనలను బూచిగా చూపిస్తూ అధికారులు మంత్రి మాట వినడం లేదట .. ఇక ఆర్ &అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇటీవల కొన్ని పనులను చేసిపెట్టాలని ఆదేశించినా సదరు ఉన్నతాధికారి ఆ పనులు చేయడం సాధ్యంకాదని మంత్రి ముందే స్పష్టం చేశారట.ఫలానా పని చేయాలని తాను చెప్పినా అధికారి సాధ్యంకాదని చెప్పడంతో మంత్రి సైతం సైలెంట్ గా ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని తెలుస్తోంది. ఇక ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు కూడా తన శాఖల పరిధిలోని ఓ ఉన్నతాధికారికి ఎలాంటి ఆదేశాలు ఇవ్వాలన్నా .. ఆయన ఎప్పుడు ఎలా రియాక్ట్ అవుతారో అర్థం కాక తల పట్టుకుంటున్నారట.. అటు ఇరిగేషన్ శాఖలో కూడా ఉన్నతాధికారి వ్యవహరించిన తీరు గతంలో చర్చనీయాంశంగా మారిందట.సదరు అధికారి కి మంత్రి కాల్ చేసినా రెస్పాండ్ కాకపోవడం అప్పట్లో హాట్ టాపిక్ గా మారింది .. ఇదంతా ఒక ఎత్తైతే మరికొందరు మంత్రులు తమ శాఖ అధికారులకు ఇతర మంత్రులెవరూఎలాంటి ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోవద్దని హుకుం జారీ చేస్తున్నారట .. దేనితో ఆయా శాఖలా ఉన్నతాధికారులెవరూ ఇతర మంత్రుల కాల్స్ కూడా అటెండ్ అవ్వడం లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి మంత్రులు, అధికారులు సమన్వయంతో కలిసి పని చేస్తేనే అప్పుడప్పుడూ సమస్యలు పరిష్కరం కావడంలో కొంత జాప్యం జరుగుతుంటుంది. కానీ అధికారులు, మంత్రుల మధ్య అసలు సమన్వయమే లేకుండా వ్యవహరిస్తుండడంతో ఆ ప్రభావం పాలనపై స్పష్టంగా కనిపిస్తోంది. ఇలా కొంతమంది ఉన్నతాధికారులు వ్యవహరిస్తున్న తీరుతో అమాత్యులు కూడా వారి తీరుపై ఎలా వ్యవహరించాలన్న దానిపై మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం.అంతేకాదు.. తమ తమ పేషీల్లో కొన్ని ఫైల్స్ క్లియరెన్స్ కూడా తమ అనుమతి, ప్రమేయం లేకుండా నేరుగా సీఎంవో కార్యాలయంతోనే కొందరు అధికారులు సంప్రదిస్తు క్లియర్ చేసుకోవడంపైన కూడా మంత్రులు తీవ్ర ఆగ్రహం తో తమలో తామే గింజుకుంటున్నారట.

తమ పేషీల్లోనే పనిచేస్తూ తమకే తెలియకుండా నేరుగా సీఎంవో ఆఫీసు నుంచే ఉన్నతాధికారులు పనిచేస్తుండడాన్ని అమాత్యులు జీర్ణించులేకపోతున్నారట.. ఓ మంత్రి పని తీరుపై ఫిర్యాదులు రావడంతో ఆ శాఖ ఫైల్స్ ను సీఎం రేవంతే నేరుగా పరిశీలిస్తున్నారన్న టాక్ సచివాలయవర్గాల్లో కలకలం రేపుతోంది.. అయితే తమ తమ శాఖలపై అమాత్యులు పట్టు సాధించకపోవడంతోనే అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న చర్చ కూడా వినిపిస్తోంది. ఏదేమైనా ఈ వ్యవహారం మాత్రం సచివాలయం లో తీవ్ర చర్చకు దారితీస్తుందిమరి ఇప్పటికైనా మంత్రుల పేషీల్లో పనిచేస్తున్న ఉన్నతాధికారులు మినిస్టర్స్ ఆదేశాలను పాటిస్తారా? లేక ఎప్పటిలాగే డోంట్ కేర్ అనే రీతిలోనే ఉంటారా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మంత్రుల మాట వినని అలాంటి ఉన్నతాధికారులపై సీఎం రేవంత్ ఎలాంటి స్టెప్స్ తీసుకోబోతున్నారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది.

# కల్వకుంట్ల ఫ్యామిలీ పాలిటిక్స్...

**హైదరాబాద్, మే 17, ( వెలుతురు)**

బీఆర్ఎస్ పగ్గాలతో పాటు కేసీఆర్ రాజకీయ వారసత్వం కోసం వారసుల మధ్య ఆధిపత్య పోరు సాగుతున్నట్టు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కేసీఆర్ కుమారుడు కేటీఆర్, కుమార్తె కవితల మధ్య కనిపించని కోల్డ్ వార్ సాగుతున్నట్టు బీఆర్ఎస్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ కుటుంబంలో పార్టీ పగ్గాలను చేపట్టే విషయంలో బయటకు కనిపించని పోరు సాగుతోందని కేటీఆర్, కవితల మధ్య దూరం పెరుగుతోందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను పార్టీలో పక్కన బెట్టేందుకు సొంత సోదరుడు కేటీఆర్ ప్రయత్నిస్తున్నారనే అనుమానాలు బీఆర్ఎస్ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.కేసీఆర్ కుటుంబానికి సన్నిహితంగా ఉండే పార్టీ నాయకుడు ఒకరు ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్ పార్టీని నియంత్రించడం ప్రారంభించారని, కేసీఆర్ పార్టీ రోజువారీ కార్యకలాపాలలో దాదాపుగా చురుకుగా పాల్గొనడం ఆపేశారని వివరించారు.కేటీఆర్ త్వరలోనే బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించవచ్చని, కేసీఆర్ రానున్న కాలంలో జాతీయ స్థాయిలో బీఆర్ఎస్ జాతీయ పార్టీ అధ్యక్షుడిగా మళ్లీ నియమితులవుతారని పార్టీలో చర్చ జరుగుతోంది" అని ఆ నాయకుడు వివరించారు.కేసీఆర్ మేనల్లుడు, మాజీ మంత్రి హరీశ్ రావు మంగళవారం పార్టీ అధ్యక్షుడిని చేస్తే కేటీఆర్ నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. "గత రెండు దశాబ్దాలుగా తాను కేసిఆర్‌కు విధేయుడిగా ఉన్నానని, ఆయన తీసుకునే ఏ నిర్ణయాన్నైనా అంగీకరిస్తాను" అని హరీష్ రావు అన్నారు.బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కేటీఆర్ .. కేసీఆర్‌కు సహజ రాజకీయ వారసుడని చెప్పారు. "పార్టీలోని ప్రతి నేత, కార్యకర్తకు అది తెలుసని కేటీఆర్ నిస్సందేహంగా సమర్థుడైన నాయకుడని, ఆయనకు పార్టీ క్యాడర్‌లో ఆమోదం ఉంది" అని ఓ టెలివిజన్ ఛానెల్‌లో జరిగిన చర్చలో అన్నారు.మరోవైపు కేసీఆర్ కుమార్తె కవిత తనను తాను నాయకురాలిగా ప్రకటించుకోవడం ప్రారంభించారు. గత కొన్ని వారాలుగా ఆమె రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో విస్తృతంగా పర్యటిస్తూ, ఓబిసిలు మరియు మహిళల సమస్యలపై మాట్లాడుతున్నారు.కవిత చర్యలు స్పష్టంగా కేటీఆర్‌కు చికాకు కలిగించింది, తన సోదరి పార్టీలో ప్రత్యామ్నాయ అధికార కేంద్రంగా అవ్వాలని కోరుకోవడం లేదు" అని బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారు.ఢిల్లీ మద్యం కుంభకోణంలో కవితను సీబీఐ అరెస్ట్ చేయడం, ఈడీ దర్యాప్తు ఎదుర్కోవడం, మద్యం కుంభకోణంలో జైలు శిక్ష అనుభవించడం వల్ల 2024 లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ ఘోర పరాజయాన్ని ఎదుర్కోవాల్సి వచ్చిందని కేటీఆర్ భావిస్తున్నారని" అని పార్టీ నేత వివరణ ఇచ్చారు.తెలంగాణ జాగృతి అనే బీఆర్ఎస్ సంస్కృతి విభాగానికి నేతృత్వం వహిస్తున్న కవితను 2024 మార్చి 15న సిబిఐ ఢిల్లీ మద్యం విధాన కేసులో అరెస్టు చేసి, ఆగస్టు 27న జైలు నుండి విడుదల చేశారు.జైలు నుండి విడుదలైన కొన్ని నెలల తర్వాత కొంతకాలం నిశ్శబ్దంగా ఉన్న కవిత పార్టీలో తిరిగి రాజకీయాల్లో చురుకుగా పాల్గొనడం ప్రారంభించారు. జిల్లాల పర్యటనలు చేపట్టింది. తన రాజకీయ స్థానాన్ని తిరిగి పొందేందుకు ఆమె ఓబిసిల తరపున పోరాటాన్ని భుజానికి ఎత్తుకున్నారు.తెలంగాణ జాగృతి తరపున కవిత జనవరి 3న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్‌లో పెద్ద ర్యాలీ నిర్వహించి, విద్య మరియు ఉద్యోగాలలో ఓబిసిలకు 42% రిజర్వేషన్లను డిమాండ్ చేశారు. ఆమె తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కుల సర్వేలోని అసమానతలను లేవనెత్తి, అసెంబ్లీ ప్రాంగణంలో ఓబిసి నేత జ్యోతిబా ఫూలే విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది. కవితకు ఓబీసీలపై కొత్తగా వచ్చిన ప్రేమ, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఆమెకు ఎప్పుడూ లేదని ఈ పరిణామాలపై కేటీఆర్‌కు చాలా చికాకుగా ఉన్నారని, ఓబీసీలలో ఆమెకు దక్కుతున్న ఆకర్షణను ఆయన సహించలేకపోతున్నారని" అని రాజకీయ విశ్లేషకుడు మొహమ్మద్ జాకీర్ అన్నారు.ఏప్రిల్ 27న వరంగల్‌లోని ఎల్కతుర్తిలో జరిగిన పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలలో భాగంగా జరిగిన బీఆర్ఎస్ ర్యాలీలో కవితకు ఎలాంటి ప్రాముఖ్యత ఇవ్వలేదు. "ర్యాలీలోని వేదికతో పాటు ఇతర ప్రాంతాలలో కేసీఆర్, కేటీఆర్ కటౌట్లు చిత్రాలు మాత్రమే ఉన్నాయి.వాటిలో కవిత చిత్రం ఒక్కటి కూడా లేదు" అని బీఆర్ఎస్ నాయకుడు గుర్తు చేశారు.మే 1న ఆమె నివాసంలో జరిగిన మే డే వేడుకలలో కవిత చేసిన ప్రకటన కూడా కుటుంబంలో అంతర్గత పోరును క్లైమాక్స్‌కు చేర్చింది.



"భౌగోళిక తెలంగాణ రాష్ట్రం సాధించినా సామాజిక తెలంగాణ ప్రజలకు అందలేదు" అని కవిత అన్నారు.బీఆర్ఎస్ పాలనలో రైతుబంధు పథకం కింద రైతులకు ఎకరానికి రూ. 10,000 సహాయం అందించారని, ఒక రైతుకు 10 ఎకరాలు ఉంటే, ఆయనకు రూ. 1 లక్ష వచ్చేదని, భూమి లేని వ్యవసాయ కూలీలకు న్యాయం చేయడంలో మనం విఫలమయ్యాము" అని కవిత అన్నారు.సమాజంలోని ఈ అసమానతను తొలగించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, "సామాజిక తెలంగాణ" సాధించడానికి పోరాడాలని కవిత పిలుపునిచ్చారు. పార్టీకి నేతృత్వం వహించేందుకు సిద్ధమవుతున్న కేటీఆర్‌కు ఇది పెద్ద ఇబ్బందిగా మారింది.కేటీఆర్ "ఆమె ప్రకటనను ఆయన తిరస్కరించలేడు అని, అలా చేస్తే అది ఓబీసీలను వ్యతిరేకించడానికి దారితీస్తుందని ఆమెకు మద్దతుగా ఆయన ఏదైనా ప్రకటన విడుదల చేస్తే, ఆమె నాయకత్వాన్ని అంగీకరించడమే అవుతుంది " అని జాకీర్ అన్నారు.కొద్ది వారాలుగా సోషల్ మీడియాతో పాటు ప్రాంతీయ డిజిటల్ మీడియా సైట్లలో కవిత పార్టీలో తిరుగుబాటు చేస్తోందని, ఆమెకు ముఖ్యమైన స్థానం ఇవ్వకపోవడం వల్ల అని కథనాలు వచ్చాయి.ఒక వెబ్‌సైట్ కవిత రియల్ ఎస్టేట్ వ్యాపారంలోకి దిగి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నుంచి లబ్ది పొందాలని భావిస్తున్నారని ఆరోపిస్తే, మరో డిజిటల్ మీడియా సైట్ ఆమెను మరో వైఎస్ షర్మిలగా వర్ణించింది.మే 10న విలేఖరులతో మాట్లాడుతూ, తనపై జరుగుతున్న ప్రతికూల ప్రచారం వెనుక ఎవరు ఉన్నారో తనకు బాగా తెలుసునని కవిత అన్నారు. "నేను ఆరు నెలలు జైలులో బాధపడటం చాలదు కదా? నన్ను మరింత బాధపెట్టాలనుకుంటున్నారా?" అని ఆమె అబద్ధాలను వ్యాప్తి చేసేవారిని అడిగారు. తనకు వ్యతిరేకంగా దురుద్దేశ్యంతో వార్తలు వ్యాప్తి చేస్తున్న వారి గురించి తనకు తెలుసునని, సరైన సమయంలో వారిని బహిర్గతం చేస్తానని ఆమె చెప్పారు.కవిత ఇటీవల "సామాజిక తెలంగాణ" ప్రచారాన్ని సమర్థించారు. 47 నియోజకవర్గాల పర్యటనలో కలిసిన ప్రజల అభిప్రాయాలను మాత్రమే వ్యక్తం చేసినట్టు చెప్పారు. తనపై జరుగుతున్న అబద్ధ ప్రచారానికి బీఆర్ఎస్ స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రత్యర్థులు మరింతగా రెచ్చగొట్టబడితే మరింత బలంగా తీవ్రంగా స్పందిస్తానని హెచ్చరించారు.కవితకు దగ్గరగా ఉన్న మరో బీఆర్ఎస్ నేత, కవిత జిల్లా పర్యటనల సమయంలో ఆమె నిర్వహించే ఏ సమావేశాలకు హాజరు కావద్దని కేటీఆర్ పార్టీ జిల్లా యూనిట్లకు సూచనలు ఇచ్చారని అన్నారు.గత నెల కవిత కామారెడ్డి జిల్లాను సందర్శించినప్పుడు, జిల్లా పార్టీ అధ్యక్షుడు మరియు కామారెడ్డి మాజీ ఎమ్మెల్యేతో సహా బీఆర్ఎస్ నేతలు ఎవరూ హాజరు కాలేదు. సోమవారం ఆమె ములుగుకు వచ్చినప్పుడు కూడా స్థానిక బీఆర్ఎస్ నేతలు ఆమెను పట్టించుకోలేదు, ఇది గతంలో ఎప్పుడూ జరగలేదు" అని పార్టీ నేత వివరించారు. పార్టీలోని తాజా పరిణామాలపై వ్యాఖ్యానించడానికి కేటీఆర్ అందుబాటులోకి రాలేదు.



## మెట్రో రైలు ప్రాజెక్టులపై ముందడుగు




**విశాఖపట్టణం, మే 17, ( వెలుతురు)**

ఏపీలో మెట్రో రైలు ప్రాజెక్టులపై కీలక ముందడుగు పడింది. పలు విదేశీ బ్యాంకుల ప్రతినిధులతో మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి భేటీ అయ్యారు. తక్కువ వడ్డీకి రుణం ఇచ్చే బ్యాంకులతో ఎండీ సంప్రదింపులు జరిపారు. ఈ సమావేశానికి కేఎఫ్ డబ్ల్యు, ఏఎఫ్ డీ, ఏడీబీ, ఎన్డీబీ, ఏఐఐబీ, జైకా, వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు హాజరయ్యారు. వీరంతా విజయవాడలో ప్రతిపాదిత మెట్రో కారిడార్స్ ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో విశాఖ మెట్రోకి 6వేల 100 కోట్లు, విజయవాడ మెట్రోకి 5వేల 900 కోట్ల రుణం సమీకరించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.ఆంధ్రప్రదేశ్ లో త్వరలో రెండు మెట్రో రైల్ ప్రాజెక్టులు రాబోతున్నాయి. దీనికి సంబంధించి విశాఖ, విజయవాడలో మెట్రో రైల్ ఏర్పాటు చేయాలని గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చంద్రబాబు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఆ తర్వాత ప్రభుత్వం మారిపోయింది. గత ఐదేళ్లు ఈ ప్రాజెక్ట్ గురించి ఎవరూ పట్టించుకోలేదు. తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో మెట్రో రైల్ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. దీనికి సంబంధించి విదేశీ బ్యాంకులు లోన్లు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నాయి. దీంతో త్వరలో మెట్రో రైలు పనులు ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి.మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు దీనిపై దృష్టి పెట్టారు. విదేశీ బ్యాంకుల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు. తక్కువ వడ్డీకి ఎవరైతే రుణాలు ఇస్తారో వారితో చర్చలు జరిపి తక్కువ వడ్డీకి రుణాలు తీసుకుని ప్రాజెక్ట్ లను పూర్తి చేయాలని భావిస్తున్నారు. మెట్రో రైలు వెళ్లే ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతానికి మెట్రో రైల్ ప్రాజెక్ట్ కు రుణాలు ఇచ్చేందుకు KFW, AFD, ADB, NDB, AIIB, JICA, వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు రుణాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.దాదాపు 1200 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. విశాఖ మెట్రో రైలుకి 6100 కోట్లు, విజయవాడ మెట్రో రైలుకి 5వేల 900 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయి. తక్కువ వడ్డీకి ఎవరైతే లోన్ ఇస్తారో ఆ బ్యాంక్ ద్వారా తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

## జనసేన కోటాలో లింగమనేని



**గుంటూరు, మే 17, ( వెలుతురు)**

ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ, జనసేనలు మంచి అవగాహనతో ముందుకు వెళుతున్నాయి. ఇకపై ఏపీలో ఖాళీ అయ్యే ప్రతి స్థానం కూటమి ఖాతాలోనే పడుతుంది. విపక్ష వైసీపీకి కేవలం పదకొండు స్థానాలు మాత్రమే రావడంతో ఇటు ఎమ్మెల్సీ, అటు రాజ్యసభ స్థానాలు దక్కే ఛాన్స్ లేదు. వచ్చిన వన్నీ కూటమి ఖాతాలోనే పడుతున్నాయి. అయితే ఇప్పటి వరకూ ఖాళీ అయిన రాజ్యసభ స్థానాలు టీడీపీ, బీజేపీ ఖాతాలోనే పడ్డాయి. వైసీపీ నుంచి రాజీనామా చేసిన నలుగురు రాజ్యసభ పదవుల్లో రెండింటిలో తెలుగుదేశం పార్టీ, రెండింటిలో బీజేపీ దక్కించుకుంది. రాజ్యసభ స్థానాలు మాత్రం జనసేకు దక్కలేదు. అందుకే ఈ సారి ఖాళీ అయ్యే రాజ్యసభ స్థానంలో ఒకటి జనసేన ఖాతాలో పడనుంది. జనసేనకు ఇప్పటి వరకూ రాజ్యసభలో సభ్యులు లేరు. పార్లమెంటులో ప్రాధాన్యత ఉంది కానీ, రాజ్యసభలో జనసేన ప్రాతినిధ్యం లేకపోవడంతో ఈసారి ఖాళీ అవుతున్న స్థానంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ కన్నేశారని చెబుతున్నారు. వచ్చే ఏడాది జూన్ లో ఆంధ్రప్రదేశ్ నుంచి నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. అదానీ సన్నిహితుడు పరిమళ్ నత్వాని, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, సానా సతీష్ ల రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఇందులో పరిమళ్ నత్వాన్ని స్థానంలో ఖాళీ అయ్యే రాజ్యసభ పదవిని బీజేపీకి ఇవ్వాలని నిర్ణయించారు. సానా సతీష్ కు తక్కువ కాలమే రాజ్యసభ పదవి ఉండటంతో ఆయనకు టీడీపీ నుంచి రెన్యువల్ చేసే అవకాశముంది. మరొక స్థానం మాత్రం టీడీపీ, బీజేపీలు తీసుకుని ఒకటి మాత్రం జనసేనకు ఇవ్వాలని నిర్ణయించారు. జనసేనకు కేటాయించిన స్థానంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త లింగమనేని రమేష్ కు ఇవ్వాలని ముందుగానే డిసైడ్ అయినట్లు తెలిసింది. లింగమనేని రమేష్ ఇటు చంద్రబాబుకు, అటు పవన్ కల్యాణ్ కు సన్నిహితుడు కావడంతో ఆయనకు జనసేన నుంచి రాజ్యసభ పదవి ఇవ్వాలని డిసైడ్ చేసినట్లు తెలిసింది. ఎన్నికల ముందు కూటమి ఏర్పాటులో కూడా లింగమనేని రమేష్ కీలకంగా వ్యవహరించారు. లింగమనేని రమేష్ గెస్ట్ హౌస్ లోనే చంద్రబాబు ఉంటున్నారు. అలాగే పవన్ కల్యాణ్ కు కూడా సన్నిహితుడిగా ఉండటంతో ఆయనకు పదవి ఇవ్వాలని ఫిక్స్ అయినట్లు తెలిసింది. అందుకే తన సోదరుడు నాగబాబును రాజ్యసభ పదవికి ఎంపిక చేయాలనుకుని తొలుత భావించినా లింగమనేని రమేష్ కు ఈ స్థానం రిజర్వ్ అవ్వడంతో నాగబాబుకు ఎమ్మెల్సీ ఇచ్చారంటున్నారు. మొత్తం మీద లింగమనేనిని రాజ్యసభకు పంపాలని చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఫిక్స్ అయ్యారని చెబుతున్నారు.

## మలేషియాలో బంగారు పతకం సాధించిన మెట్టు హాసిని

- **మంత్రి క్యాంపు కార్యాలయంలో హాసిని ని ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు**

**మంథని, మే 17, ( వెలుతురు)**

ఇటీవల మలేషియాలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో మంథని కి చెందిన జపాన్ షిటోరియు కరాటే అకాడమీ విద్యార్థిని మెట్టు హాసిని 66 కేజీలు కథ విభాగంలో బంగారు పతకం, కుమితే విభాగంలో వెండి పతాకం సాధించగా శనివారం మంథని పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో పతకాలు సాధించిన కరాటే విద్యార్థిని మెట్టు హాసిని ని, ఆమెకు కరాటేలో శిక్షణ ఇచ్చిన మాస్టర్ కావేటి సమ్మయ్య ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికార్ కిషన్ జీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికార్ కిషన్ జీ మాట్లాడుతూ మలేషియాలో జరిగిన కరాటే పోటీలలో మెట్టు హాసిని బంగారు వెండి పథకాలు సాధించి మంథని పట్టణానికి పేరు తీసుకువచ్చిందని కొనియాడారు. మరిన్ని అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. కరాటే శిక్షకుడు కావేటి సమ్మయ్య శిక్షణలో మరింత మంది విద్యార్థులు అంతర్జాతీయ పోటీలలో పథకాలు సాధించాలని అన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు వీరిని సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అజీమ్ ఖాన్, బండారి ప్రసాద్, మంథని సురేష్, గుండ రాజు,పర్షవేన మోహన్, అజీమ్ ఖాన్, వంగల తిరుమలేష్, గుంటిపల్లి సమ్మయ్య, ఎరుకల మధు, దొరగొర్ల శ్రీనివాస్ యాదవ్, మంథని శ్రీనివాస్, చంద్రు రాయమల్లు, ఊదరి లక్ష్మయ్య, తాళ్లపల్లి సత్యనారాయణ గౌడ్, అక్కపాక సదయ్య, బజార్ మల్లేశం, కొండ మహేందర్, ఐటి పాముల సదానందం తో పాటు పలువురు పాల్గొన్నారు.

# భారంగా మారుతున్న కొండా..

**వరంగల్, మే 17, ( వెలుతురు)**

మంత్రి కొండా సురేఖ అధికార పార్టీకి భారంగా మారారు. తరచూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ పార్టీని, ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెట్టేస్తున్నారు. మంత్రివర్గంలో ఉంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ తరచూ కాంగ్రెస్ పార్టీకి తలనొప్పిగా తయారయ్యారు. గతంలోనూ ఒక సినీ హీరో కుటుంబం పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కొండా సురేఖ చివరకు న్యాయస్థానం మెట్లు ఎక్కాల్సి వచ్చింది. కొండాసురేఖ నిత్యం వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తుండటంతో పాటు కాంగ్రెస్ హైకమాండ్ ఎన్ని మార్లు చెప్పినప్పటికీ ఆమె తీరు మారడం లేదు. కేటీఆర్ మీద కూడా వ్యక్తిగత ఆరోపణలు చేసి ఆమె పరువు నష్టం దావాను ఎదుర్కొన్నారు. ఇలా కొండా సురేఖ తరచూ ప్రభుత్వానికి పంటి కింద రాయిలా మారారు.మంత్రి కొండా సురేఖ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఫైల్స్ క్లియరెన్స్ చేయడం కోసం కొందరు మంత్రులు డబ్బు తీసుకుంటారని, తాను ఎలాంటి డబ్బు ఆశించలేదని కొండా సురేఖ తెలిపారు. ఇలా వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రి కొండా సురేఖ తాను నిజాయితీ పరులానంటూ ఆమె చెప్పుకొచ్చారు. తన లా ఎవరూ ఉండరని కూడా అన్నారు. అంటే మిగిలిన కాంగ్రెస్ మంత్రులు అవినీతి పరులు అంటూ ఆమె పరోక్షంగా చేసిన వ్యాఖ్యలు జనంలోకి వెళ్లిపోయాయి. తాను సుద్దపూసను అని చెప్పుకోవడంలో తప్పలేదు. కానీ తాను మిగిలిన మంత్రుల్లాగా ఫైళ్ల క్లియరెన్స్ కోసం డబ్బులు తీసుకోవడం లేదని చెప్పి కాంగ్రెస్ పార్టీ ఆగ్రహానికి గురయ్యారు. తాను నిజాయితీ పరురాలనని చెప్పుకోవడాన్ని ఎవరూ అభ్యంతరం పెట్టరు. కానీ మంత్రివర్గంలో ఉంటూ తాను ఒక్కరే ఫైళ్ల క్లియరెన్స్ కు డబ్బులు తీసుకోలేని అనడం అంటే... మిగిలిన మంత్రులకు కించపర్చినట్లేనని అంటున్నారు. ప్రభుత్వ కాలేజీ నిర్మాణానికి నాలుగున్న కోట్ల రూపాయలు ఖర్చయిందన్న కొండా సురేఖ తాను డబ్బు ఆశించకుండా కాలేజీ కట్టించానని చెప్పారు. ఇప్పుడు పార్టీలోనూ ఇది చర్చనీయాంశమైంది. మంత్రిగా ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. పార్టీ కార్యకర్తలే ఆమె చేసిన వ్యాఖ్యలను తప్పుపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కూడా కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల మీడియా క్లిప్పింగ్స్ ను తెప్పించుకుని చూసినట్లు సమాచారం.అయితే తన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో పాటు హైకమాండ్ నుంచి ఫోన్లు రావడంతో మంత్రి కొండా సురేఖ ఎప్పటిలాగానే వివరణ ఇచ్చుకున్నారు. తన వ్యాఖ్యలను కొందరు వక్రీకరించారంటూ రొటీన్ స్టేట్ మెంట్ ఇచ్చారు. తాను గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రులు ఫైళ్ల క్లియరెన్స్ కోసం అవినీతికి పాల్పడేవారని అన్నానని, తమ ప్రభుత్వం గురించి మాట్లాడలేదని ఆమె వివరణ ఇచ్చుకున్నారు. కానీ



కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు అప్పటికే పార్టీని, ప్రభుత్వాన్ని బాగాడ్యామేజీ చేశాయి.

**స్పందించిన కేటీఆర్**

చివరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సయితం కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు నిజమేనని, మంత్రిగా అంగీకరించినందుకు సంతోషంగా ఉందని ఆయన వ్యాఖ్యానించడం విశేషం.

మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారానికి కారణం కాగా.. ఈ మాటలను ప్రతిపక్ష పార్టీలు విమర్శనాస్త్రాలుగా మార్చుకున్నాయి. మంత్రి కొండా సురేఖ మాటలు కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతికి నిదర్శనం అంటూ.. విమర్శలు మొదలు పెట్టాయి. ఈ క్రమంలో మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ విషయమై ఎక్స్ వేదికగా స్పందించారు. నిజాలు మాట్లాడినందుకు కొండా సురేఖకు అభినందనలు అంటూ ట్వీట్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ కమీషన్ సర్కారు నడుస్తోందని, ఈ కమీషన్ ప్రభుత్వంలో మంత్రులు డబ్బులు తీసుకోకుండా ఫైళ్ల మీద సంతకాలు పెట్టరని సహచర మంత్రులే చెబుతున్నారని.. ట్వీట్ చేశారు. ఆ కమీషన్ మంత్రులు పేర్లు చెప్పి సిగ్గుపడేలా చేయాలంటూ ఎక్స్ వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**సురేఖ క్లారిటీ..**

వరంగల్‌లో జరిగిన కార్యక్రమంలో తాను మాట్లాడిన మాటలు వైరల్ కావడం, దానిపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తుండటంతో.. మంత్రి కొండా సురేఖ స్పందించారు. హనుమకొండ రాంనగర్ లోని తన నివాసంలో మంత్రి కొండా సురేఖ శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించి, తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చారు. బీఆర్ఎస్ నేతలు కమీషన్లు తీసుకుని పనులు చేశారని చెప్పారు. తాను కాంగ్రెస్ మంత్రుల గురించి మాట్లాడలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకులు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ పార్టీలో మంత్రులుగా పని చేసిన నేతలు.. సెల్ఫ్ ఎంక్వైరీ చేయించుకోండని హితవు పలికారు. మంత్రులు కాకముందు మీ ఆస్తులు ఎంత.. ఇప్పుడు ఎంత పెరిగాయో.. ఎంక్వైరీ చేయిస్తే అసలు నిజాలు బయటకు వస్తాయన్నారు.

**బద్నాం చేస్తున్నారు..**

తాను మాట్లాడిన దాంట్లో పూర్తి వీడియో ప్రసారం చేయకుండా.. ఎడిటింగ్ తో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. గోరంతను కొండంతలుగా చూపిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ పథకాలు పేదలకు మాత్రమే అందాలని కాంగ్రెస్ సర్కారు చూస్తోందని, ప్రభుత్వాన్ని పారదర్శకంగా నడుపుతుంటే విష ప్రచారం చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు సెక్రటేరియట్ ను చెడగొట్టి పోయారని.. ప్రతి చిన్న ఫైల్ కి డబ్బులు తీసుకునే తీరుగా మార్చారని ఆరోపించారు. మంత్రులు తప్పు చేశారంటూ చేస్తున్న ట్రోలింగ్ ఆపకపోతే సైబర్ క్రైమ్ కి ఫిర్యాదు చేస్తామని కొండా సురేఖ వార్నింగ్ ఇచ్చారు.

**మీకు ఆస్తులెలా వచ్చాయి..?**

తాము ఏం మాట్లాడినా బీఆర్ఎస్ నేతలు భూతుగా చూస్తున్నారని మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. తాను మంత్రులెవరైనా అని మాట్లాడానని, కానీ కాంగ్రెస్ మంత్రులు అని ఎక్కడా అనలేదని చెప్పారు. బీఆర్ఎస్ లో ఉన్న కేటీఆర్, కవితకు ఇంత పెద్దమొత్తంలో ఆస్తులెలా వచ్చాయని ప్రశ్నించారు. ఇల్లే లేదని చెప్పిన కవితకు.. అంత పెద్ద భవనం ఎలా వచ్చిందని ప్రశ్నించారు. కేటీఆర్ కు ఫామ్ హౌజ్ ఎలా వచ్చిందని నిలదీశారు. అవినీతికి పాల్పడకపోతే అన్ని ఆస్తులు ఎలా కూడబెట్టారని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బీఆర్ఎస్ నేతలు అవినీతికి పాల్పడి, కాంగ్రెస్ నేతలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.

# నేరస్తులను గుర్తించేందుకు నయా టెక్నాలజీ

**వరంగల్, మే 17, ( వెలుతురు)**

రాష్ట్రంలో పెరిగిపోతున్న నేరాలను కట్టడి చేయడంతో పాటు నేరస్తులను గుర్తించడానికి తెలంగాణ ప్రభుత్వం కొత్త టెక్నాలజీకి శ్రీకారం చుట్టింది. గతంలో ఉన్న ఫింగర్ ప్రింట్ టెక్నాలజీని అప్ గ్రేడ్ చేస్తూ కొత్తగా ఆటోమేటెడ్ మల్టీమోడల్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ (ఏఎంఎఫ్పిఐ) సిస్టంను అందుబాటులోకి తెచ్చింది.దేశంలోనే తొలిసారి తెలంగాణ పోలీసులు నేరస్తుల్ని గుర్తించడానికి కొత్త విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు. క్రిమినల్స్‌ను గుర్తించేందుకు ఆటోమెటేడ్ మల్టీ మోడల్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు.ఆధునిక సాంకేతిక వ్యవస్థతో నేరస్తులను సులభంగా, వేగంగా గుర్తించవచ్చని పోలీస్ అధికారులు చెబుతున్నారు. ఈ విధానాన్ని మొదట పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో కొన్ని సెలెక్టెడ్ స్టేషన్లలో అమలు చేశారు. అది సక్సెస్ కావడంతో విడతల వారీగా అన్ని స్టేషన్లలో వినియోగంలోకి తెచ్చేలా కసరత్తు చేస్తున్నారు.రాష్ట్రంలో దొంగతనాలు, మర్డర్లు, దాడులు.. ఇలా వివిధ రకాల నేరాలు జరిగినప్పుడు పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి ఫింగర్ ప్రింట్స్ సేకరించేవారు. ఆల్రెడీ వారి వద్ద భద్రపరిచి ఉన్న ఫింగర్ ప్రింట్స్ తో వాటిని సరిపోల్చి చూసేవారు.కొన్ని సందర్భాల్లో నిందితులను గుర్తించడంలో ఇబ్బందులు ఎదురయ్యేవి. దీంతోనే తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ఆటోమేటెడ్ మల్టీమోడల్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ (ఏఎంఎఫ్పిఐ) సిస్టంను అందుబాటులోకి తెచ్చారు. ఈ విధానంలో నేరస్తుల ఫింగర్ ప్రింట్స్ తో పాటు ఇక నుంచి ఐరిస్, ఫేస్, ఫుట్ ప్రింట్స్ (పాద ముద్రలు) కూడా సేకరించి ప్రత్యేక డేటాబేస్ లో భద్రపరుస్తారు.రాష్ట్రంలో ఎక్కడైనా రాబరీలు, హత్యలు, ఇతర అఘాయిత్యాలు జరిగినప్పుడు నేర పరిశోధనలో భాగంగా అనుమానితుల ఫింగర్ ప్రింట్స్, ఐరిస్, ఫేస్, ఫుట్ ప్రింట్స్ ను సేకరించి, డేటా బేస్ లో ఉన్న ప్రింట్స్ తో పోల్చి చూస్తారు. దీంతో నేర పరిశోధనతో పాటు నిందితులను



గుర్తించడం ఈజీ అవుతుందని పోలీసులు చెబుతున్నారు. దేశంలోనే తొలిసారి ఆటోమేటెడ్ మల్టీమోడల్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ (ఏఎంఎఫ్పిఐ) సిస్టం దేశంలో ఎక్కడా అమలులో లేదు. పారిస్ లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ విధానాన్ని వినియోగిస్తుండగా, అదే తీరుగా తెలంగాణ ఫింగర్ ప్రింట్ విభాగాన్ని అప్ గ్రేడ్ చేసినట్లు పోలీసులు పేర్కొంటున్నారు.అక్కడ నేరస్తులను గుర్తించేందుకు ఈ సిస్టం ఎంతగానో ఉపయోగపడుతుండగా, దేశంలో తొలిసారి తెలంగాణలో అమలు చేసేందుకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు తెలంగాణలో మొదట నాలుగు స్టేషన్లలో పైలట్ ప్రాజెక్టుగా ఈ సిస్టంను అమలు చేశారు. ఇందులో హైదరాబాద్ కమిషనరేట్ లో రెండు స్టేషన్లు, సిద్దిపేట కమిషనరేట్ లో ఒకటి, వరంగల్ కమిషనరేట్ లోని హనుమకొండ పోలీస్ స్టేషన్ లో ఈ సిస్టంను అమలు చేసి పరీక్షించారు.ముందుగా ఆయా స్టేషన్ల సిబ్బందికి ట్రైనింగ్ కూడా ఇచ్చారు. అనంతరం వారు వివిధ నేరాలు జరిగినప్పుడు ఈ ఏఎంఎఫ్పిఐ సిస్టంను వినియోగించి సక్సెస్ అయ్యారు. దీంతో ఈ సిస్టంను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు పోలీసు ఉన్నతాధికారులు కసరత్తు చేస్తున్నారు.తెలంగాణ పోలీసులు ఈ ఆటోమేటెడ్ మల్టీమోడల్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ టెక్నాలజీని దశల వారీగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు స్టేషన్లలో ఈ విధానం సక్సెస్ కాగా.. ఇప్పుడు విడత వారీగా రాష్ట్రమంతటా ఈ సిస్టంను విస్తరించేందుకు కసరత్తు చేస్తున్నారు.ఫస్ట్ ఫేజ్ లో భాగంగా వరంగల్ కమిషనరేట్ లోని తొమ్మిది స్టేషన్లలో ఈ సిస్టంను వినియోగించేందుకు ఏర్పాట్లు చేశారు. వరంగల్ సెంట్రల్ జోన్ పరిధిలోని ఆరు స్టేషన్లు, ఈస్ట్ జోన్ లో రెండు, వెస్ట్ జోన్ లో ఒక స్టేషన్ ను ఎంపిక చేసి, మొదట వాటిలో వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు.తెలంగాణ ఫింగర్ ప్రింట్ వింగ్ నుంచి ఆటోమేటెడ్ మల్టీమోడల్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టంకు సంబంధించిన పరికరాలు వరంగల్ కమిషనరేట్ కు చేరుకోగా.. వాటిని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సంబంధిత ఫింగర్ ప్రింట్ విభాగం సిబ్బందికి అందజేశారు.ఇప్పటికే వరంగల్ కమిషనరేట్ సిబ్బందికి ఈ సిస్టంపై పూర్తిస్థాయిలో శిక్షణ అందించామని, ఇకపై నేరస్తులను పట్టుకోవడం మరింత సులువు అవుతుందని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ వివరించారు.

## నేతలను నిలుపుకొనేది ఎలా

**విజయవాడ, మే 17, ( వెలుతురు)**

వైసీపీ అధినేత జగన్ వరసగా సమావేశాలు పెడుతున్నప్పటికీ నేతలు మాత్రం పార్టీని వీడి వెళ్లిపోవడం ఆగడం లేదు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోతాడిపత్రి మున్సిపాలిటీ తప్ప దాదాపు అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు వైసీపీ పరమయ్యాయి. అయితే నాడు అధికారంలో ఉండటంతో పాటు క్యాడర్ కూడా పోటీ పడి పనిచేయడంతో అంతటి విజయం లభించింది. అదే సమయంలో మూడు చోట్ల జరిగిన గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాత్రం ఓటమిని చవి చూడాల్సి వచ్చింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నాటికి పరిస్థితి పూర్తిగా అందరికీ అర్థమయింది. కూటమికి అనుకూల వాతావరణం ఏర్పడిందని, వైసీపీకి ఇబ్బందికరమైన పరిస్థితులు వచ్చాయన్న అంచనాలు వినిపించాయి. కానీ జగన్ మాత్రం గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను పెద్దగా పట్టించుకోలేదు. వన్ మ్యాన్ షోతో రెండోసారి విజయం సాధించాలని భావించారు. ఎవరు చెప్పినా తలకెక్కించుకోకపోవడంతోనే గత ఎన్నికల్లో పదకొండు స్థానాలకు పరిమితమయ్యారు. ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత నేతలతో పాటు స్థానిక సంస్థల నేతలు



కూడా ఒక్కరూ మిగలడ లేదు. ఇప్పటికే చాలా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలూ కూటమి పరమయ్యాయి. ఛైర్మన్లు, మేయర్లు వారంతట వారే స్వచ్ఛందంగా రాజీనామాలు చేస్తున్నారు. కూటమి అభ్యర్థి ఛైర్మన్ గానో, మేయర్ గానో ఎన్నిక కావడానికి అవసరరమైన మార్గాన్ని వారే సుగమం చేస్తున్నారు. కావాల్సినంత బలం ఉన్నప్పటికీ పార్టీ వీడే వారి సంఖ్య ఎక్కువగా ఉంది.ఇక స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ఆపేందుకు వరసగా తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో సమావేశాలు నిర్వహించారు. వచ్చేది మన ప్రభుత్వమేనని, అప్పుడు కూడా పదవులు ఇతస్ష్మని భరోసా ఇస్తున్నారు. విశాఖ కార్పొరేటర్లతో సమావేశం అయి క్యాంపులకు తరలించినా చివరకు జగన్ మాటలను పెడచెవిన పెట్టి కార్పొరేటర్లు పార్టీని వీడి వెళుతున్నారు. జగన్ ఎంత నమ్మకంగా వచ్చేది మన ప్రభుత్వమేనని చెబుతున్నప్పటికీ ద్వితీయ శ్రేణి నేతలు విస్మరించడం లేదని అనడానికి ఇదొక నిదర్శనం అని చెప్పాలి. జగన్ సొంత జిల్లాలో కూడా నేతలు ఎవరూ ఉండటం లేదు. కడప మేయర్ ను ప్రభుత్వం తొలిగిస్తే, మేయర్ మున్సిపల్ ఛైర్మన్ మాత్రం తనంతట తానే తప్పుకున్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచినా వారు సంతృప్తికరమైన పాలన అందించలేకపోయామని అంటున్నారు. తాము మేయర్ గా ఉన్నా, చైర్మన్లుగా ఉన్నా తమకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వలేదని, కనీసం తమ కార్పొరేషన్లకు, మున్సిపాలిటీలకు నిధులు కూడా జగన్ ఇవ్వలేకపోయారని, ఎన్నికల్లో తాము డబ్బు ఖర్చు పెట్టి గెలిచి కూడా నిధులు లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడ్డామని చాలా మంది అంటున్నారు. ఎక్కువ మంది నేతలు పార్టీని వీడి వెళ్లడానికి ఆర్థికపరమైన ఇబ్బందులే కారణమి అంటున్నారు. అందుకే జగన్ ఎంత బుజ్జగించినా తాము మాత్రం ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కూటమి పార్టీల వైపు మొగ్గు చూపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## జల్సాలకు అలవాటు పడి మోసాలు

- కార్లు అద్దెకు నడుపుతూ యజమానులకు టోకరా

**విజయవాడ, మే17( వెలుతురు):**
చాలామంది పేకాట, బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకొని అప్పుల పాలవుతున్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతుండగా.. మరికొందరు ఈజీ మనీ కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. పేకాట, ఆన్‌లైన్ బెట్టింగ్, మద్యంకు బానిసైన ఓ వ్యక్తి కార్లు రెంటు-కు తీసుకొని.. యజమానులకు టోకరా వేశాడు. ఈఘటన విజయవాడలో చోటు-చేసుకుంది. అప్పుల ఊబిలో కూరుకుపోయిన కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతుండగా.. మరికొందరు ఈజీ మనీ కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. పేకాట, ఆన్‌లైన్ బెట్టింగ్, మద్యంకు బానిసైన ఓ వ్యక్తి కార్లు రెంటుకు తీసుకొని.. యజమానులకు టోకరా వేశాడు. ఈఘటన విజయవాడలో చోటు-చేసుకుంది.ట్రావెల్స్ తిప్పే యజమానులను సాయిరాం టార్గెట్ చేశాడు. సాయిరాం విజయవాడలోని పలు ప్రాంతాల్లో కార్ రెంటుకు తీసుకుని.. మొదట్లో ఒకటి, రెండు అద్దెలు కరెక్టుగా ఇచ్చేవాడు. నమ్మకం కుదిరాక పది రోజులు ఊరు వెళ్తున్నాను అని చెప్పి.. కార్లు తీసుకెళ్లి వేరే వేరే ప్రాంతాల్లో తాకట్టు- పెట్టేవాడు. వచ్చిన డబ్బుతో జూదాలు ఆడేవాడు. విజయవాడ పెనమలూరులో నివాసం ఉంటున్న కుందేటి సాయిరాం అనే వ్యక్తి పేకాట, ఆన్ లైన్ బెట్టింగ్ సహా మద్యంకు బానిసయ్యాడు. విజయవాడ కుమ్మరి పాలెం ప్రాంతానికి చెందిన కళ్యాణ్ అనే ట్రావెల్స్ యజమాని దగ్గర మార్చి 13వ తారీఖున మారుతి స్విఫ్ట్ డిజైర్ కారును సాయిరాం అద్దెకు తీసుకున్నాడు. కారు ఇంతకీ తిరిగి ఇవ్వకపోవడంతో.. ట్రావెల్స్ యజమాని కళ్యాణ్ భవానిపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తులో భాగంగా పడమట, పెనమలూరు పోలీసు స్టేషన్లలో కూడా కేసులు నమోదైనట్లు- తేలింది. విజయవాడలో పలు ప్రాంతాల్లో కార్లు రెంటు-కు తీసుకొని రూ.50 లక్షల టోకరా వేశాడని తెలిసింది. పోలీసులు సాయిరాం కోసం గాలిస్తున్నారు.

## తిరుపతి గంగమ్మ జాతరకు అరుదైన గుర్తింపు

- పాఠ్యాంశంగా చేర్చిన తమిళనాడు ప్రభుత్వం



**తిరుపతి, మే17( వెలుతురు):**
రాయలసీమలో సుప్రసిద్ధ జాతరగా పేరొందిన తిరుపతి తాతయ్యగుంట 'గంగమ్మ జాతర'కు అరుదైన గౌరవం దక్కింది. పాఠ్య పుస్తకాలలో జాతరను పాఠ్యాంశంగా తమిళనాడు ప్రభుత్వం పెడుతోంది. పదో తరగతి తెలుగు రీడర్‌లో గంగ జాతర పాఠ్యాంశం ఉంటుంది. ఎస్వీ యూనివర్సిటీ ప్రొఫెసర్ పేట శ్రీనివాసులు రెడ్డి రాసిన గంగ జాతరను తమిళనాడు సర్కార్ పాఠ్యాంశంగా ముద్రించింది. జానపద సాహిత్యాన్ని ఆదరించిన తమిళనాడు ప్రభుత్వానికి రచయిత పేటశ్రీ ధన్యవాదాలు తెలిపారు. తిరుపతి గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ 2023లో ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. గంగమ్మ తల్లి జాతరకు దాదాపు తొమ్మిది శతాబ్దాల గొప్ప చరిత్ర ఉంది. గంగమ్మను శ్రీ వేంకటేశ్వర స్వామి చెల్లెలుగా భావిస్తారు. శ్రీవారికి స్వయాన చెల్లెలుగా టీ-టీ-డీ నుంచి గంగమ్మ సారె అందుకుంటోంది. సనాతన సంప్రదాయాలు, సంస్కృతిని అనుసరిస్తూ జాతరలో రోజుకో వేషం ధరిస్తూ ఏడు రోజుల పాటు- భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. దుష్టుల నుంచి స్త్రీలను కాపాడటానికి స్వయానా అమ్మవారు వివిధ వేషాలతో సాక్షాత్కరించిందన్న విశ్వాసంతో భక్తులు మొక్కులు చెల్లించుకొంటు-న్నారు. మాతంగి వేషంలో మగవారు మహిళల దుస్తులతో నృత్యం చేస్తూ.. అమ్మవారిని దర్శించుకోవడం జాతరలో ప్రత్యేక ఆకర్షణ. ప్రతి ఏడాది చైత్రమాసం చివరి వారంలో ఏడు రోజుల పాటు- జాతర జరుగుతుంది.

## వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృతి

- కాకినాడలో ముగ్గురు, శ్రీకాకుళంలో ఒకరు మృత్యువాత




**విజయవాడ, మే17( వెలుతురు):**
వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణంచెందారు. కాకినాడలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తుని హైవేపై ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. వేగంగా ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న వారు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు ప్రారంభించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్ కి తరలించారు. మృతులు రాజమండ్రి అపోలో ఫార్మసి సిబ్బందిగా పోలీసులు గుర్తించారు. శుక్రవారం రాజమండ్రి నుంచి విశాఖపట్నంలో మీటింగ్ కి వెళ్లి, అనంతరం తిరిగి రాజమండ్రికి వస్తుండగా అర్ధరాత్రి ప్రమాదం చోటు-చేసుకుంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు తెలిపారు. మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. తమ ఆత్మీయులు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో గుండెలవిసేలా రోదిస్తున్నారు. ఇకపోతే శ్రీకాకుళం జిల్లాలో మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రూరల్ మండలంలోని జాతీయ రహదారిలో నీలం జూట్ మిల్ దగ్గర ట్రావెల్ బస్సును లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఈ ఘటనలో 15 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్స్‌లో రిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో బస్సుతో సహా నాలుగు లారీలు ధ్వంసమయ్యారు. శ్రీకాకుళం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బరంపురం నుంచి శ్రీకాకుళం వెళ్తున్న ట్రావెల్ బస్సును ఓ గ్రానైట్ లారీ ఢీట్టింది. దాంతో వెనకాలే ఉన్న మరో గ్రానైట్ లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. సడన్ బ్రేక్ కారణంగా వెనుకనున్న లారీ క్యాబిన్‌పై ఓ గ్రానైట్ బ్లాక్ పడింది. లారీ క్యాబిన్‌లో ఇరుక్కుని డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటనలో మొత్తంగా బస్సుతో సహా నాలుగు లారీలు ధ్వంసం అయ్యాయి. ఈ ప్రమాదం కారణంగా జాతీయ రహదారిలో ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు వచ్చి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

# దుర్గగుడిలో అడగడుగునా దోపిడీ



**విజయవాడ, మే17( వెలుతురు):**
బెజవాడ దుర్గమ్మ.. ఎంతోమందికి ఆరాధ్య దైవం. అమ్మవారి దర్శనం కోసం ఏపీలోని వివిధ జిల్లాల నుంచే కాకుండా.. వేరే రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. కానీ.. అమ్మవారి సన్నిధిలో దోపిడీ చూశాక ముక్కున వేలేసుకుంటున్నారు. కొండపైకి వెళ్లడం మొదలు.. కిందకు వచ్చేదాకా భక్తులను దారుణంగా దోచుకుంటున్నారు.విజయవాడ ఇంద్రకీలాద్రి.. ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రం. కానీ ఇప్పుడు దోపిడీకి కేంద్రంగా మారిందనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా అక్కడ వ్యాపారులు, సిబ్బంది భక్తుల జేబులకు చిల్లు పెడుతున్నారు. కొండపైకి ఎక్కడం మొదలు.. కిందకు దిగే వరకు.. ప్రతీచోట డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఇందుకు అధికారులు సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.అమ్మవారి కొండపైకి వెళ్లడానికి ఉచిత బస్సులు ఏర్పాటు చేశారు. కానీ.. అవి సరిపడా లేవు. ఎప్పుడో వస్తున్నాయి. ప్రస్తుతం ఎండాకాలం కావడంతో.. భక్తులు వేడికి తాళలేక.. ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. వారధి కింద నుంచి కొండపైకి వెళ్లడానికి సెవెన్ సీటర్ వాహనాలను నడుపుతున్నారు. వీటిల్లో ఎక్కించడానికి అక్కడ విధులు నిర్వహించే ఆలయ సిబ్బంది సహకరిస్తున్నారు. అటు ఘాట్ రోడ్డు ప్రారంభంలో ఉండే సిబ్బంది కూడా.. భక్తుల వాహనాలకు ఆంక్షలు పెడుతున్నారు. కానీ.. కొండపైకి వచ్చే ప్రైవేటు వాహనాలను మాత్రం ఆపడం లేదు. వీటిల్లో ఒక్కో భక్తుడి నుంచి రూ.20 వసూలు చేస్తున్నారుఏదోలా కొండపైకి వచ్చిన భక్తులు.. అక్కడా దోపిడీకి గురవుతున్నారు. సాధారణంగా రూ.20 ఉండే వాటర్ బాటిల్‌ను రూ.30కి విక్రయిస్తున్నారు. ఇందేటని ప్రశ్నిస్తే.. ఇష్టం ఉంటే కొనుక్కో.. లేదంటే లేదు.. అని గద్దిస్తున్నారు. కూల్ డ్రింక్స్ విక్రయాల పరిస్థితి గురించి చెప్పాల్సిన అవసరం లేదు. కొండపైన ఫొటోలు తీసేవారు కూడా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారు.గతంలో మాదిరిగా కాకుండా.. అమ్మవారి కొండపైకి ఎక్కడానికి లిఫ్ట్ ఏర్పాటు చేశారు. వృద్ధులు, వికలాంగులు, చిన్న పిల్లలు, వారి తల్లిదండ్రులను లిఫ్ట్‌లో పైకి తీసుకెళ్లాలి. కానీ.. అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. డబ్బులు వసూలు చేసి.. లిఫ్ట్‌లో ఎక్కిస్తున్నారనే ఆరోపమలు ఉన్నాయి. ఇటు కొండపైనుంచి కిందకు దిగడానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. భక్తులు ఎక్కువ సంఖ్యలో ఉండటంతో బస్సులు సరిపోవడం లేదు. దీంతో ప్రైవేటు వాహన యజమానులు అక్కడికి వచ్చి.. భక్తులకు మాయమాటలు చెప్పి.. వాహనాల్లో ఎక్కిస్తున్నారు.ఇలా ప్రతీచోట.. భక్తులు దోపిడీకి గురవుతున్నారు. అక కొండపైకి ఎక్కాక.. గతంలో మాదిరిగా లేదు. ఏది ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి నెలకొంది. దర్శనం తర్వాత భక్తులు బయటకు రావడానికి కూడా సరైన మార్గం లేదు. లడ్డూ ప్రసాదం ఎక్కడ విక్రయిస్తారో తెలియక చాలామంది నిరాశతో వెనుదిరుగుతున్నారు. సిబ్బందిని అడిగినా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వాపోతున్నారు.భక్తులు అమ్మవారికి తలనీలాలు సమర్పిస్తారు. ఇక్కడైతే.. మామూలు దోపిడీ లేదు. ఒక్కో భక్తుడి దగ్గర ఆలయ అధికారులు రూ.40 తీసుకొని టోకెన్ ఇస్తున్నారు. కానీ.. తీరా అక్కడికి వెళ్లాక రూ.100 ఇస్తేనే తలనీలాలు తీస్తున్నారు. ఇవ్వకపోతే.. బూతులు తిడుతున్నారు. ఆగమాగం తలనీలాలు తీస్తున్నారు. పుట్టు వెంట్రుకలు అయితే.. ఇంకా ఎక్కువ వసూలు చేస్తున్నారు.

# ఉగ్రవాదులను అప్పగిస్తేనే పాక్‌కు సింధు జలాలు




**న్యూఢిల్లీ, మే17( వెలుతురు):**
భారత్-పాకిస్థాన్ సంబంధాలలో సింధూ జలాల ఒప్పందం ఎప్పుడూ కీలకమైన అంశంగా ఉంది. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారత్ తీసుకున్న కఠిన చర్యలు, ముఖ్యంగా సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసే దిశగా అడుగులు వేయడం, పాకిస్థాన్‌ను ఒత్తిడిలోకి నెట్టివేసింది. ఈ నిర్ణయం పాకిస్థాన్ ఆర్థిక, వ్యవసాయ రంగాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. పాక్ ఇప్పుడు చర్చలకు సిద్ధమని ప్రకటిస్తూ భారత్‌ను ఒప్పందాన్ని పునఃసమీక్షించాలని వేడుకుంటోంది.సింధూ జలాల ఒప్పందం 1960లో భారత్, పాకిస్థాన్ మధ్య, ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం, సింధూ నదీ వ్యవస్థలోని ఆరు నదులను రెండు దేశాల మధ్య పంచుకున్నారు. బియాస్, రావి, సట్లెజ్ నదుల నీటిని భారత్‌కు, సింధూ, జీలం, చీనాబ్ నదుల నీటిని పాకిస్థాన్‌కు కేటాయించారు. ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య అనేక యుద్ధాలు, ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, దాదాపు ఆరు దశాబ్దాలుగా కొనసాగుతోంది. ఇది అంతర్జాతీయంగా విజయవంతమైన నీటి పంపిణీ ఒప్పందంగా పరిగణించబడుతుంది.పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుంది, ఇందులో సింధూ నదీ వ్యవస్థ నీరు ప్రధానమైన వనరు. దాదాపు 80% వ్యవసాయ భూములు ఈ నీటిపై ఆధారపడతాయి. భారత్‌లోనూ జమ్మూ-కాశ్మీర్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలు ఈ నదులపై ఆధారపడతాయి.2025లో జమ్మూ-కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి భారత్-పాకిస్థాన్ సంబంధాలలో మరోసారి ఉద్రిక్తతలను రేకెత్తించింది. ఈ దాడిని పాకిస్థాన్ మద్దతు ఉన్న ఉగ్రవాద సంస్థలు చేసినట్లు భారత్ ఆరోపించింది. ఈ సంఘటన తర్వాత భారత్ కఠిన వైఖరి అవలంబించి, సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసే దిశగా చర్యలు తీసుకోవడం ప్రారంభించింది.భారత్ తన నియంత్రణలో ఉన్న నదుల నీటిని పూర్తిగా ఉపయోగించుకునేందుకు, ఆనకట్టలు, జలాశయాల నిర్మాణాన్ని వేగవంతం చేసింది. జమ్మూ-కాశ్మీర్‌లో కొత్త జలవిద్యుత్ ప్రాజెక్టులను ప్రారంభించడం, నీటి ప్రవాహాన్ని నియంత్రించడం వంటి చర్యలు పాకిస్థాన్‌లో ఆందోళనను రేకెత్తించాయి. ఈ చర్యలు పాకిస్థాన్‌కు నీటి కొరతను సృష్టించే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.సింధూ నదీ వ్యవస్థ నీటిపై ఆధారపడిన పాకిస్థాన్ వ్యవసాయ రంగం ఈ చర్యల వల్ల తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉంది. పంజాబ్, సింధ్ ప్రాంతాలలో సాగునీటి కొరత ఏర్పడితే, ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గి, ఆర్థిక సంక్షోభం తీవ్రమవుతుంది. ఇప్పటికే ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న పాకిస్థాన్‌కు ఇది మరింత ఒత్తిడిని కలిగిస్తుంది. సింధూ జలాల ఒప్పందం అంతర్జాతీయ ఒప్పందం కావడంతో, దాన్ని రద్దు చేయడం లేదా ఉల్లంఘించడం వల్ల భారత్‌పై అంతర్జాతీయ ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. పాకిస్థాన్ ఈ అంశాన్ని ప్రపంచ బ్యాంకు, ఐక్యరాజ్య సమితి వంటి వేదికలలో లేవనెత్తేందుకు ప్రయత్నిస్తోంది. అయితే, భారత్ యొక్క దృఢమైన వైఖరి పాకిస్థాన్‌ను చర్చల బాట పట్టేలా చేసింది.పహల్గామ్ దాడి తర్వాత భారత్ తీసుకున్న చర్యలు పాకిస్థాన్‌ను దిక్కుతోచని స్థితిలోకి నెట్టాయి. ఒప్పందాన్ని పునఃసమీక్షించాలని, చర్చలకు సిద్ధమని పాకిస్థాన్ ప్రకటించడం దీనికి నిదర్శనం. గతంలో ఉగ్రవాదంపై భారత్ ఆరోపణలను తోసిపుచ్చిన పాకిస్థాన్, ఇప్పుడు దౌత్యపరమైన చర్చల ద్వారా సమస్యను పరిష్కరించేందుకు ఆసక్తి చూపుతోందిపాకిస్థాన్ తన ఆర్థిక, వ్యవసాయ సమస్యలను అంతర్జాతీయంగా లేవనెత్తి, భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నిస్తోంది. చైనా, సౌదీ అరేబియా వంటి మిత్ర దేశాల మద్దతును కోరుతూ, సింధూ జలాల సమస్యను రాజకీయంగా ఉపయోగించే అవకాశాన్ని వెతుకుతోంది.భారత్ తన నియంత్రణలో ఉన్న నదులపై జలవిద్యుత్ ప్రాజెక్టులను వేగవంతం చేస్తోంది. కిష్త్వార్, రత్లే వంటి ప్రాంతాలలో కొత్త ఆనకట్టల నిర్మాణం, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం వంటి చర్యలు పాకిస్థాన్‌కు నీటి ప్రవాహాన్ని తగ్గించే అవకాశం ఉంది.సింధూ జలాల ఒప్పందంపై భారత్ తీసుకున్న కఠిన నిర్ణయం పాకిస్థాన్‌ను ఆర్థిక, వ్యవసాయ సంక్షోభం వైపు నెట్టివేసింది. అయితే, ఈ ఉద్రిక్తత అంతర్జాతీయ ఒత్తిడిని, రాజకీయ సవాళ్లను తెచ్చే అవకాశం ఉంది. రెండు దేశాల మధ్య దౌత్యపరమైన చర్చలు, సమన్వయం ఈ సమస్యను పరిష్కరించడంలో కీలకం కానుంది.

# ఎన్ ఆర్ ఐలకు అమెరికా షాక్




**హైదరాబాద్, మే17( వెలుతురు):**
NRIలకు అమెరికా మరో బిగ్ షాక్ ఇవ్వబోతుంది. అమెరికా పార్లమెంటులో కొత్త బిల్లు ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమవుతోంది డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం. రిపబ్లిక్ పార్టీ కొత్తగా ఒక పన్ను చట్టాన్ని తీసుకురావాలని చూస్తోంది. ఇదే జరిగితే అమెరికాలోని లక్షలాది మంది భారతీయులకు పెద్ద ఎదురుదెబ్బ.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'ది వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్' పేరుతో కొత్త పన్ను చట్టాన్ని తీసుకురావాలని భావిస్తున్నారు. అమెరికాలో ఉన్న విదేశీయులు, ముఖ్యంగా భారతీయులు పంపే నగదు బదిలీలపై 5 శాతం పన్ను విధించాలని ఆయన సూచించారు. ఈ కొత్త రెమిటెన్స్ పన్ను ప్రతిపాదన ప్రస్తుతం అమెరికా ప్రతినిధుల సభలో బిల్లుగా ప్రవేశపెడతారు. ఇది అమల్లోకి వస్తే, అమెరికాలో పనిచేస్తున్న H-1బీ వీసాదారులు, గ్రీన్ కార్డు కలిగినవారు, తాము పంపే డబ్బుపై 5 శాతం అదనపు భారం మోపాల్సి వస్తుంది.రియల్ ఎస్టేట్, విద్య, వైద్య ఖర్చుల కోసం తమ దేశానికి డబ్బు పంపే డబ్బులపై భారీగా భారం పడనుంది. అమెరికాలో ఉన్న భారతీయులు.. స్వదేశంలో ఉన్న తమ వారికి 11వందల 60 డాలర్లు అనగా దాదాపు రూ.లక్ష పంపిస్తే, అందులో ఐదు శాతం.. రూ.5వేలను పన్నుగా చెల్లించాలి. హెచ్-1బీ, ఎఫ్-1 లేదా జే-1 వీసాదారులు, గ్రీన్ కార్డుదారులు, తగిన గుర్తింపు పత్రాలు లేనివారు నగదు బదిలీలు చేసినప్పుడు ఈ పన్ను చెల్లించాల్సిందే..! అమెరికా పార్లమెంటులో సమర్పించబోయే ఈ కొత్త బిల్లు 389 పేజీల పొడవు ఉంది. పేజీ నంబర్ 327లో ఒక లైన్ రాసి ఉంది. అమెరికా పౌరుడు కాకపోతే, US వెలుపలకు పంపిన డబ్బుపై 5 శాతం పన్ను విధించడం జరుగుతుంది.ప్రపంచ బ్యాంకు తాజా నివేదిక ప్రకారం, రెమిటెన్స్ రూపంలో అత్యధికంగా ఆదాయం పొందే దేశంగా భారత్ 2008 నుంచి మొదటిస్థానంలో కొనసాగుతోంది. ప్రస్తుత ఏడాది ప్రపంచ మొత్తం రెమిటెన్స్‌లలో 14 శాతం భారత్‌కు వచ్చిందని అంచనా. అమెరికా ప్రభుత్వ నిర్ణయం, లక్షలాది మంది భారతీయ ప్రవాసులకు ఆర్థికంగా కొత్త భారంగా మారే అవకాశముంది.ఇది ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. అమెరికాలో దాదాపు 45 లక్షల మంది భారతీయులు నివసిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది H-1B లేదా L-1 వీసాపై, గ్రీన్ కార్డ్ హోల్డర్లు ఉన్నారు. ఈ వ్యక్తులు ప్రతి నెలా ఇంటికి డబ్బు పంపుతారు. కొన్నిసార్లు వారి తల్లిదండ్రుల మందుల కోసం, కొన్నిసార్లు వారి సోదరి, సోదరుల చదువు కోసం, కొన్నిసార్లు ఎవరికైనా వివాహానికి సహాయం చేయడానికి.. ఇలా పంపించే వాటన్నింటిపై ట్రంప్ ప్రభుత్వం పన్ను విధించబోతోంది.2023-24 సంవత్సరంలో, భారతదేశం అమెరికా నుండి 32 బిలియన్ డాలర్ల రెమిటెన్స్‌ను అందుకుంది. దీనిపై మనం 5% పన్ను విధిస్తే, భారతీయులు ఏటా దాదాపు 1.6 బిలియన్ డాలర్ల అదనపు భారాన్ని మోయవలసి ఉంటుంది. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే, మీరు రూ. 5,000 లేదా రూ. 5 లక్షలు పంపినా, ప్రతి బదిలీపై ఈ పన్ను విధించడం జరుగుతుంది. మే 26 నాటికి అమెరికా ప్రతినిధుల సభలో బిల్లు ఆమోదం పొందేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. జూలై 4 (అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం) నాటికి దీనిని చట్టంగా మార్చడానికి ప్రయత్నాలు జరుగుతాయి. అంటే, అది ఆమోదం పొందితే, జూలై నుండే డబ్బు పంపడంపై 5% పన్ను ప్రారంభమవుతుంది

# సంక్షేమం తెలంగాణను సంక్షోభంలోకి నెట్టారు

- మాజీ ఎంపి మాలోత్ కవిత



**మహబూబాబాద్, మే17( వెలుతురు):**
రైతు సంక్షేమంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగిందని , కానీ కాంగ్రెస్ వచ్చాక దానిని పూర్తిగా విస్మరించారని మాజీ ఎంపీ మాలోత్ కవిత అన్నారు. సకల జనుల అభ్యున్నతే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగిందని శనివారం నాడిక్కడ అన్నారు. రైతుల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. రైతులకు అండగా నిలిచేలా పెట్టుబడి పథకం దేశం ఎక్కడైనా అమలు చేస్తున్నారా చెప్పాలన్నారు. కానీ కాంగ్రెస్ సంక్షేమాన్ని తుంగలో తొక్కిందని అన్నారు. కెసిఆర్ పథకాలు ఎందుకు అమలు చేయడం లేదో కాంగ్రెస్ నేతలు చెప్పాలన్నారు. కాంగ్రెస్ నేతలు ప్రజలను మభ్యపెట్టలేరని అన్నారు. ప్రతి వర్గానికి చేదోడువాదోడుగా నిలిచేలా పథకాలు అమలు చేసిన ఘనత మాజీ సిఎం కెసిఆర్‌దని అన్నారు. నాయకులు తమ స్వలాభం కోసం, స్వార్థం కోసం సిద్ధాంతాలను విస్మరించడం వల్లే బిఆర్ఎస్ ఓడిందని స్పష్టం చేశారు. తండాలన్నీ కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేసి ఎన్నికలు జరిపిన ఘనత కెసిఆర్‌దన్నారు. ఇకపోతే ఏటా వర్షాకాలంలో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం మాయమయ్యిందని అన్నారు. అడవుల విస్తీర్ణం తగ్గడంతో వర్షాలు సమృద్ధిగా కురువడం లేదన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలంటే అందరూ మొక్కలు నాటడమే మార్గమని కెసిఆర్ గుర్తించారని అన్నారు. రైతులు వర్షంపై అధారపడి పంటలు పండిస్తారని వానలు కురవాలంటే మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని తెలిపారు.

# ముంబై విమానాశ్రయానికి బాంబు బెదరింపు

- బెదిరింపు మెయిల్ రాకతో పోలీసుల అప్రమత్తం




**ముంబై, మే17( వెలుతురు):**
ముంబై విమానాశ్రయ పోలీసులకు బాంబు బెదిరింపు ఇమెయిల్ వచ్చింది. ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం, ప్రసిద్ధ తాజ్ మహల్ ప్యాలెస్ హోటల్ ను పెల్చేస్తామని బెదిరింపులు వచ్చినట్లు తెలుస్తోంది. సమాచారం ప్రకారం, ఈ ఇమెయిల్ నేరుగా పోలీసుల అధికారిక ఇమెయిల్ ఐడికి పంపబడింది. ఉగ్రవాది అఫ్జల్ గురు, సాయిబాబు శంకర్ ఉరిశిక్షలను బెదిరింపు మెయిల్‌లో దుండగులు ప్రస్తావించినట్లు సమాచారం. వారిద్దరిని అన్యాయంగా ఉరితీశారని ఆరోపిస్తూ..ముంబైలోని రెండు ప్రముఖ ప్రదేశాలపై దాడులు చేస్తామని బెదిరించినట్లు- అధికార వర్గాలు తెలిపాయి. బెదిరింపు ఈమెయిల్ అందిన వెంటనే ముంబై పోలీసులు రంగంలోకి దిగి సమగ్ర దర్యాప్తు ప్రారంభించారు. విమానాశ్రయం, హోటల్ ప్రాంగణాలను స్కాన్ చేయడానికి బృందాలను నియమించారు. రెండు ప్రదేశాలలో భద్రతను పెంచారు. ముంబైలోని కీలక ప్రదేశాలలో నిఘా పెంచినట్లు అధికారులు తెలిపారు. అయితే, ప్రస్తుతానికి ఎటు-వంటి అనుమానాస్పద వస్తువులు గుర్తించలేదని అధికారులు చెప్పారు. ఈమెయిల్ ద్వారా బెదిరింపు వెనుక ఉన్న వ్యక్తిని గుర్తించడానికి అధికారులు ప్రస్తుతం దర్యాప్తు చేపట్టారు.

# ఆపరేషన్ సిందూర్‌కు మద్దతు

- అనంతలో తిరంగా ర్యాలీ
- భారత్ సత్తా చాటిందన్న మంత్రి పయ్యావుల

**అనంతపురం, మే17( వెలుతురు):**
ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో దేశ సైనికులకు కృతజ్ఞతలు తెలుపుతూ అనంతపురంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా.. జాతీయ జెండా చేత పట్టు-కుని నగర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్.. ఎమ్మెల్యేలు దగ్గుపాటి, పల్లె సింధూర, బండారు శ్రావణి ఇతర ప్రజా ప్రతినిధులు సహా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ జగదీష్ ,మాజీ సైనికులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నగరంలోని ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్ నుండి సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న జాతీయ జెండా స్తంభం వరకు జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచానికి మన త్రివిధ దళాల సత్తా చాటామన్నారు. ఉగ్రవాదం పేరుతో దేశాభివృద్ధిని అడ్డుకునే కుట్రలు, కుతంత్రాలు దేశాన్ని ఏమీ చేయలేవన్నారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మన దేశ సైన్యం శక్తి ఏంటన్నది యావత్ దేశానికి తెలిసిందన్నారు. పెహల్గాంలో అమాయక పర్యాటకుల ప్రాణాలు తీస్తే.. మన సైనికులు కేవలం ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే దాడులు చేశారన్నారు. గుంటూరులో ఆపరేషన్ సింధూర్ సైనికులకు మద్దతుగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మేయర్ కోవెలమూడి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. ర్యాలీకి భారీగా హాజరైన ప్రజలు.. జాతీయ జెండాలతో నగరవీధులలో ర్యాలీ నిర్వహించారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పహల్గాంలో ఉగ్రవాదుల దాడి అత్యంత దుర్మార్గం అని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదులను అంతం చేశామనన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న సైన్యానికి హట్సాఫ్ అని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన మురళీ నాయక్ త్యాగాన్ని దేశ ప్రజలు మర్చిపోరన్నారు. ఎన్డీఏ ప్రభుత్వానికి దేశ రక్షణే మొదటి ప్రాధాన్యం అని పెమ్మసాని చెప్పుకొచ్చారు.

# ఉద్యోగుల బదిలీకి మార్గదర్శకాలు...

**విశాఖపట్టణం, మే17( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు మార్గదర్శకాలు విడుదలయ్యాయి. మే 16 నుంచి జూన్ 2వ తేదీ వరకు ఉద్యోగుల బదిలీలపై ఉన్న ఆంక్షల్ని సడలించారు. ఒకేచోట ఐదేళ్లు పనిచేసిన వారిని తప్పనిసరిగా బదిలీ చేయడంతో పాటు ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు. ఏపీలో ఉద్యోగుల బదిలీలకు మార్గదర్శకాలు విడుదల ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జూన్ 2వ తేదీ వరకు ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని సడలిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు, పోస్టింగ్‌లకు సంబంధించిన మార్గదర్శకాలను ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి జారీ చేశారు.ఏపీలో జూన్ 3వ తేదీ నుంచి ఉద్యోగుల బదిలీలపై మళ్లీ నిషేధం అమల్లోకి వస్తుందని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మే 16 నుంచి జూన్ 2లోగా బదిలీ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. తాజా బదిలీల నుంచి ఉపాధ్యాయులు, పోలీసులు, ఎక్సైజ్ సిబ్బందిని మినహాయించారు. మే 31వ తేదీ నాటికి ఒకేచోట ఐదేళ్లు పనిచేసిన ఉద్యోగులు తప్పనిసరిగా వారు పనిచేసే స్థానాల నుంచి బదిలీ కావాల్సి ఉంటుంది. ఐదేళ్లు పూర్తికాని ఉద్యో గులు కూడా బదిలీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.ఏడాదిలోపు అంటే 2026 మే 31లోపు రిటైర్ అయ్యే ఉద్యోగులను బదిలీ చేయరు. వారు ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్నా ప్రస్తుత స్థానంలోనే కొనసాగిస్తారు. రిటైర్మెంట్ దగ్గర పడిన అభ్యర్థులు స్వయంగా కోరుకున్నా, పరిపాలన కారణాలతో బదిలీ చేయొచ్చు. ఉద్యోగి బదిలీ కోసం ఒక చోట అన్ని కేడర్లలో పనిచేసిన కాలాన్నియూనిట్‌గా పరిగణిస్తారు. ఉద్యోగి పనిచేసిన నగరం, పట్టణం గ్రామంలో ఎక్కడ ఏ స్థాయిలో పనిచేసినా ఒకే యూనిట్‌గా పరిగణిస్తారు.ఒకే కార్యాలయం అనే నిర్వచనం ఐదేళ్ల నిబంధనకు వర్తించదు. ఉద్యోగుల బదిలీల్లో కంటి చూపు సమస్యలు ఉన్నవారికి తొలి ప్రాధాన్యం ఇస్తారు.మానసిక వైకల్యం ఉన్న పిల్లల్ని కలిగి ఉన్న ఉద్యోగులకు వారికి వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్న నగరం, పట్టణానికి బదిలీ కోరితే ప్రాధాన్యమిస్తారు.గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లకు పైగా పనిచేసిన వారికి, 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న వారికి బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు. ఉద్యోగితో పాటు , ఉద్యోగి జీవిత భాగస్వామి, వారిపై ఆధారపడిన పిల్లల్లో ఎవరికైనా క్యాన్సర్, ఓపెన్ హార్ట్ సర్జరీ, న్యూరోసర్జరీ, కిడ్నీ




మార్పిడి వంటి దీర్ఘకాలిక వ్యాధులుంటే వైద్య సదుపాయాలున్న చోటుకు బదిలీకి ప్రాధాన్యం ఇస్తారు. కారుణ్య నియామకం కింద నియమితులైన వితంతు మహిళా ఉద్యోగులకు బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు.

**పదోన్నతిపై బదిలీ తప్పనిసరి**

పదోన్నతి పొందాల్సిన ఉద్యోగులు తప్పనిసరిగా ప్రస్తుత స్థానం నుంచి బదిలీ అవుతారు.బదిలీ కావాల్సిన స్థానంలో పదోన్నతికి సంబంధించిన పోస్టు లేకపోతే మాత్రమే ప్రస్తుత స్థానంలో కొనసాగుతారు.దృష్టి సమస్యలు ఉన్న ఉద్యోగులను బదిలీ నుంచి మినహాయిస్తారు.ఉద్యోగి స్వయంగా బదిలీ కోరితే, సాధ్యమైనంత వరకు వారు ఎంపిక చేసుకున్నచోట ఖాళీ ఉంటే అవ కాశం కల్పించవచ్చు. దంపతులిద్దరూ ప్రభుత్వ ఉద్యోగు లైతే, వారిని ఒకేచోట లేదా దగ్గరగా ఉండే చోట్ల నియమించేలా బదిలీ చేయాలి.

**ఏజెన్సీలకు ప్రాధాన్యత..**

నోటిఫైడ్ ఏజెన్సీ ప్రాంతాల్లోని ఖాళీలను మార్గదర్శకాలు జారీచేసిన ప్రభుత్వం, ఏజెన్సీ ప్రాంతాల్లోని ఖాళీల భర్తీ చేయడానికి ప్రాధాన్యం ఇవ్వాలని మార్గ దర్శకాల్లో సూచించింది. ఐటీడీఏల్లో ఉద్యోగుల బదిలీలు పూర్తైన తర్వాత నాన్-ఐటీడీఏ పోస్టులు నింపాలి. ఐటీడీఏ ప్రాంతాలతోపాటు మారుమూల, వెనకబడిన ప్రాంతాల్లోని ఎక్కువ ఖాళీలున్న ప్రాంతాలకు బదిలీల్లో ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. ఐటీడీఏ ప్రాంతాల్లోని లోకల్, జోనల్ క్యాడ ర్లలో పనిచేసే ఉద్యోగుల్లో రెండేళ్లకు పైగా పనిచేసిన వారిని ఎంపిక చేసుకున్న స్టేషన్ కు బదిలీ చేయొచ్చు. ఏజెన్సీ ప్రాంతాల్లో 50 ఏళ్లలోపు వారినే నియమించాల్సి ఉంటుంది. ఐటీడీఏ ప్రాంతాల్లో ఇప్పటి వరకు పనిచేయని వారిని, మైదాన ప్రాంతాల్లో వాళ్ళు పని చేసిన కాలాన్ని అవరోహణ క్రమంలో పరిగణలోకి తీసుకుని ఏజెన్సీ ప్రాంతాలకు బదిలీ చేయాలి. ఐటీడీఏ ప్రాంతం నుంచి బదిలీ అయిన వారి స్థానంలో... బదిలీపై వచ్చే అధికారి రిపోర్ట్ చేసిన తర్వాతే వారిని రిలీవ్ చేస్తారు. నాన్ ఐటీడీఏ ప్రాంతం నుంచి ఐటీడీఏ ప్రాంతంలో పోస్టింగ్ పొందిన ఉద్యోగులు గడువులోపు రిపోర్ట్ చేయాలి. అలా చేయకపోతే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారు.

**ఉద్యోగ సంఘాల నేతలకు అవకాశం**

గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలకు సంబంధించిన రాష్ట్ర, జిల్లా, డివిజన్/మండల స్థాయి నేతలకు మూడు టర్మ్‌లకు మినహాయింపు ఉంటుంది. ఆఫీస్ బేరర్లకు మూడు విడతలు పూర్తయ్యే వరకు లేదా ఒకే స్టేషన్లో 9 ఏళు పూర్తయ్యే వరకు కానీ బదిలీ చేయకూడదు. తాలూకా, జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ఆఫీస్ బేరర్ల జాబితా సంబంధిత కలెక్టర్ ద్వారా హెచ్ఓడిలకు పంపాల్సి ఉంటుంది. రాష్ట్ర సంఘం జాబితాను జీఏడీ ద్వారా మాత్రమే రాష్ట్రస్థాయి హెచ్ఓడీలకు పంపాల్సి ఉంటుంది.ప్రతి శాఖలో బదిలీల కోసం అంతర్గత కమిటీలను ఏర్పాటు చేసి, అభ్యర్థనలు పరిశీలించి ఉన్నతాధికారికి తగిన సిఫార్సులు చేయాలి. బదిలీ ప్రక్రియకు ఆయా విభాగాధిపతులే పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుంది. బదిలీ ప్రక్రియ పారదర్శకంగా, నిర్దేశిత కాలపరిమితిలోగా వివాదాలు, ఫిర్యాదులకు తావు లేకుండా చేయాల్సిన బాధ్యత విభాగాధిపతులపై ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు ఉల్లంఘిస్తే వాటిని తీవ్రంగా పరిగణిస్తారు.

# పాపం... ఇప్పట్లో బెయిల్ కష్టమే...

**విజయవాడ, మే17( వెలుతురు):**
మాజీ ఎమ్మెల్యే వంశీని కేసుల మీద కేసులు వెంటాడుతున్నాయా? ఇప్పట్లో ఆయనకు బెయిల్ లభించడం కష్టమేనా? ఒక కేసు తర్వాత మరో కేసు మీద పడుతుండడంతో ఇక ఆయన జైలు నుంచి బయటకొచ్చేది కష్టమేనా? అంటే అవుననే సమాధానం వస్తోందని రాజకీయవర్గాలు పేర్కొంటున్నాయివంశీపై తాజాగా నకిలీ ఇళ్ల పట్టాల కేసులో నూజివీడు కోర్టు రిమాండ్ విధించడంతో ఇక ఆయనకు ఇప్పట్లో బెయిల్ రానట్లే అన్న టాక్ ఏపీ రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది. అంతేకాదు..వంశీపై పోలీసులు మరో రెండు కేసులను నమోదు చేయడంతో ఆయన మెడకు ఉచ్చు బిగిసినట్లే అన్న చర్చ నడుస్తోంది. ఇంతకీ వంశీపై నమోదైన కేసులెన్నీ..గత ప్రభుత్వంలో చేసిన కొన్ని పనులు ఆయన్ని వెంటాడుతున్నాయా?వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని కేసులు వెంటాడుతున్నాయి. వంశీకి తాజాగా నూజివీడు కోర్టు రిమాండ్లో మరో రిమాండ్ విధించింది. బాపులపాడు మండలంలో నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసుకు సంబంధించి జరిగిన విచారణలో న్యాయస్థానం ఆయనకు ఈనెల 29 వరకు రిమాండ్ విధించింది. ఇదే కేసులో వంశీతో పాటు ఆయన ప్రధాన అనుచరుడు ఓలుపల్లి మోహన్ రంగారావుకు కూడా 14రోజుల రిమాండ్ విధించారు.మరోవైపు నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో వల్లభనేని వంశీపై పీటీ వారెంట్కు నూజివీడు కోర్టు అనుమతి ఇచ్చింది. వంశీపై వరుసగా కేసులు నమోదు అవడంతో పాటు రిమాండ్ ఖైదీగా విజయవాడ జైలులో కొనసాగుతున్నారు. ఇప్పటికే వంశీపై గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో 71వ నిందితుడిగా ఉన్నారు. ఆ కేసు నుంచి బయటపడేందుకు ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ను కిడ్నాప్ చేసి బెదిరించిన కేసులో ఏ1గా ఉన్నారు. మరోవైపు భూకబ్జా కేసుకు సంబంధించి వంశీపై మరో కేసు నమోదైంది.ఈ రెండు కేసుల్లో ఇప్పటికే వంశీకి బెయిల్ మంజూరు అయ్యింది. తాజాగా ఆయనపై గన్నవరం పోలీస్ స్టేషన్లో మరో కేసు నమోదు అయ్యింది. గన్నవరం నియోకజవర్గం కొండపాలూరులో జరిగిన అక్రమ క్వారీ గ్రావెల్ తవ్వకాలపై కేసు నమోదు చేశారు పోలీసులు. వంశీ,



అతని అనుచరులపై గనులశాఖ ఏడి ఫిర్యాదు మేరకు కేసు నమోదైనట్టు సమాచారం. మొత్తం 58 పేజీలతో గనులశాఖ అధికారులు ఫిర్యాదు చేశారు. దీనిపైన పిటి వారెంట్ కోర్టులో దాఖలు చేయాలని పోలీసులు నిర్ణయించారు.వల్లభనేని వంశీపై 2019 ఎన్నికలకు ముందు నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసు ఇదివరకే నమోదైనా..ఆ కేసును రీ ఓపెన్ చేయాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కోరారు. 2019లో వంశీ తన నియోజకవర్గంలోని 3 మండలాల్లో ఇళ్ల పట్టాలిచ్చారు. స్థలం ఎక్కడో చూపకుండా అప్పట్లో పట్టాలిచ్చారు. ఈ వ్యవహారం ఎన్నికలయ్యాక వెలుగుచూసింది. బాపులపాడు మండలంలో వెలుగుచూసిన నకిలీ ఇళ్ల పట్టాల ఉదంతం గన్నవరం, ఉంగుటూరు మండలాల్లో కూడా ఉందని తేలింది. తహసీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఈ పట్టాలిచ్చారన్నది వంశీపై అభియోగం. బాపులపాడు తహసీల్దార్పీఎస్ లో కేసు పెట్టారు. ఈ కేసు తర్వాతే వంశీ..జగన్కు దగ్గరకావడంతో ఆ తర్వాత కేసు మరుగున పడిపోయింది. అయితే గన్నవరం ఎమ్మెల్యే డిమాండ్తో ఈ కేసు రీ ఓపెన్చేసే పరిస్థితి కనిపిస్తోంది. అలాగే, అనుమతులు లేకుండా 210 కోట్ల మేర మట్టిని అక్రమంగా తరలించినట్లు విజిలెన్స్అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం కూడా నిర్ధారించినట్టు తెలుస్తోంది. దీనిపై కూడా కేసు పెట్టేందుకు సిద్ధమవుతున్నట్టు సమాచారం. వంశీ తప్పించుకోకుండా ఉండేందుకు కేసులన్నీ బనాయించే అవకాశం ఉందని తెలుస్తోంది.వల్లభనేని వంశీని కృష్ణలంక పోలీసు స్టేషన్కు తీసుకొచ్చిన సమయంలోనే ప్రభుత్వాసుపత్రి సమీపంలో నిఘా వర్గాలకు చెందిన అత్యున్నత అధికారులు భేటీ అయ్యారట. రెండు జిల్లాల్లో వంశీ చేసిన అరాచకాలేంటి? వాటికి సంబంధించి ఏమైనా ఫిర్యాదులు వచ్చాయా? వంటి వివరాలను సేకరించటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. వంశీ వ్యాపార కార్యకలాపాలు ఏంటి? వంశీ అనుచరులు, వారిపై ఉన్న వివాదాలు వంటి వాటిపై కూడా ఆరా తీస్తున్నారు.ఇలా ఒకదాని తర్వాత మరొకటి కేసులు నమోదు చేసి ఆయన్ని విజయవాడ జైలు నుంచి బయటకు రాకుండా కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా పావులు కదుపుతుందన్న చర్చ ఏపీ రాజకీయవర్గాల్లో కొనసాగుతోంది. ఒక కేసులో బెయిలొస్తే%ొ%మరో కేసును బనాయించి జైల్లోనే ఉండేవిధంగా ప్లాన్ చేస్తున్నారట. వైసీపీ హయాంలో ఆయన చేసిన అవినీతి చిట్టా మొత్తాన్ని వెలికితీయాలన్న ఆలోచనలో ఉందట కూటమి సర్కార్. మరి రానున్న రోజుల్లో వంశీ రాజకీయ భవిష్యత్ ఏంటన్నదది ఆసక్తికరంగా మారింది. వరుసు కేసులతో ఇలా రిమాండ్ ఖైదీగా విజయవాడ జైల్లోనే ఉంటారా లేక కొద్ది రోజుల తర్వాత బెయిల్ పై బయటకు వస్తారా అన్నది చూడాల్సి ఉంది.

## సమన్యాయం ఎక్కడ అంటున్న జనసైనికులు

**విజయవాడ, మే17( వెలుతురు):**
ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పదవుల విషయంలో అందరికీ సమాన న్యాయం చేయలేకపోతున్నారంటున్నారు. కేవలం కొందరికే పదవులు దక్కడంతో మిగిలిన వారు నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు. పార్టీ నాయకత్వంతో టచ్ లో ఉన్నావారితో పాటు ఎంపిక చేసిన కొందరికే నామినేటెడ్ పదవులు లభిస్తున్నాయంటున్నారు. ఇప్పటి వరకూ భర్తీ అయిన పోస్టుల్లో బీసీలకు, శెట్టి బలిజ సామాజికవర్గాలకు దక్కింది తక్కువేనని అంటున్నారు. ఎక్కువగా కాపు సామాజికవర్గానికి చెందిన నేతలకే పదవులు ఇవ్వడాన్ని కొందరు తప్పుపడుతున్నారు. గత ఎన్నికల్లో అన్ని సామాజికవర్గాలు కలసి పని చేస్తేనే హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ వచ్చిందన్న విషయాన్ని గుర్తుకు తెస్తున్నారు. గత ఎన్నికల్లో కూటమిగా ఏర్పడినప్పటికీ తమకు టిక్కెట్లు దక్కకపోయినా తాము చెప్పిన వారికి సీట్లు రాకపోయినా పార్టీ కోసం, పవన్ కల్యాణ్ కోసం పనిచేశామని అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం పవన్ కల్యాణ్ జనసేన పార్టీ కార్యాలయం చుట్టూ ప్రదిక్షిణలు చేసే వారికే ప్రాధాన్యత ఇస్తున్నారన్న



అసహనం ఎక్కువగా కనిపిస్తుంది. ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లాల్లో నామినేటెడ్ పదవుల భర్తీ మిగిలిన సామాజికవర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. కాపు సామాజివర్గమే గత ఎన్నికల్లో గెలిపించలేదని, కులాలు, మతాలకు అతీతంగా పనిచేయబట్టే అంతటి అద్భుతమైన విజయాన్ని సాధించామని అంటున్నారు. సోషల్ మీడియాలోనూ ఎక్కువగా ఈ ఎంపికపై వ్యతిరేకంగా పోస్టులు కనిపిస్తున్నాయి.. పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పవన్ కల్యాణ్ మాటలు ఆచరణలో కనిపించడం లేదంటున్నారు. నిజంగా క్షేత్రస్థాయిలో పని చేసిన వారికి పదవులు ఆశించకుండా పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షతోనే కసితో పనిచేశామని చెబుతున్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత పదవుల భర్తీ చూసిన వారికి ఎవరికైనా కాపులకు అధిక ప్రాధాన్యత మిస్తున్నట్లు స్పష్టంగా కనిపించడంతో మిగిలిన సామాజికవర్గాలు కొంత గుర్రుగా ఉన్నాయి. అయితే భర్తీ కావాల్సిన పోస్టులు చాలా ఉన్నాయని, దశలవారీగా అందరికీ అవకాశం కల్పిస్తామని పార్టీ నాయకత్వం చెబుతుంది. మొత్తం మీద పదవుల పంపకం మాత్రం జనసేన పార్టీలో కాక రేపుతుంది. వన్ బై వన్ వరసగా అందరికీ పోస్టులు దక్కుతాయని పవన్ కల్యాణ్ కూడా హామీ ఇస్తున్నారు. అంతవరకూ ఓపిక పట్టాలని కోరుతున్నారు.

# కన్నప్ప చరిత్ర తెలియని వారే తప్పు పడతారా ?

## మూవీ ప్రమోషన్‌లో మంచు విష్ణు ఆసక్తికర వ్యాఖ్యలు

నటుడు మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఓ పాడ్ కాస్ట్‌లో పాల్గొన్న విష్ణు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. కన్నప్ప సినిమా ఎలా ఉంటుందో తెలియకుండానే కొంతమంది ఇందులోని సన్నివేశాలను తప్పుపడుతూ సెన్సార్ బోర్డ్‌కు లెటర్లు రాశారు. అది తెలిసి వాళ్లకు మన చరిత్ర గురించి తెలియదని నవ్వుకున్నాను. శ్రీకాళహస్తి లోని అర్చకులందరికీ 'కన్నప్ప'ను చూపించాం. ఏమైనా పొరపాట్లు- ఉంటే చెప్పమని అడిగాం. ఇందులో ఒక్క ఫ్రేమ్ కూడా మార్చొద్దని వారు అన్నారు. 'భక్తి అంటే ఏంటో ఇందులో చూపించారుని ప్రశంసించారు. అదే నా బలం. ఈ చిత్రం కోసం అనుకున్న దానికంటే ఎన్నో రెట్లు ఎక్కువ ఖర్చు పెట్టాను. ఎంత అనేది మాత్రం చెప్పను. ఇటీవల ఎదురైన పరిస్థితుల వల్ల నేను బాధ పడ్డాను. బాధ అనేది చిన్న పదం అవుతుంది. ప్రస్తుతం నేను దేని గురించి ఆలోచించడం లేదు. మా నాన్న సంతోషంగా ఉండాలి. ఆయన పడిన కష్టానికి నేను ఆయనకు మంచి పేరు తీసుకురాకపోయినా ఫర్వాలేదు. కానీ.. ఆయనకు చెడ్డపేరు తీసుకురాకుడదు. అదే నా తపన. నేను ఇప్పుడు పూర్తిగా శివ భక్తుడిగా మారిపోయాను. ఆయన ధ్యానం చేసుకుంటున్నా కాబట్టి పాజిటివ్‌గా ఉండగలుగుతున్నాను. నేను, ప్రభాస్ చాలా క్లోజ్. అతడు ఎంత గొప్ప నటుడో అతడికి కూడా తెలియదు. ప్రభాస్‌లా చాలా తక్కువమంది ఉంటారు. కెరీర్ ప్రారంభంలో అందరూ సింపుల్‌గానే ఉంటారు. కానీ.. ఇంతపెద్ద స్టార్‌గా ఎదిగాక కూడా అలానే ఉండడం అతని గొప్పతనం. మేము ఎప్పటికీ సోదరులమే. రక్తం పంచుకొని పుట్టినవాళ్లే ఈరోజు నా పతనం కోరుకునేటప్పుడు.. నేను, ప్రభాస్ రక్తం పంచుకొని పుట్టకపోయినా నా మంచి కోరుకుంటున్నాడు. అందుకే ఎన్ని జన్మలకైనా అతడికి రుణపడి ఉంటాను. ఈ కథ కోసం ఎంతోమంది సాయం చేశారు. విజయేంద్రప్రసాద్ సలహాలు కూడా తీసుకున్నాను. మోహన్‌లాల్ పాత్ర అందరినీ సర్‌ప్రైజ్ చేస్తుంది. 'కన్నప్ప' భారీ స్థాయిలో విడుదల కానుంది. 2000లకు పైగా థియేటర్‌లలో దీన్ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. ఈ స్థాయిలో విడుదల అవుతున్నందుకు నాకెంతో ఆనందంగా ఉంది. ఈ విషయంలో ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్‌లకు థాంక్స్ చెప్పాలి. ఒక నటుడిగా మంచి పేరు సొంతం చేసుకోవాలన్నదే నా కోరిక అన్నారు.







# హాలీవుడ్ నటుడు టామ్ క్రూజ్‌తో నీహారిక

## నమ్మలేక పోతున్నానంటూ..ఎమోషనల్

ప్రపంచవ్యాప్తంగా యాక్షన్ ప్రియులు ఎంతగానో అభిమానించే టామ్ క్రూజ్‌ను కలవడం సంతోషంగా ఉందని నటి నీహారిక చెప్పారు. ఇది నిజమేనని నమ్మడానికి చాలా సమయం పట్టేలా ఉందని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. అంతేకాకుండా.. కలలో కూడా తాను ఇలాంటిది ఊహించలేదంటూ తన ఆనందాన్ని తెలియజేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. దీనిని చూసిన సినీ ప్రముఖులు, నెటిజన్లు.. నువ్వు సూపర్ లక్కీ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. హాలీవుడ్ ప్రముఖ నటుడు టామ్ క్రూజ్‌ను సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్, నటి నిహారిక కలిశారు. టామ్ క్రూజ్ నటించిన 'మిషన్ ఇంపాసిబుల్: ద ఫైనల్ రెకనింగ్' సినిమా ప్రీమియర్ యూకేలో జరిగింది. తమ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా వివిధ దేశాలకు చెందిన సోషల్‌మీడియా తారలను ఈ ప్రీమియర్ షోకు టీ-మ్ ఆహ్వానించింది. ఇందులో పాల్గొన్న నిహారిక.. టామ్ క్రూజ్‌తో ఫొటోలకు పోజులిచ్చారు. దీనికి సంబంధించిన ఒక ప్రత్యేక వీడియోను ఆమె ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా విశేష ప్రేక్షకాదరణను సొంతం చేసుకున్న 'మిషన్ ఇంపాసిబుల్' ఫ్రాంఛైజీల్లో భాగంగా రూపొందిన ఎనిమిదో చిత్రమిది. స్పై యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో క్రిస్టోఫర్ మేక్‌క్వారీ దీనిని రూపొందించారు. శనివారం ఈ సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా టామ్ క్రూజ్ కేన్స్ వేడుకల్లోనూ పాల్గొన్నారు. 'మిషన్ ఇంపాసిబుల్: ది ఫైనల్ రెకనింగ్' ను కేన్స్‌లో ప్రదర్శించారు. ఈ ప్రీమియర్ ముగిసిన తర్వాత ప్రేక్షకులు ఐదు నిమిషాల పాటు- నిలబడి చప్పట్లు- కొట్టడం విశేషం. దీంతో ఆయన భావోద్వేగానికి గురయ్యారు. తన సినీ ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. 'ఈ ఫ్రాంఛైజీలో నన్ను భాగం చేసినందుకు దర్శకుడికి కృతజ్ఞతలు. నా దశాబ్దాల ప్రయాణంలో నేను వేసిన ప్రతి అడుగుకు మీరు సహకరించారు. ఈరోజు ఇక్కడ కేన్స్‌లో ఇలాంటి అద్భుతమైన క్షణాలు గడుపుతానని కలలో కూడా ఊహించలేదని అన్నారు. సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా పేరు తెచ్చుకున్న నిహారిక ప్రస్తుతం సినిమాల్లోనూ యాక్ట్ చేస్తున్నారు.




# నయనతారను ఒప్పించేశారు

## చిరు సరసన మరోమారు ఓకే

ఒక్కోసారి అలా అలా జరిగిపోతుంది. అయితే దేనికైనా టైమ్ రావాలి... అంతే! అగ్ర కథానాయకుడు చిరంజీవి , దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఒక కొత్త సినిమా పట్టాలెక్కిన విషయం తెలిసిందే. ఈ సినిమా కథానాయికగా నయనతార నటించనున్నారంటూ గత కొన్ని రోజుల నుంచి వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఆ వార్తలను నిజం చేస్తూ.. నయనతార కథానాయికగా నటిస్తున్నారని టీమ్ అధికారికంగా ప్రకటించింది. ఓ ఆసక్తికర వీడియోను ఈ సందర్భంగా పంచుకుంది. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తున్నారని చెప్పింది. ఒక ఆసక్తికర వీడియోను పంచుకుంది. వీడియో చివర్లో చిరంజీవి మేనరిజంలో 'హలో మాస్టారు.. కెమెరా కొద్దిగా రైట్ టర్నింగ్ ఇచ్చుకోమ్మా ' అంటూ ఆమె చెప్పిన సంభాషణలు ఆకట్టుకునేలా ఉన్నాయి. టీమ్‌లోకి ఆమెను స్వాగతిస్తూ చిరు సైతం పోస్టు పెట్టారు. హ్యాట్రిక్ మూవీకి స్వాగతం. ఆమెతో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' తర్వాత చిరు - నయన్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రమిది. తనదైన మార్క్ కామెడీ, యాక్షన్‌తో అనిల్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. సాహు గారపాటి, చిరంజీవి తనయ సుస్మిత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరు.. ఇందులో తన అసలు పేరు శంకర్ వరప్రసాద్ పాత్రలో నటించనున్నారు. ఇందులో ఇద్దరు కథానాయికలు కనిపించే అవకాశం ఉందని ఓ పాత్ర కోసం అదితిరావు హైదరిని సంప్రదించారని సమాచారం. భీమ్స్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాని వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేసేందుకు దర్శక, నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

# చుట్టమల్లె పాటకు గుర్తింపు రాలేదు


## కొరియో గ్రాఫర్ బోస్కో మార్టిస్ ఆవేదన

సినిమాలో ఏదైనా పాట హిట్ అయిందంటే.. దాన్ని కంపోజ్ చేసిన మ్యూజిక్ డైరెక్టర్ కష్టం ఎంత ఉంటుందో.. ఆ పాటకి స్టెప్పులు వేయించిన కొరియోగ్రాఫర్ కష్టమూ అంతే ఉంటుంది. కానీ, కొన్నిసార్లు కొన్ని పాటలు సూపర్ హిట్ అయినా.. కొరియోగ్రాఫర్‌కి తగిన గుర్తింపు లభించదు. అలాంటి పరిస్థితే తనకు వచ్చింది అంటున్నారు బోస్కో మార్టిస్. ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన 'దేవర' సినిమా ఏ రేంజ్ సక్సెస్ సాధించిందో అందరికి తెలిసిందే. ఈ సినిమాలో పాటలు కూడా సూపర్ హిట్ అయ్యాయి. అందులోనూ ప్రత్యేకంగా ఎన్టీఆర్, హీరోయిన్ జాన్వీ కపూర్‌పై రూపొందించిన 'చుట్టమల్లె' సాంగ్‌కి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వచ్చింది. చుట్టమల్లె పాటకి అనిరుధ్ స్వరాలు అందించిన విషయం తెలిసిందే. అయితే ఈ పాటను కొరియోగ్రాఫీ చేసింది బోస్కో మార్టిసే. కానీ, ప్రమోషన్స్ సమయంలో తన గురించి పెద్దగా మాట్లాడకపోవడం ఎంతో బాధ కలిగించిందని బోస్కో అన్నారు. కనీసం జాన్వీకపూర్ అయినా.. తన గురించి మాట్లాడుతుందని అనుకున్నాను కానీ, అది కూడా జరగలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే హిందీలో 'బ్యాడ్ న్యూస్' అనే చిత్రంలోని 'తౌబా తౌబా' పాటకి తానే కొరియోగ్రాఫీ చేశానని చెప్పారు. ఆ సినిమా ప్రమోషన్స్‌లో విక్కీ కౌశల్ తన గురించి గొప్పగా చెప్పారని పేర్కొన్నారు. ఏదైనా పాటలు పాపులర్ అయినప్పుడు కొరియోగ్రాఫర్‌కు తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కానీ పరిశ్రమలో ఇది కొరవడిందని తెలిపారు.

# తుడురుమ్‌లో అద్భుత నటన

## టాలెట్ ప్రూవ్ చేసుకున్న శోభన

ఇప్పటి జనరేషన్ కు అంతగా తెలియని ఓ అద్భుతమైన నటి శోభన. పేరుకు మలయాళమ్మాయి అయినప్పటికీ తెలుగులో ఆమెకు కల్ట్ ఫ్యాన్స్ ఉన్నారు. 80-90స్‌లో వెండి తెరను ఓ ఊపు ఊపేసిందీ ఈ భామ. క్లాసికల్ డ్యానర్సైన శోభన కళ్లతోనే హావా భావాలు పలికించగలదు. 40 ప్లస్, 50 ప్లస్‌లో హీరోయిన్లుగా రాణించాలంటే మాటలు కాదు. శోభన మరోసారి సిల్వర్ స్క్రీన్ పై మెరుపులు మెరిపించడమే కాదు ఆమె నటిస్తే రికార్డులు క్రియేట్ అయ్యేలా ఇంపాక్ట్ క్రియేట్ చేస్తోంది. అప్పుడెప్పుడో 18 ఏళ్ల క్రితం తెలుగు తెరకు దూరమైన శోభన కల్కి 2898ఏడీ మరియంగా మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చి పవర్ ఫుల్ ఫెర్మామెన్స్ చూపించింది. 2024లో వచ్చిన కల్కి ఆ ఏడాది హయ్యెస్ట్ సెకండ్ గ్రాసర్ చిత్రంగా నిలిచింది. తెలుగులోనే కాదు మలయాళంలో కూడా సరికొత్త రికార్డులు సృష్టిస్తోన్న తుడరుమ్‌లో కూడా వన్ ఆఫ్ ది పార్ట్ అయ్యింది శోభన. సుమారు 15 ఏళ్ల తర్వాత మోహన్ లాల్‌తో జోడీ కట్టింది. ఏప్రిల్ 25న రిలీజైన ఈ సినిమా 20 రోజుల్లోనే రూ. 200 కోట్లను కొల్లగొట్టి మలయాళంలో అతిపెద్ద బ్లాక్ బస్టర్ చిత్రంగా నిలిచింది. లలితగా లాలట్టన్ భార్యగా చాలా సింప్లీ లుక్కులో కట్టిపడేసింది. ఇలా బ్యాక్ టు- బ్యాక్ హిట్ చిత్రాలను తన ఖాతాలో వేసుకుని 55 వయస్సులో ఏజ్ ఈజ్ జస్ట్ ఎ నంబర్ అని ప్రూవ్ చేస్తూ.. తన తరం నటీమణులకు ఇన్స్పిరేషన్ అవుతోంది. ఈ ఏడాదే ఆమెను పద్మ భూషణ్ అవార్డ్ వరించింది.









# ఇష్టారాజ్యంగా బోర్ల తవ్వకాలు

- కలిసివస్తున్న అధికారుల ఉదాసీనత



**నిజామాబాద్,మే17( వెలుతురు):**
అధికారుల్లో నెలకొన్న ఉదాసీనత వైఖరిని కొందరు అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా వాల్టాచట్టం క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. బోరు తవ్వకం సమంలో సమీపంలోని మరోబోరు, బావికి కనీసం 200 మీటర్ల దూరం పాటించాలి. కొత్తగా బోరుబావి వేసుకునే రైతు అధికారులకు సమాచారం ఇవ్వడం ద్వారా శాస్త్రీయపద్ధతులను అనుసరించి జియాలాజికల్ అధికారులు సర్వే నిర్వహిస్తారు. అధికారులు సూచించిన ప్రదేశంలో బోరుబావి పడకుంటే రూ.10వేల వరకు బాధిత రైతుకు బీమా సౌకర్యం లభిస్తుంది. అయితే రైతుల్లో నెలకొన్న అవగాహన లోపంతో తమ ఇష్టాను సారంగా బోరుబావులు తవ్వించి ఆర్థికంగా నష్టపోతున్నారు. రిగ్గుల రిజిస్ట్రేషన్ బోరుబావులు తవ్వే రిగ్గుల యజమాని రూ.10వేలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. రిజిస్ట్రేషన్ లేకుండా బోరుబావులను తవుతున్న రిగ్గులను అధికారులు సీజ్‌చేయాల్సి ఉంటుంది. అలాంటి చర్యలేవీ లేకపోవడంతో రిగ్గుల యాజమాన్యాలు తమకు నచ్చిన ప్రదేశంలో బోరుబావి తవ్వకాలు చేపట్టి రైతుల నుంచి వేలాది రూపాయాలు వసూలు చేస్తున్నారు.బోరుబావుల తవ్వకం, చెట్లనరికివేత, నదులు, వాగుల నుంచి ఇసుకతీత, తాగునీటి వనరుల కలుషితం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టపడక పోగా, వాల్టా చట్టంలోని నియమనిబంధనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. వర్షాభావంతో చాలాచోట్ల ఇష్టం వచ్చినట్లుగా బోర్ల తవ్వకం చేపడుతున్నారు. బోరుబావుల రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం ప్రతిబావి యజమానీ 10 రూపాయలను రెవెన్యూ కార్యాయలంలో చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. పర్యావరణం, భూగర్భజలాలు, సహాజవృక్షసంపద పరిరక్షణ కోసం వాల్టా చట్టాన్ని అమల్లోకి తెచ్చారు. అమలులో పారదర్శకత కొరవడి ఉల్లంఘన చర్యలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారుల మధ్య అవగాహన లోపంతో చట్టం ఉల్లంఘనదారులపై ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వెలువడుతున్నాయి. భవిష్యత్ అవసరాలను దృష్టి లో ఉంచుకొని ప్రభుత్వం కొన్ని నిమయనిబందనలు అందులో పొందుపరిచారు. మునిసిపల్ కార్పొరేషన్, మునిసిపాలిటీ–, గ్రామపంచాయతీల పరిధిలో చెట్లను పరిరక్షించి వాతావారణ కాలుష్యాన్ని నియంత్రించేందుకు రెవెన్యూ, అటవీ శాఖ, గ్రామపంచాయతీ అధికారులు కృషి చేయాలి. ఎవరైనా చెట్ల యజమానిచెట్లను తన అవసరాల కోసం పడ గొట్టాలనుకుంటే అధికారుల నుంచి అనుమతిపొందాలి. చెట్లను నరికివేసిన 30 రోజుల వ్యవధిలో సమీప ప్రదేశంలో రెండు మొక్కలు నాటాల్సి ఉంటుంది. సంబంధిత అధికారులకు అప్పగించిన బాధ్యతలను క్షేత్రస్థాయిలో అమలు చేయకపోవడంతో గ్రామాల్లోని సహజ అటవీ వృక్ష సంపద తగ్గుతున్నది. బొగ్గుబట్టీల వ్యాపారులు గ్రామశివారు భూముల్లోని చెట్లను నరికించి కాల్చడంతో తయారైన బొగ్గును ఇతరప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా సమీపగ్రామాల్లో వాతావరణ కాలుష్యం పెరుగుతున్నది. నీటి కలుషితంపై నియంత్రణ భూగర్భజలాలు కలుషితం కాకుండా నియంత్రించేందుకు అధికారులు చర్యలు చేపట్టడం లేదు.

# సంస్కరణల పేరుతో పన్నుల భారం

- ప్రజా సంక్షేమంలో తీరని నిర్లక్ష్యం




**కర్నూలు,మే17( వెలుతురు):**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచ బ్యాంకు సంస్కరణల అమలులో భాగంగా పేద ప్రజలపై పన్నుల భారం మోపి, పేదల నడ్డి విరుస్తున్నాయని పలు ప్రజా సంఘాలు విమర్శించారు. స్థానిక సంస్థలు విధించాల్సిన పన్నులను ప్రభుత్వాలు విధించడం చట్టవిరుద్ధమన్నారు. దీని కారణంగా పేదలపై భారం పడుతోందన్నారు. దీనికి వ్యతిరేకంగా అన్ని వర్గాలను కలుపుకొని ఉద్యమాలు చేస్తామన్నారు. ప్రపంచ బ్యాంకు నుండి అప్పులు పొందడం కోసం వారి ఒత్తిడి మేరకు ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్నారని తెలిపారు. పంచాయతీ పాలకులు అరకొరగా సిమెంటు రోడ్లపై చెత్తను ఊడ్పించేసి అభివృద్ధి పనులకు వెచ్చించాల్సిన నిధులను తాము ఊడ్చుకుంటుంటారు. పంచాయతీ పరిధిలో మంజూరైన నిధులతో చేబట్టిన అభివృద్ధి పనులకన్నా ఆ నిధులను పాలకుల సొంత అభివృద్ధికే ఎక్కువ వెచ్చించుకున్నట్లు పంచాయతీలోని గ్రామాలను పరిశీలిస్తే ఎవ్వరికైనా అనుమానాలు రాక మానవు. ఇందుకు అధికారులు కూడా పూర్తి స్థాయిలో సహకరించినట్లు ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పంచాయతీ పరిధిలో అభివృద్ధి అంటే గ్రామాల ప్రజలకు నీటి సరఫరాలో లోటు చేయకుండా చర్యలు చేబట్టడం, ప్రతి గ్రామంలోనూ రాత్రివేళల్లో విద్యుత్ స్తంభాలకు బల్బులు వుండే విధంగా చూసుకోవడం. అన్ని చోట్లా ప్రజలు వీటినే ఆశిస్తారు. పంచాయతీ అభివృద్ధికి అవసరమైన నిధులు పెద్ద ఎత్తున మంజూరైనప్పటికి ఎవ్వరు కూడా పాలకుల్నిగానీ, అధికారుల్ని గాని ప్రశ్నించరు. గ్రామంలోని చేతి పంపులో నీళ్ళు రావడం లేదని మండల పరిషత్ కార్యాలయంలోని అధికారుల దృష్టికి తీసుకెళ్తే పైపులు తక్కువ పడ్డాయని పైపులు వేయడానికి బిల్లులు మంజూరు కావాలంటే సుమారు రెండు మాసాలు పడుతుండటంతో మేమేం చేయలేమని అధికారులు మాట దాట వేస్తున్నారు. ముఖ్యంగా పంచాయతీలో నిధులున్నప్పటికి వాటి వినియోగం కోసం మంజూరు చేయాలంటే జిల్లా కలెక్టర్ అనుమతి అవసరమని అధికారులు తెలిపారు. కలెక్టర్ గ్రామాలకు అవసరమైన నీటి సరఫరా విషయంలో నిధులను మంజూరు చేసే విషయంలో జాప్యం చేయకుండా వెటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం కానరాని వర్షాల కారణంగా ప్రతి గ్రామంలోని చేతిపంపులు, బోర్లలోని నీళ్ళు అడుగంటి ప్రజలు నీళ్ళ కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చాలా బోర్లల్లో నీళ్ళు కొంచెం అడుగంటిన విషయం వాస్తవమైనా కూడా ఆ నీళ్ళు అందడానికి అవసరమైన పైపులు బోర్లల్లో కనిపించడం లేదు.

# బిపిని కంట్రోల్ చేసుకోవాల్సిందే !

- సకల అనారోగ్యాలకు అదే కారణం
- నేడు ప్రపంచ రక్తపోటు దినోత్సవం




**హైదరాబాద్,మే17( వెలుతురు):**
ప్రపంచ రక్తపోటు దినోత్సవం 2006 నుండి, మే 17గా గుర్తించబడింది. ప్రపంచ రక్తపోటు దినం హైపర్‌టెన్షన్ మరియు దాని పర్యవసానాల గురించి అవగాహన కల్పించడానికి. ప్రపంచ హైపర్‌టెన్షన్ డే సందర్భంగా దానిని నియంత్రించండి, ఎక్కువ కాలం జీవించండి అని వైద్యుల సూచిస్తున్నారు. ఆరోగ్యవంతుడైన మానవుని సాధారణ రక్తపీడనం (బిపి) 120/80 ఉండాలి. ఇది 140/90 కంటే ఎక్కువైతే అధిక రక్తపోటు లేదా అధిక రక్తపీడనం (హై బిపి) గాను, 90/60 కంటే తక్కువైతే అల్ప రక్తపోటు లేదా అల్ప రక్తపీడనం (లో బిపి) గాను అంటారు. ఈ రెండు ప్రమాదకరమైనవే. దీనిలో 120 అనేది సిస్టోలిక్ పీడనాన్ని, 80 అనేది డయాస్టోలిక్ పీడనాన్ని తెలియజేస్తుంది.హృదయం యొక్క సంకోచాన్ని సిస్టోల్ అంటారు. హృదయం యొక్క సడలికను డయాస్టోల్ అంటారు. రక్తపోటు వ్యాధి లక్షణాలు ఎట్టిపరిస్థితుల్లోను బయటపడవు. కాబట్టి దీనిని నిశ్శబ్ద కిల్లర్ అని పిలుస్తారు హైపర్‌టెన్షన్ లేదా హై బ్లడ్ ప్రెజర్ అనేది సైలెంట్ కిల్లర్. శరీరంలోని దాదాపు ప్రతి అవయవాన్ని ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు, హైపర్‌టెన్షన్ మూత్రపిండాలను ప్రభావితం చేస్తుంది, స్ట్రోక్‌లు, తదుపరి పక్షవాతం ఏర్పడవచ్చు, జఠరికల విస్తరణకు దారితీయవచ్చు మరియు రెటీనాపై కూడా ప్రభావం చూపుతుంది. భారతదేశంలో, కార్డియోవాస్కులర్ డిసీజ్ మరణానికి ప్రధాన కారణం, మరియు అధిక రక్తపోటు అ÷ఎఆలో సగానికి పైగా ఉంది.భారతీయ జనాభాలో హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగు తోంది. 2005లో 20.6 శాతం భారతీయ పురుషులు మరియు 20.9శాతం భారతీయ స్త్రీలు రక్తపోటుతో బాధపడుతున్నారని అంచనా వేయబడింది. ఈ సంఖ్య 22.9 నాటికి భారతీయ పురుషులు మరియు స్త్రీలలో 23.6 మరియు 2025కి పెరుగుతుందని అంచనా వేయబడింది. చికిత్స పొందిన రోగులలో 25.6శాతం మంది మాత్రమే వారి బిపి నియంత్రణలో ఉండటం ఆందోళనకు అత్యంత ముఖ్యమైన కారణం. అవగాహన లేకపోవడమే అత్యంత ముఖ్యమైన ప్రమాదం, అందుకే ఈ సంవత్సరం ప్రపంచ హైపర్‌టెన్షన్ డే యొక్క థీమ్ 'మీ రక్తపోటును ఖచ్చితంగా కొలవండి, దానిని నియంత్రించుకోండి, ఎక్కువ కాలం జీవించండి. వివిధ మందులను టైట్రేట్ చేయడం ద్వారా రక్తపోటును నియంత్రణలో ఉంచడం నిరంతర పర్యవేక్షణ ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. ఇది హైపర్‌టెన్షన్ హైపర్‌టెన్షన్ కారణంగా భవిష్యత్తులో సంభవించే ఏదైనా తీవ్రమైన వ్యాధులను ముందస్తుగా నిరోధిస్తుంది.

# మిషన్ భగీరథకు మోకాలడ్డు

- ఫ్లోరైడ్ ప్రాంతాలకు విముక్తి పట్టని కాంగ్రెస్
- మాజమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు



**నల్లగొండ,మే17( వెలుతురు):**
మిషన్ భగీరథ పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ నివారణ జరిగేదని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. అయితే కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని కాంగ్రెస్ కొనసాగించడం లేదన్నారు. ఇంటింటికి నీరు వస్తేనే ఫ్లోరైడ్ దూరం అవుతుందిన జగదీశ్వర్ రెడ్డి అంగీకరించారు. ఇందుకు భగీరథ ఒక్కటే పరిష్కారం అన్నారు. భూగర్భ జలాల వినియోగం తగ్గితేనే ఇది సాధ్యం అన్నారు. శాశ్వత కరువు, ఫ్లోరోసిస్ నివారణకు కృష్ణా జలాలు అందించాలన్న పథకం ముందుకు సాగక పోవడంతో ఫ్లోరైడ్ గ్రామాలకు శాప విమోచనం కలగడంలేదు. జిల్లాలోని దేవరకొండ, మునుగోడు, ఈ ప్రాంత ప్రజలు ఫ్లోరైడ్‌తో పోరాడుతున్నారు. ఫలితంగా నక్కలగండి ఎత్తిపోతల ద్వారా కృష్ణా జలాలు అందించనున్నట్టు ఆనటి కెసిఆర్ ప్రభుత్వం ప్రకటించి, ముప్పై లక్షలు కేటాయించింది. కానీ ఈ ప్రభుత్వం ఈ పథకాన్ని నేటికీ పూర్తి చేయకపోవడంతో ప్రజలకు మంచినీటి లక్ష్యం నెరవేరడం లేదు. శ్రీశైలం ఎడమగట్టు సొరంగం పథకాన్ని చేపట్టి గ్రావిటీ ద్వారా 30 టీఎంసీల నీరు నల్గొండ జిల్లాలో అదనంగా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు, 700 గ్రామాలకు తాగునీరు అందించాలని జిల్లా ప్రజలు ఆందోళన చేపట్టారు. దీంతో గతంలో నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా శ్రీశైలం కుడి, ఎడమ కాల్వలకు శంకుస్థాపన చేశారు. అయితే కుడి కాలువ పనులు పూర్తయ్యాయి. ఎడమ కాలువ పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. ఎస్–ఎల్‌బీసీని పెండింగ్‌లో పెట్టి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టడం జరిగింది. శ్రీశైలం సొరంగం పథకాన్ని చేపట్టాలన్న జిల్లా ప్రజల ఆందోళనతో అనుమతిచ్చారు. దీన్ని నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉండగా, గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం నిధులు కేటాయించనందున పూర్తికాలేదు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే యాభై ఏళ్లు గడిచినా ఈ ప్రాజెక్టు పూర్తికాదు. కాబట్టి తక్షణమే పూర్తిచేసి అందులో అంతర్భాగమైన నక్కలగండి (లోయర్‌డిండి) రిజర్వాయర్ పనులను వెంటనే ప్రారంభించాలి. ఈ పథకంలో ఎస్‌ఎల్‌బీసీ సొరంగమార్గం ద్వారావచ్చే నాలుగువేల క్యూసెక్కులలో మూడువేల క్యూసెక్కులను దిగువ డిండి (నక్కలగండి) జలాశయం నుంచి రెండు స్టేజీలలో ఎగువ డిండికి 30 టీఎంసీల నీటిని ఎత్తిపోసి 3.4 లక్షల ఎకరాలకు సాగునీరందించే సౌకర్యం ఉన్నది. శ్రీశైలం సొరంగ మార్గం ద్వారా వచ్చే నీటిని నక్కలగండి (చందంపేట మండలం) వద్ద 7. టీఎంసీల సామర్థ్యంతో లోయర్ డిండి రిజర్వాయర్ ను ఏర్పాటు చేస్తారు. అక్కడి నుంచి ఎడమ కాలువ ద్వారా ఏఎమ్మార్పీకి సరఫరా చేస్తారు. గోనబోయినపల్లి సమీపంలోని మేళ్లచెరువును మిడ్ డిండి రిజర్వాయర్‌గా 11 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తారు. మిడ్ డిండి నుంచి 12.75 కిలోమీటర్ల సొరంగం ద్వారా పంప్‌హౌస్‌కు నీటిని విడుదల చేసి, అక్కడి నుంచి 560 మీటర్ల పొడవు, మూడుమీటర్ల వ్యాసార్థం కలిగిన ఆరు పైపుల ద్వారా 134 మీటర్ల ఎత్తు నుంచి అప్పర్ డిండికి సరఫరా చేస్తారు. ప్రస్తుత డిండి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 7.2 టీఎంసీలకు పెంచుతారు. మధ్య డిండి రిజర్వాయర్ నుంచి .7 కిలోమీటర్ల పొడవు కాల్వలు తవ్వుతారు. ఈ కాలువకు మధ్యలో కాసారం, దేవరకొండ, సామలపల్లి గ్రామాల వద్ద 7 టీఎంసీల సామర్థ్యంతో మూడు రిజర్వాయర్లు నిర్మిస్తారు. ఇవేగాక మైనంపల్లి, ఉప్పువాగు, నాంపల్లి, ఇర్విన్ వద్ద కూడా రిజర్వాయర్లు ఏర్పాటు– చేస్తారు. మిడ్ డిండి ద్వారా డిండి, దేవరకొండ, చందంపేట, గుర్రంపోడ్, ఉప్పువాగు, నాంపల్లి, మునుగోడు, చండూరు, కనగల్లు, నల్గొండ మండలాలలో సుమా రు 90,500 ఎకరాలు, అచ్చంపేట మండలంలో 1000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. నల్గొండ జిల్లాలో పశ్చిమ భాగంగా ఉన్న దేవరకొండ, మునుగోడు, నల్గొండ నియోజకవర్గాల్లో 14 కరువు పీడిత మండలాలలో మహబూబ్‌నగర్ జిల్లాలోని అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల్లోని ఐదు మండలాల్లో సాగు, తాగునీరు అందించే ఈ పథకానికి ప్రణాళిక చేశారు.

# అడవిదొంగలపై కఠిన చర్యలేవీ?

- పోడుతో కోట్లాది వృక్ష సంపద ఖతం

**ఆదిలాబాద్,మే17( వెలుతురు):**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రతి రోజు లక్షలాది రూపాయల విలువ చేసే టేకు కలప అక్రమంగా తరలిపోతుంది. ఆదిలాబాద్ టేకు కలపకు ఇతర ప్రాంతాల్లో మంచి డిమాండ్ ఉండడంతో స్మగ్లర్లకు కాసుల వర్షం కురిపిస్తోంది. కోట్లాది రూపాయల కలప అ క్రమంగా తరలిపోతుంటే లక్షలాది రూ పాయల అక్రమ కలపను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకుంటున్నారు. కవ్వాల్ అభయారణ్యంతోపాటు జిల్లాలోని ఇతర అటవీ ప్రాంతాల నుంచి టేకుతోపాటు ఇసుక, రాయి, మొరం అక్రమంగా తరలిస్తున్నారు. ఈ విషయం అంతా కింది స్థాయి నుంచి ఉన్నతాధి కారుల వరకు తెలిసినప్పటికీ మామూళ్లు తీసుకుని మౌనంగా ఉంటున్నారనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. అటవీశాఖ చెక్‌పోస్టుల్లోని సిబ్బంది అడవుల నుంచి అక్రమ కలప, ఇసుక, రాయి, వన్యప్రాణుల మాంసాన్ని తరలించకుండా చర్యలు తీసుకోవాల్సి ఉండగా వాటిని ఆ వాహనాల నుంచి డబ్బులు తీసుకుని వదిలి పెట్టడంతోపాటు ఇతర వాహనాల నుంచి కూడా ఎంతో కొంత ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జింక, దుప్పులు, అడవి పంది తదితర వన్యప్రాణులను వేటగాళ్లు హతమార్చి మాంసాన్ని కరీంనగర్, వరంగల్, హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. జిల్లాలో కలప స్మగ్లర్లు, వన్యప్రాణుల వేటగాళు ఎవరూ, వారు ఎక్కడికి సరఫరా చేస్తున్నారనే విషయాలు అటవీశాఖ అధికారులకు తెలిసినప్పటికీ వారు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి పట్టించుకోడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అటవీ ప్రాంతంలోని 2 వందల ఎకరాల్లోని కోట్లాది రూపాయల విలువ చేసే టేకు వృక్షాలను గిరిజనులు పోడు వ్యవసాయం పేరిట నరికివేశారు. వందలాది ఎకరాల్లోని వేలాది టేకు వృక్షాలను నరికి అక్రమంగా కలపను ఇతర ప్రాంతాలకు ఇప్పటికే తరలించుకు పోయారు. అటవీ సంపద నాశనం కావడానికి కారకులైన ఆ శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అడవుల జిల్లా ఆదిలాబాద్‌ను అందిన కాడికి దోచుకుంటున్నారు. ఇప్పటికే స్మగ్లర్లు అడవులను పూర్తిగా ధ్వంసం చేశారు. వన్యప్రాణుల ను ఇష్టం వచ్చినట్లుగా వేటాడారు. ఆదిలాబాద్ జిల్లా అంటే దట్టమైన దండకారణ్యంతో ఒకప్పుడు అడవుల జిల్లాగా పేరు ఉండేది. ఆకాశాన్ని ముద్దాడే టేకు వృక్షాలతో కనుచూపు మేర పచ్చని చెట్లతో, పక్షుల కిలకిలరావాల, చెంగుచెంగున ఎగిరే జింకలతో అహ్లాదకరంగా ఉండేది. స్మగ్లర్ల, వేటగాళ్ల ధనదాహానికి అటవీశాఖ అధికారుల అవినీతి, అక్రమాలు తోడవడంతో అడవి తల్లి నేలకొరగగా, వన్యప్రాణులు అంతరించిపోయే దుర్భర పరిస్థితి దాపురించింది. రిజర్వు ఫారెస్టులో చెరువుల నిర్మాణాలు చేపట్టరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ పెంబి రిజర్వు ఫారెస్టులో చెరువులను నిర్మించారు. జిల్లా విస్తీర్ణంలో ఒకప్పుడు 40 శాతం ఉన్న అడవి ఇప్పుడు చాల తక్కువ శాతంలో ఉంది. అడవిని, కవ్వాల్ అభయారణ్యం నుంచి చిన్న కర్ర కూడా బయటకు వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. గతంతో పోలిస్తే భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. ఎలాంటి అక్రమాలకు పాల్పడ్డా కఠినంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com